




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు









సంపుటి : 11 సంచిక :111 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ మంగళవారం 24 డిసెంబర్ 2024 వెల : 5/-రూ॥

VOLUME : 11 ISSUE :111 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA TUE 24 DECEMBER 2024 PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada,Visakhapatnam, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


## అమరావతిలో మరో రూ. 2,723 కోట్ల పనులకు
# చంద్రబాబు గ్రీన్ సిగ్నల్



- అమరావతి పనులను పరుగులు పెట్టించే పనిలో చంద్రబాబు
- 1.18 లక్షల టిడ్కో ఇళ్లను పూర్తి చేయాలని ఆదేశం
- రాజధాని రింగ్ రోడ్డుపై అధికారులతో చర్చ

**పెన్ పవర్ డెస్క్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజధాని అమరావతి పనులు పునఃప్రారంభమయ్యాయి. కేంద్ర ప్రభుత్వ సహకారం, ప్రపంచ బ్యాంకు అండతో అమరావతి పనులను ముఖ్యమంత్రి చంద్రబాబు పరుగులు పెట్టించే పనిలో ఉన్నారు. తాజాగా అమరావతిలో మరో రూ. 2,723 కోట్ల పనులకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారు. సీఆర్డీయే 44వ సమావేశంలో ఆయన పలు నిర్ణయాలు తీసుకున్నారు. జూన్ 12 నాటికి 1.18 లక్షల టిడ్కో ఇళ్లను పూర్తి చేసి ప్రారంభించాలని సీఎం ఆదేశించారు. ఎల్పీఎస్ జోన్ 7, జోన్ 10లో మౌలిక వసతుల కల్పనకు నిర్ణయం తీసుకున్నారు. రాజధాని రింగ్ రోడ్డు, విజయవాడ బైపాస్ రోడ్డు ప్రాజెక్టుపై కూడా అధికారులతో ముఖ్యమంత్రి చర్చించారు. మరోవైపు, ఇప్పటి వరకు రూ. 47,288 కోట్ల విలువైన పనులకు సీఆర్డీయే ఆమోదం తెలిపింది.

## ఐదు అంతస్తుల వరకు అనుమతులు అక్కర్లేదు

ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చు: మంత్రి నారాయణ



- మున్సిపాలిటీకి ఫీజు చెల్లిస్తే అనుమతులు వస్తాయన్న నారాయణ
- వైసీపీ హయాంలో మున్సిపల్ నిధులు పక్కదారి పట్టాయని ఆరోపణ
- ఆధునిక సాంకేతికతతో టిడ్కో ఇళ్ల నిర్మాణం చేపడతామని వెల్లడి

**పెన్ పవర్ డెస్క్:** పట్టణ ప్రాంతాల్లో ఐదు అంతస్తుల వరకు భవన నిర్మాణాలకు ప్రత్యేక అనుమతులు అవసరం లేదని ఏపీ పురపాలక శాఖ మంత్రి నారాయణ తెలిపారు. లేఅవుట్, భవనాలకు సంబంధించి మున్సిపాలిటీకి

వివరాలు 2లో..

## జయసాయి ముఠాపై సమగ్ర విచారణ జరిపించాలి

- జెన్ కోకు 4.5 లక్షల టన్నుల నాసిరకం బొగ్గు అమ్మారన్న సోమిరెడ్డి
- నాసిరకం బొగ్గు వల్ల విద్యుత్ ఉత్పత్తి తగ్గిందని విమర్శ
- సీఐడీ, విజిలెన్స్ ఎందుకు చర్యలు చేపట్టలేదని ప్రశ్న



**పెన్ పవర్ డెస్క్:** వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసా యిరె డ్డిపై టీడీపీ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమో హన్ రెడ్డి తీవ్ర ఆరోపణలు గుప్పించారు. విజయసా యిరెడ్డి ముఠా చేయని కుంభకోణం

వివరాలు 2లో..

## ప్రకాశం జిల్లాలో వరుసగా మూడో రోజు భూప్రకంపనలు



- జిల్లాలోని ముండ్లమూరులో సోమవారం స్వల్పంగా కంపించిన భూమి
- శని, ఆది వారాల్లో కూడా ఇలాగే భూప్రకంపనలు
- భయాందోళనలకు గురవుతున్న స్థానికులు

**పెన్ పవర్ డెస్క్:** ఏపీలోని ప్రకాశం జిల్లాను వరుస భూప్రకం పనలు వణికిస్తున్నాయి. జిల్లాలోని ముం డ్లమూరులో సోమవారం ఉదయం 11 గంటల ప్రాంతంలో మరోసారి స్వల్పంగా భూమి కంపించింది. కాగా, జిల్లాలో

వివరాలు 2లో..

## రోడ్డు నాణ్యతను స్వయంగా పరిశీలించిన పవన్ కల్యాణ్...

క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తున్న పవన్ కల్యాణ్

కృష్ణా జిల్లా కంకిపాడు మండలంలో పర్యటన

గొడవర్రు గ్రామంలో నిర్మిస్తున్న బీటీ రోడ్డు పరిశీలన

**పెన్ పవర్ డెస్క్:** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో క్షేత్రస్థాయి పర్యటనలు జరుపుతున్నారు. ఇవాళ ఆయన కృష్ణా జిల్లా కంకిపాడు మండలం గొడవర్రు గ్రామంలో పర్యటించారు. ఇక్కడ పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. పల్లె పండుగ కార్యక్రమంలో ఇచ్చిన మాట ప్రకారం గొడవర్రు గామం మీదుగా

వివరాలు 2లో..



## పేర్ని నానిని వదిలే ప్రసక్తే లేదు

నీతులు వల్లించే పేర్ని నాని ఎక్కడున్నారన్న కొల్లు రవీంద్ర

పేదల బియ్యం కొట్టేసిన వారిని పందికొక్కులా చూడాలని వ్యాఖ్య

వివరణ కూడా ఇచ్చుకోలేని దుస్థితిలో పేర్ని నాని ఉన్నారని ఎద్దేవా

**పెన్ పవర్ డెస్క్:** వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని గోడౌన్ లో రేషన్ బియ్యం మిస్సింగ్ కేసుపై మంత్రి కొల్లు రవీంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పేర్ని నానికి సహకరిస్తున్నారంటూ ఆరోపణలు ఉన్న అధికారులకు ఆయన వార్నింగ్ ఇచ్చారు. దీనిపై విచారణ జరుపుతామని... అధికారుల పాత్ర ఉందని తేలితే వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. పదేపదే నీతులు వల్లించే పేర్ని నాని ఇప్పుడు ఎక్కడున్నారని ప్రశ్నించారు. పేదల బియ్యం కొట్టేసిన పేర్ని నానిని పందికొక్కులా చూడాలని అన్నారు. తప్పుడు

వివరాలు 2లో..



## నాలుగు రోజుల పాటు పులివెందులలో పర్యటించనున్న జగన్...



- నేడు పులివెందులకు చేరుకోనున్న జగన్
- 25న క్రిస్మస్ వేడుకల్లో పాల్గొననున్న వైసీపీ అధినేత
- 26న క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్

**పెన్ పవర్ డెస్క్:** వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ తన సొంత నియోజ కవర్గం పులివెందుల లో పర్యటించను న్నారు. నా లుగు రోజుల పాటు ఆయన పులివెం దులలో పర్యటించబోతున్నారు. జగన్ పులివెందుల షెడ్యూల్ ను

వివరాలు 2లో..

## మస్క్ కు ఆ ఛాన్స్ లేదంటున్న ట్రంప్

- భవిష్యత్తులో మస్క్ అమెరికా అధ్యక్షుడు కావొచ్చా అంటే కుదరదని వెల్లడి
- రాజ్యాంగం ప్రకారం అమెరికాలో పుట్టిన వారికే ఆ ఛాన్స్ ఉంటుందని వివరణ
- ఎలాన్ మస్క్ అమెరికాలో పుట్టకపోవడంతో అధ్యక్ష బరిలో నిలిచే అవకాశం లేదన్న ట్రంప్

**పెన్ పవర్ డెస్క్:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో గెలుపొందిన డొనాల్డ్ ట్రంప్ జనవరి 22న బాధ్యతలు స్వీకరించనున్న విషయం తెలిసిందే. ఎన్నికలలో ట్రంప్ గెలుపునకు స్పేస్ ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ ఎంతగానో కృషి చేశారు. భారీ మొత్తంలో విరాళం అందించడంతో

వివరాలు 2లో..



## నేను చెపితే చంద్రబాబు, పవన్ కల్యాణ్ చెప్పినట్టే

- కర్నూలులో కూటమి కార్యకర్తలతో పార్థసారథి సమావేశం
- వైసీపీ వాళ్లు రేషన్ షాపులు, మిడ్ డే మీల్స్ ఏజెన్సీలు వదిలేయాలని వార్నింగ్
- రౌడీయిజం, గూండాయిజం తనకు నచ్చవని వ్యాఖ్య



**పెన్ పవర్ డెస్క్:** ఆదోని బీజేపీ ఎమ్మెల్యే పార్థసారథి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను చెపితే ముఖ్య మంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పినట్టేనని ఆయన అన్నారు. కర్నూలులో నిర్వహించిన కూటమి కార్య కర్తల సమావేశంలో

వివరాలు 2లో..

## ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మోస్ట్ వాంటెడ్ ఖలిస్తానీ ఉగ్రవాదుల హతం



- పంజాబ్, ఉత్తరప్రదేశ్ పోలీసుల సంయుక్త ఆపరేషన్
- ఉగ్రవాదులు ముగ్గురు 25 ఏళ్లలోపు వారే
- ఈ నెల 21న గురుదాస్‌పూర్ ఔట్ పోస్టుపై దాడి చేసింది వీరే
- ఎన్‌కౌంటర్ స్థలం నుంచి ఏకే 47, గ్లోక్ పిస్టళ్లు, లైవ్ రౌండ్స్ స్వాధీనం

వివరాలు 2లో..

## అల్లు అర్జున్ మామకు చేదు అనుభవం...?

- గాంధీభవన్ కు వెళ్లిన చంద్రశేఖర్ రెడ్డి
- దీపా దాస్ మున్షీతో మాట్లాడేందుకు యత్నించిన వైనం
- ఆయనతో మాట్లాడేందుకు ఆసక్తిచూపని దీపా దాస్ మున్షీ!



వివరాలు 2లో..

## ఏపీకి తెలుగు సినిమా ఇండస్ట్రీ...

### నిర్మాత నాగవంశీ ఏమన్నారంటే..!



- తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్‌గా సంధ్య థియేటర్ ఘటన
- తెలుగు సినిమా పరిశ్రమపై తెలంగాణ సర్కార్ కక్ష గట్టిందంటూ ప్రతి పక్షాల ఫైర్
- సినిమా ఇండస్ట్రీ ఏపీకి తరలి వస్తే... అన్ని ఏర్పాట్లు చేస్తామన్న కొందరు నేతలు
- దాంతో టాలీవుడ్ సినిమా పరిశ్రమ ఏపీకి తరలి వెళు తుందంటూ వార్తలు
- ఆ వార్తలపై తాజాగా నిర్మాత నాగవంశీ క్లారిటీ

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# టాలీవుడ్ వర్సెస్ సర్కార్...

సంధ్య థియేటర్ తొక్కిసలాట పెద్ద దుమారాన్నే రేపుతోంది. అల్లు అర్జున్ అరెస్ట్, అనంతరం పరిణామాలు టాలీవుడ్ వర్సెస్ ప్రభుత్వం అన్నట్లు మారుతున్నాయి. అయితే గతంలో కూడా ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. దక్షిణ భారతదేశంలో సినీ పరిశ్రమకు రాజకీయాలకు చాలా దగ్గర సంబంధం ఉంటుంది. సినీ పరిశ్రమ నుంచి రాజకీయాల్లోకి వచ్చి చక్రం తిప్పిన వారు ఎందరో ఉన్నారు. ఎంజీఆర్, ఎన్టీఆర్, జయ లలిత సీఎంలు అయితే...చిరంజీవి, బాలకృష్ణ, పవన్ కల్యాణ్, రోజా, ఉదయనిధి స్టాలిన్....ఇలా ఎంతో మంది కీలక పదవులు నిర్వర్తించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొదలు కొని ఇప్పటి తెలుగు రాష్ట్రాల వరకూ సినీపరిశ్రమ, రాజకీయ నేతల మధ్య పెద్ద యుద్ధాలే జరిగాయి. ఎన్టీఆర్ సీఎంగా ఉన్నప్పుడు సూపర్ స్టార్ కృష్ణతో ఆయనకు రాజకీయ విభేదాలు తలెత్తాయి. ఇటీవల పరిస్థితులు చూస్తుంటే సినీ పరిశ్రమ సైతం రాజకీయ పార్టీలకనుగుణంగా మద్దతు పలుకుతున్నాయని తెలుస్తోంది.సినీ పెద్దలు టీడీపీకి మద్దతుగా ఉండేవారు. ఇప్పటికీ కొందరు బహిరంగంగానే తమ మద్దతు తెలుపుతుంటారు. ఎన్టీఆర్ సినీ పరిశ్రమ నుంచి రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చి ఆరు నెలల్లో సీఎం కావడంతో... ఆయనకు దగ్గరి వారంతా టీడీపీగా మద్దతుగా ఉండేవారు. ఎన్టీఆర్ అనంతరం పార్టీ చంద్రబాబు చేతుల్లోకి వచ్చిన తర్వాత కూడా...సినీ పెద్దల మద్దతు కొనసాగింది. నేటికీ ఆ సంబంధాలను చంద్రబాబు కొనసాగిస్తుంటారు. అయితే 2019 అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత సినీ పరిశ్రమ రాజకీయ పార్టీల వారీగా విడిపోయింది. టీడీపీ, వైసీపీ, జనసేనకు మద్దతుగా విడిపోయారు. ఎక్కువ మంది టీడీపీకి మద్దతుగా ఉన్నా..బయటపడేవారు కాదు. అయితే టీడీపీ ఏపీకి షిఫ్ట్ అవ్వడంతో...తెలంగాణలో ఎవరికి మద్దతుగా ఉండాలనే డైలమా సినీ పెద్దల్లో ఉండేది. రాష్ట్రం విడిపోయిన తర్వాత తెలంగాణలో బీఆర్ఎస్ అధికారం చేపట్టడంతో తెలంగాణలో బీఆర్ఎస్ మద్దతుగా సినీ పరిశ్రమ ఉండేదని బహిరంగ రహస్యం. సాధారణంగా అధికారంలో ఉన్న పార్టీకి సినీ ప్రముఖుల మద్దతు ఉంటుందనేది వాస్తవంమెగాస్టార్ చిరంజీవి రాజకీయాల్లో అంతగా రాణించలేకపోవడం పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేయడం చకచకా జరిగిపోయాయి. ఈ పరిస్థితులను పరిశీలించిన పవన్ కల్యాణ్...రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. జనసేన పేరిట పార్టీ పెట్టారు. దీంతో మెగాఫ్యాన్స్ మద్దతు పవన్ పార్టీకి చేరింది. సినీ పరిశ్రమలో చిరంజీవి మద్దతుదారుల్లో కొందరు జనసేనకు మద్దతుగా నిలిచారు. ఇదంతా బాగానే ఉన్నా....2019 ఎన్నికల్లో వైసీపీ విజయంతో సీన్ రివర్స్ అయ్యింది. ఏపీలో పవన్ కల్యాణ్ అడ్డుకునేందుకు వైసీపీ విశ్వప్రయత్నాలు చేసింది. పవన్ కల్యాణ్ సినిమాలను అడ్డుకునేందుకు టికెట్ రేట్లను భారీగా తగ్గించారనే విమర్శలు వచ్చాయి. సామాన్యుడికి అందుబాటులో టికెట్ ధరలు పేరిట చట్టాలు చేసి...థియేటర్ల వద్ద అధికారులను పహారా పెట్టిన పరిస్థితులు సైతం చూశాం. సినీ పరిశ్రమ నుంచే కొందరిని రంగంలోకి దింపి పవన్ కల్యాణ్ పై ముప్పేట దాడి చేయించేవారు. పవన్ కల్యాణ్ కూటమితో జతకట్టడంతో...సినీ పరిశ్రమ నుంచి ఆయనకు మరింత మద్దతు పెరిగిందనే చెప్పాలి. టికెట్ల ధరలు తగ్గించడంపై అప్పట్లో సంచలనం అయ్యింది. పవన్ కల్యాణ్ లక్ష్యంగా వైఎస్ జగన్ ఈ విధంగా చేశారని సినీ పెద్దలు బహిరంగంగానే విమర్శించారు. వైఎస్ జగన్ పవన్ ను అడ్డుకునేందుకు అనేక ప్రయత్నాలు చేశారనేది బహిరంగ రహస్యం.ఇక తెలంగాణలో పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఓడిపోవడం...కాంగ్రెస్ అధికారంలో రావడం జరిగిపోయాయి. ఇన్నాళ్లు బీఆర్ఎస్ కు మద్దతుగా ఉన్న సినీ ప్రముఖులు...కాంగ్రెస్ కు అంత తొందరగా షిఫ్ట్ అవ్వలేదనే చెప్పుకోవాలి. సినీ నటుడు నాగార్జున ఎన్ కన్వెన్షన్ కూల్చివేత, నాగార్జున కుటుంబంపై మంత్రి కొండా సురేఖ వివాదాస్పద కామెంట్స్...కాంగ్రెస్ ప్రభుత్వంపై టాలీవుడ్ కి ఆగ్రహం తెప్పించాయనే చెప్పాలి. ఇక తాజాగా అల్లు అర్జున్ వివాదంతో తెలంగాణ ప్రభుత్వానికి టాలీవుడ్ కి మధ్య మరింత గ్యాప్ పెంచాయి. సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనపై సీరియస్ అయిన తెలంగాణ ప్రభుత్వం...అల్లు అర్జున్ పై చర్యలు తీసుకుంది. అరెస్టు వరకు వెళ్లడం, హైకోర్టు బెయిల్ తో అల్లు అర్జున్ బయటపడడం జరిగాయి. తాజాగా ఈ వివాదాన్ని అసెంబ్లీలో ప్రస్తావించిన సీఎం రేవంత్ రెడ్డి అగ్నికి మరింత ఆజ్యం పోయారు. సీఎం రేవంత్ రెడ్డి విమర్శలపై స్పందించిన అల్లు అర్జున్ ప్రెస్ మీట్ పెట్టి తన తప్పులేదని చెప్పుకున్నారు.నంది అవార్డుల తరహాలో తెలంగాణలో గద్దర్ అవార్డులు ప్రకటిస్తామని సీఎం రేవంత్ రెడ్డి గతంలో ప్రకటించారు. ఈ అంశంపై సినీ పరిశ్రమ నుంచి పెద్దగా స్పందన రాలేదు. మధ్యలో ఒకసారి సీఎం రేవంత్ రెడ్డి ఈ విషయంపై అసహనం వ్యక్తం చేశారు. చిరంజీవి స్పందించినప్పటికీ విషయం ముందుకు వెళ్లలేదు. మంత్రి కొండా సురేఖ వివాదంలో సినీ పరిశ్రమ మొత్తం ఏకమవ్వడం కాంగ్రెస్ ప్రభుత్వానికి కాస్త ఇబ్బందిగా మారింది. దీంతో బీఆర్ఎస్ కాంగ్రెస్ ఇరుకున పెట్టేందుకు మరో అంశం దొరికింది. ఈ క్రమంలో పుష్ప-2 ప్రీ రిలీజ్ ఈవెంట్ లో అల్లు అర్జున్ సీఎం రేవంత్ రెడ్డి పేరు మర్చిపోవడం, కేటీఆర్ ఈ విషయాన్ని మీడియా ముందు పదేపదే ప్రస్తావించడం ఇలా...అనేక కారణాలు టాలీవుడ్ లో పెద్ద దుమారాన్నే రేపాయి. సంధ్య థియేటర్ తొక్కిసలాట నేపథ్యంలో ఇకపై తెలంగాణలో బెనిఫిట్ షోలు, టికెట్ల ధరలు పెంచుకునేందుకు అనుమతి ఇవ్వమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ ప్రభావం సంక్రాంతి రానున్న భారీ బడ్జెట్ సినిమాలపై పడనుంది. టాలీవుడ్, తెలంగాణ ప్రభుత్వానికి మధ్య ఏర్పడిన గ్యాప్ ను తగ్గించేందుకు సినీ పెద్దలు చొరవ చూపుతారా? ఈ సమస్య ఎలా పరిష్కారం అవుతుందో వేచిచూడాలి.

# మస్క్ కు ఆ ఛాన్స్ లేదంటున్న ట్రంప్

- మొదటి పేజీ తరువాయి

పాటు ట్రంప్ తో కలిసి ప్రచార సభలలో పాల్గొన్నారు. తన సోషల్ మీడియా కంపెనీ 'ఎక్స్' ద్వారా ట్రంప్ ను గెలిపించాలంటూ ప్రచారం చేశారు. దీంతో అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత ట్రంప్ కీలక బాధ్యతలను మస్క్ కు అప్పగిస్తారని ప్రచారం జరిగింది. అందుకు తగ్గట్లుగానే ట్రంప్ పలు నిర్ణయాలు తీసుకుంటున్నారు. కొత్త ప్రభుత్వంలో మస్క్ కీలకంగా మారనున్న విషయం స్పష్టంగా కనిపిస్తుండడంతో భవిష్యత్తులో అధ్యక్షుడు కూడా కావొచ్చని సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది.దీనిపై డొనాల్డ్ ట్రంప్ తాజాగా స్పందించారు. అమెరికా అధ్యక్షుడు అయ్యే అవకాశం ఎలాన్ మస్క్ కు లేదని స్పష్టం చేశారు. అమెరికాలో జన్మించిన వారికే అధ్యక్ష బరిలో నిలబడే వీలు ఉంటుందని, మస్క్ కు అమెరికా పౌరసత్వం ఉన్నప్పటికీ ఆయన మన దేశంలో పుట్టలేదని ట్రంప్ గుర్తుచేశారు. అందువల్ల అధ్యక్షుడిగా పోటీ చేయడానికి మస్క్ అనర్హుడని, భవిష్యత్తులోనూ మస్క్ అమెరికా అధ్యక్షుడు కాలేడని స్పష్టం చేశారు. ఈమేరకు అరిజోనాలో ఏర్పాటు చేసిన రిపబ్లికన్ కాన్ఫరెన్స్‌లో ట్రంప్ మాట్లాడుతూ.. డెమోక్రాట్లు చేస్తున్న విమర్శలను ప్రస్తావించారు. ప్రెసిడెంట్ మస్క్ అంటూ చేస్తున్న విమర్శలపై స్పందిస్తూ మస్క్ అధ్యక్షుడు కాలేరని కచ్చితంగా చెప్పగలనని వివరించారు.

**అమెరికా రాజ్యాంగం ప్రకారం..**

అమెరికా అధ్యక్షుడిగా పోటీ చేయాలంటే రాజ్యాంగం ప్రకారం జన్మత: అమెరికా పౌరుడు అయి ఉండాలి. అమెరికా గడ్డ మీద పుట్టిన వారికే ఆ దేశాన్ని పాలించే అవకాశం ఉంటుంది. అమెరికాలో జన్మించకపోయినా ఆ దేశ పౌరసత్వం పొందొచ్చు.. టెక్నికల్ గా అమెరికా పౌరుడే అయినా అమెరికాలో పుట్టని వ్యక్తి ఆ దేశానికి అధ్యక్షుడు కాలేడు. దక్షిణాఫ్రికాలో జన్మించిన ఎలాన్ మస్క్ అమెరికా పౌరసత్వం పొందారు.

# ఏపీకి తెలుగు సినిమా ఇండస్ట్రీ...

**పెన్ పవర్ డెస్క్:**'పుష్ప-2' ప్రీమియర్ షో సందర్భంగా సంధ్య థియేటర్‌లో చోటు చేసుకున్న తొక్కిసలాట ఘటన రెండు తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ ఘటన నేపథ్యంలో అల్లు అర్జున్ అరెస్టుతో తెలంగాణ సర్కార్ తెలుగు సినిమా పరిశ్రమపై కక్ష గట్టిందంటూ ప్రతి పక్షాలు ఫైర్ అవుతున్నాయి. ఈ క్రమంలో సినిమా ఇండస్ట్రీ ఏపీకి తరలి వస్తే... అన్ని ఏర్పాట్లు చేస్తామని కొందరు నేతలు అన్నారు. దాంతో టాలీవుడ్ సినిమా పరిశ్రమ ఏపీకి తరలి వెళుతుందని వార్తలు వచ్చాయి. అయితే, వార్తలపై తాజాగా నిర్మాత సూర్యదేవర నాగవంశీ స్పందించారు. తాను నిర్మాతగా ఉన్న డాకూ మహారాజ్ ఈ సంక్రాంతికి విడుదల అవుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో సోమవారం నాడు ఆ సినిమా మేకర్స్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగానే ప్రస్తుతం తెలుగు చిత్ర పరిశ్రమలో నెలకొన్న పరిస్థితులపై ఆయన మాట్లాడారు. తెలుగు సినిమా ఇండస్ట్రీ ఏపీకి తరలి
వెళుతుందనే వార్తలపై ఆయన స్పందించారు.
టాలీవుడ్ ఇండస్ట్రీ ఏపీకి తరలి వెళుతుందనే ప్రచారం కరెక్ట్ కాదన్నారు. తాను ఇక్కడే ఖరీదైన ఇల్లు కట్టుకున్నానని, ఇప్పుడు ఏపీకి వెళ్లి ఏం చేస్తానని అన్నారు. అలాగే తెలుగు చిత్రసీమకు రెండు తెలుగు రాష్ట్రాలు సమానమేనని పేర్కొన్నారు. ఇక త్వరలో ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో భేటీ విషయంపై మాత్రం తనకు ఎలాంటి సమాచారం లేదన్నారు.

# జయసాయి ముఠాపై సమగ్ర విచారణ జరిపించాలి

- మొదటి పేజీ తరువాయి

లేదని ఆయన అన్నారు. ఏపీ జెన్ కోకు విజయసాయి అనుబంధ సంస్థ ట్రైడెంట్ నాలెడ్జ్ కంపెనీ 4.5 లక్షల టన్నుల నాసిరకం బొగ్గును అమ్మిందని... ఒక టన్ను బొగ్గును రూ. 8,500 కోట్లకు విక్రయించారని తెలిపారు. నాసిరకం బొగ్గ వల్ల విద్యుత్ ఉత్పత్తి తగ్గిందని... దీని కారణంగా ఎక్కువ ధరకు బయట సంస్థల నుంచి విద్యుత్ కొనుగోలు చేశారని... దీంతో ప్రజలపై భారీగా భారం పడిందని చెప్పారు.
ట్రైడెంట్ నాలెడ్జ్ కంపెనీ సరఫరా చేసిన నాసిరకం బొగ్గ సరఫరాపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.
ఈ కుంభకోణంపై సీఐడీ, విజిలెన్స్ ఎందుకు చర్యలకు ఉపక్రమించలేదని ప్రశ్నించారు. విజయసాయి ముఠాపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని అన్నారు. 108, 104 కుంభకోణాలపై కూడా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జగన్ కుంభకోణాలపై చర్యలకు వివిధ శాఖలకు చెందిన సిబ్బంది సరిపోవడం లేదని అన్నారు.

# అల్లు అర్జున్ మామకు చేదు అనుభవం...?

**పెన్ పవర్ డెస్క్:**సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో సినీ నటుడు అల్లు అర్జున్ అరెస్ట్ కావడం, ఒక రాత్రి జైలు జీవితాన్ని గడపడం రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ వ్యాప్తంగా సంచలనం రేకెత్తించింది. ప్రస్తుతం అల్లు అర్జున్ బెయిల్ పై ఉన్నారు. తొక్కిసలాటకు, ఒక మహిళ ప్రాణం పోవడానికి అల్లు అర్జున్ కారణమని ముఖ్యమంత్రి, ఇతరు మంత్రులు కూడా కామెంట్ చేస్తున్నారు. రాబోయే రోజుల్లో ఈ వ్యవహారం ఎలాంటి మలుపులు తిరుగుతుందో అంతుచిక్కని విధంగా ఉంది. ఈ పరిణామాల నేపథ్యంలో అల్లు అర్జున్ మామ కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి (బన్నీ భార్య స్నేహా రెడ్డి తండ్రి) గాంధీభవన్ కు వెళ్లారు. తెలంగాణ కాంగ్రెస్ ఇన్చార్జ్ దీపా దాస్ మున్షీ ఈరోజు గాంధీభవన్ లో మీడియా సమావేశం నిర్వహించారు. మీడియా సమావేశం అనంతరం తన ఛాంబర్ లోకి ఆమె వెళ్లారు. ఆమెను అనుసరిస్తూ చంద్రశేఖర్ రెడ్డి కూడా ఆమె ఛాంబర్ లోకి వెళ్లారు. ఆమెతో మాట్లాడేందుకు ప్రయత్నించారు. అయితే, ఆయనతో మాట్లాడేందుకు దాపా దాస్ మున్షీ ఆసక్తి చూపలేదంటూ కథనాలు వచ్చాయి. కాసేపటి తర్వాత ఆయన గాంధీభవన్ నుంచి వెళ్లిపోయారు.
మీడియా ప్రతినిధులు ఆయనను మాట్లాడించే ప్రయత్నం చేసినప్పటికీ ఆయన స్పందించలేదు. గతంలో బీఆర్ఎస్ లో ఉన్న చంద్రశేఖర్ రెడ్డి... ఆ తర్వాత కాంగ్రెస్ లోకి చేరారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీకి, అల్లు అర్జున్ కు గ్యాప్ పెరిగిపోయిన నేపథ్యంలో ఆయన రంగంలోకి దిగినట్టు చెపుతున్నారు.

# ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మోస్ట్ వాంటెడ్ ఖలిస్తానీ ఉగ్రవాదుల హతం

- మొదటి పేజీ తరువాయి

ఉత్తరప్రదేశ్‌లోని పిలిభిత్ జిల్లాలో ఈ తెల్లవారుజామున జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ఖలిస్థానీ ఉగ్రవాదులు హతమయ్యారు. వారిని గుర్వీందర్ సింగ్ (25), వీరేందర్ సింగ్ అలియాస్ రవి (23), జస్ప్రీత్ సింగ్ అలియాస్ ప్రతాప్ సింగ్ (18)గా గుర్తించారు. వీరు నిషేధిత ఖలిస్థాన్ కమాండో ఫోర్స్‌కు చెందని వారని పోలీసులు తెలిపారు.
పంజాబ్, ఉత్తరప్రదేశ్ పోలీసుల సంయుక్త ఆపరేషన్‌లో వీరు హతమైనట్టు అధికారులు తెలిపారు. పంజాబ్‌లోని గురుదాస్‌పూర్ జిల్లా కలానౌర్ సబ్ డివిజన్ పోలీస్ పోస్టుపై ఈ నెల 21న జరిగిన దాడి ఘటనలో వీరు నిందితులుగా ఉన్నట్టు పేర్కొన్నారు. ఎన్‌కౌంటర్ స్థలం నుంచి రెండు ఏకే-47 రైఫిళ్లు, రెండు గ్లోక్ పిస్టళ్లు, లైవ్ రౌండ్స్ స్వాధీనం చేసుకున్నట్టు పోలీసులు తెలిపారు. వాంటెడ్ ఉగ్రవాదులు ముగ్గురూ పిలిభిత్ జిల్లాలోని పురానపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సంచరిస్తున్నట్టు పిలిభిత్ పోలీసులకు పంజాబ్ పోలీసులు సమాచారం ఇచ్చారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు వారి కోసం ఆపరేషన్ ప్రారంభించారు. ఈ క్రమంలో ఈ ఉదయం ఇరు వర్గాల మధ్య ఎన్‌కౌంటర్ ప్రారంభమైంది. పోలీసుల కాల్పుల్లో ముగ్గురు ఉగ్రవాదులు మరణించారు.

# రోడ్డు నాణ్యతను స్వయంగా పరిశీలించిన పవన్ కల్యాణ్...

- మొదటి పేజీ తరువాయి

తోట్లవల్లూరు మండలం రొయ్యూరు గ్రామానికి నిర్మిస్తున్న రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. అధికారులను అడిగి పనులు జరుగుతున్న తీరును తెలుసుకున్నారు. అంతేకాదు, ఈ బీటీ రోడ్డు మూడు లేయర్ల నాణ్యతను స్వయంగా తనిఖీ చేశారు. అడుగు మేర రోడ్డును తవ్వి తీసిన శాంపిల్స్ ను పరీక్షించారు. అనంతరం అధికారులకు పలు సూచనలు చేశారు.

# ఐదు అంతస్తుల వరకు అనుమతులు అక్కర్లేదు

- మొదటి పేజీ తరువాయి

ఫీజు చెల్లిస్తే అనుమతులు వస్తాయని చెప్పారు. ఆన్ లైన్ లో దరఖాస్తు చేసి అనుమతులు పొందవచ్చని తెలిపారు. ఇతర శాఖల అనుమతులు అవసరం లేదని స్పష్టం చేశారు.రాష్ట్రంలోని పట్టణాల్లో రోడ్లు, వీధి దీపాలు, తాగునీరు, వరదనీరు, ఘన వ్యర్థాల నిర్వహణ తదితర అంశాలపై 15 రోజుల్లో డీపీఆర్ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. పాత పన్ను బకాయిల వసూళ్లకు చర్యలు తీసుకోవాలని చెప్పారు.
వైసీపీ హయాంలో మున్సిపల్ నిధులను పక్కదారి పట్టించారని నారాయణ ఆరోపించారు. ప్రస్తుతం పనులు చేపట్టడానికి కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదని చెప్పారు. వైజాగ్ లో వ్యర్థాల నుంచి విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఆధునిక సాంకేతిక విధానంతో టిడ్కో ఇళ్ల నిర్మాణం చేపడతామని చెప్పారు.

# పేర్ని నానిని వదిలే ప్రసక్తే లేదు

- మొదటి పేజీ తరువాయి

పనులు చేసి డబ్బులు కడితే పేర్ని నాని దొర అవుతాడా? అని ప్రశ్నించారు. తప్పు చేసిన వారిని వదిలే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఈ కుంభకోణంపై సిట్ ఏర్పాటుకు సిఫారసు చేస్తానని చెప్పారు. కక్ష సాధింపులకు పాల్పడాల్సిన అవసరం తమకు లేదని... కక్ష సాధింపు చేస్తే స్కాంలో ఉన్న పేర్ని నాని కుటుంబం మొత్తాన్ని జైలుకు పంపేవాళ్లమని అన్నారు. దారి మళ్లిన బియ్యంపై వివరణ కూడా ఇచ్చుకోలేని దుస్థితిలో నాని ఉన్నారని చెప్పారు. తప్పు చేయనప్పుడు దొంగలా తప్పించుకుని తిరగడం ఎందుకని ఎద్దేవా చేశారు.

# ప్రకాశం జిల్లాలో వరుసగా మూడో రోజు భూప్రకంపనలు

- మొదటి పేజీ తరువాయి

ఇలా భూప్రకంపనలు రావడం ఇది వరుసగా మూడో రోజు. శని, ఆది వారాల్లో కూడా ఇలాగే భూప్రకంపనలు చోటు చేసుకున్నాయి. దీంతో జిల్లా ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. ఈరోజు భూమి కంపించిన సమయంలో ప్రజలు భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. అసలేం జరుగుతోందో అర్థం కావట్లేదని స్థానికులు వాపోతున్నారు.

# నేను చెపితే చంద్రబాబు, పవన్ కల్యాణ్ చెప్పినట్టే

- మొదటి పేజీ తరువాయి

మా ట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. వైసీపీకి చెందిన వాళ్లు మిడ్ డే మీల్స్ ఏజెన్సీలు, రేషన్ షాపులు, ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులు వదిలేసి వెళ్లాలని పార్థసారథి హెచ్చరించారు. లేకపోతే లెక్క వేరేగా ఉంటుందని వార్నింగ్ ఇచ్చారు. అధికారుల నుంచి ఎలాంటి లెటర్ తెచ్చుకోమని... తాను చెప్పిందే పెద్ద లెటర్ అని చెప్పారు. అందరూ శాంతియుతంగా ఉండాలని... రౌడీయిజం, గూండాయిజం తనకు నచ్చవని అన్నారు. పార్థసారథి ఈ వ్యాఖ్యలు చేసిన వెంటనే బీజేపీ కార్యకర్తలు ఐదు రేషన్ షాపులకు తాళాలు వేసి, వాటిని తమ ఆధీనంలోకి తీసుకోవడం గమనార్హం.

## నాలుగు రోజుల పాటు పులివెందులలో

# పర్యటించనున్న జగన్...

- మొదటి పేజీ తరువాయి

వైసీపీ ప్రకటిం చింది. జగన్ (డిసెంబరు 24) పులివెం దులకు చేరుకుంటారు. 25వ తేదీన సీఎస్ఐ చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో జగన్ పాల్గొంటారు. అదేరోజు సాయంత్రం తాతిరెడ్డిపల్లిలో ఓ కార్యక్రమానికి హాజరవుతారు. 26న పులివెందుల క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహిస్తారు. 27వ తేదీన పులివెందులలో ఓ వివాహ వేడుకకు హాజరవుతారు. అనంతరం పులివెందుల పర్యటన ముగించుకుని తిరుగుపయనం అవుతారు.

# హైందవ శంఖారావానికి తరలి రండి



**గంగవరం, పెన్ పవర్, డిసెంబర్ 23:**వచ్చేనెల 5వ తేదీన విజయవాడలో నిర్వహించనున్న హైందవ శంఖారావం కార్యక్రమానికి ప్రతి ఒక్కరు హాజరుకావాలని వనవాసి కళ్యాణ ఆశ్రమం జిల్లా విద్యా ప్రముఖ ఎం శ్రీనివాస్ మహిళా ప్రముఖు ఎల్ భారతి కోరారు. సోమవారం మండలంలోని ఏటి పల్లిలో సమావేశం నిర్వహించారు. హిందూ ధర్మ పరిరక్షణ కోసం చేపడుతున్న హిందూ శంఖారావం కార్యక్రమానికి హిందూ బంధువులందరూ హాజరుకావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ప్రముఖు ప్రసాద్ పలువురు విహెచ్ పి, ఆర్ఎస్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

# ఈ సంక్రాంతికి కోడి పందేలు ఉండేనా..?



ప్రతీ సంక్రాంతికి అనుమతులు లేవంటూ హడావుడి

పండుగ మూడు రోజులు బహిరంగంగా పందేలు, జూదాలు నిర్వాహణ

ఈసారి ఆపుతారా..? సంప్రదాయంగా కొనసాగిస్తారా..?



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబరు 23**: ప్రజలంతా సంతోషంగా కుటుంబీకులతో కలసి నిర్వహించుకునే అతి పెద్ద పండుగ సంక్రాంతి. సొంతూళ్ల నుంచి ఇతర ప్రాంతాలకు ఉపాధి నిమిత్తం వలస వెళ్లిన ప్రజలంతా సంక్రాంతికి తిరిగి ఇంటికొచ్చి మూడు రోజులు పాటు సంతోషంగా గడుపుతారు. సాధారణంగా సంక్రాంతి అనగానే ముందుగా గుర్తొచ్చేది కోడిపందేలు. అయితే ప్రతీ సంవత్సరం కూడా కోడి పందేలు నిర్వహించడానికి వీల్లేదని కోర్టులు ఆదేశాలు ఇవ్వడం మామూలే పండుగ మూడు రోజులు ఆ ఆదేశాలను లెక్కచేయకుండా పందేలు నిర్వహించడం షరా మామూలుగానే జరుగుతుంటుంది. ముఖ్యంగా ఉభయగోదావరిజిల్లాల్లో కోడి పందేలకు మంచి పేరున్న బరులు కూడా ఉండడం విశేషం. భోగి, సంక్రాంతి, కనుమ రోజుల్లో జరిగే కోడి పందేలకు ఇతర రాష్ట్రాల నుంచి సైతం కార్లు, బస్సులు వివిధ వాహనాల్లో గోదావరిజిల్లాలకు వచ్చి పందేలు ఆడుతుంటారు. పండుగ దగ్గర చేసి పట్టణాల్లో లాడ్జి రూములన్నీ కూడా ముందుగానే బుక్ అయిపోతుంటాయి. పండుగ మూడు రోజులు ఉదయం, రాత్రి తేడా లేకుండా ఫ్లడ్ లైట్ వెలుతురులో తెల్లార్లు ఆటలాడుతుంటారు. కోడి పందేలు మాటున పేకాట, గుండాట తదితర జూదాలు నిర్వహించడం సర్వసాధారణం. ప్రజా ప్రతినిధుల ఒత్తిడితో పోలీసులు సైతం కోడిపందేల స్థావరాలకు పండుగ మూడు రోజులు వెళ్లని విషయం అందరికీ తెలిసిందే. పండుగలో పందేల పేరున కోట్ల రూపాయిలు చేతులు మారుతుంటాయని పలువురు తెలుపుతున్నారు. అధికారులకు మామూళ్ల ఎరచూపి పందేల దరిదాపుల్లోకి రాకుండా చేస్తుంటారు.

**పందేలకు సిద్ధమవుతున్న కోడి పుంజులు**

ఇంకా పండుగకు 20 రోజులు సమయం ఉండడంతో నాటుకోడి పుంజులు పందేలకు సిద్ధమవుతు న్నాయి. జగ్గంపేట నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో నాటుకోళ్ల ఫారాలు ఉన్నాయి. పండుగ సందర్భంగా ఈఫారాల్లో గత కొన్ని నెలల నుంచి కోడిపుంజులకు ప్రత్యేక ట్రైనింగ్ ఇస్తున్నారు. పందేల్లో బలంగా తలపడ్డానికి పుంజులకు డ్రైఫ్రూట్స్, మేక కైమా పెట్టి మేపుతున్నారు. అలాగే ఈత కొట్టిస్తున్నారు. కోడి పుంజులను చంటి బిడ్డలా చూసుకుంటున్నారు. ఇప్పటికే చాలా వరకు కోడి పుంజులు అమ్ముడైనట్లు పలువురు ఫారం నిర్వాహకులు తెలుపుతున్నారు. సాధారణ రోజుల్లో కంటే సంక్రాంతి ముందు కోడిపుంజుల ధరలు ఆకాశన్నంటుతాయి. పందెం గెలిచిన తర్వాత కోస మాంసం ధర కూడా అదరహో అంటుంది.

**పందేలకు బరులు సిద్ధం చేసే పనిలో నిర్వాహకులు..?**

అయితే సంక్రాంతి దగ్గర పడడంతో జగ్గంపేట నియోజకవర్గంలో కోడి పందేలు నిర్వహించడానికి నిర్వాహకులు ఇప్పటికే బరులు సిద్ధం చేసే పనిలో ఉన్నట్లు సమాచారం. బరుల కోసం స్థల సేకరణ చేపట్టారు. పండుగకు వారం రోజుల ముందు ఆ బరులను శుభ్రం చేసి కోడిపందాలు నిర్వహించుకోవడానికి అనువుగా తయారు తయారు చేయనున్నట్లు తెలుస్తోంది.

అయితే ఈ సారి పోలీసులు కోర్టు ఆదేశాలతో పందేలు ఆపుతారా..? ప్రజాప్రతినిధుల ఒత్తిడితో సాంప్రదాయబద్ధంగా నిర్వహిస్తారా అనేది వేచి చూడాల్సిందే.

# తూ తూ మంత్రంగా అర్జీలు పరిష్కరించవద్దు కలెక్టర్







● ప్రజా పరిష్కార వేదికకి 210

**అమలాపురం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 23:.** సోమ వారం స్థానిక కలెక్టరేట్ గోదావరి భవన్ నందు నిర్వహించిన పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ జాయింట్ కలెక్టర్ టి నిషా%శ్రీ%తి, డిఆర్డిఏ పిడి డాక్టర్ వి శివశంకర్ ప్రసాద్ డ్వామా పిడి ఎస్. మధుసూదన్ లను అర్జీదారుల నుండి సుమారుగా 210 అర్జీలను స్వీకరించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రసంగిస్తూ అధికారులు బాధ్యతగా పనిచేస్తూ ప్రతీ సమస్యకు పరిష్కారం చూపాలని హితవు పలికారు. వివిధ సమస్యలపై ప్రజల నుంచి వస్తున్న ఆర్జీల పరిష్కా రంపై ప్రత్యేక ఫోకస్ పెట్టాలని సూచించారు. ప్రజా అర్జీల పరిష్కారంలో జాప్యాలకు ఏమాత్రం ఆస్కారం లేకుండా అప్ర మత్తంగా ఉండాలన్నా రు. అందిన సమస్యలకు పరిష్కార చర్యల ద్వారా ప్రజా సంతృప్తిని మరింత మెరుగుపరచాలని సూ చించారు. ఆర్థికపరమైన సమస్యలు మినహా, ఆర్థి కేతర సమస్యలన్నింటికీ శత శాతం పరిష్కారం చూపాలన్నారు. ప్రజా ప్రతినిధుల నుంచి వచ్చిన సమస్యలను కూడా పరిగణనలోకి తీసుకొని పరిష్కారం చేయాలని ఆదేశించారు. ప్రజల నుంచి నిబంధ నలకు అనుగుణంగా స్వీకరించిన ప్రతీ సమస్య పరిష్కారం కావాలని దీనిలో ఏమాత్రం రాజీ పడేది లేదని అర్జీల పరి ష్కారంలో బాధ్యతారాహి త్యాన్ని సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. అర్జీలను తూ తూ మం త్రంగా కాకుండా పక్కాగా నాణ్యతతో పరిష్కరించాలని,ఒక వేళ పరిష్కారా నికి నోచుకోకపోతే అందుకు గల కారణాలు కూడా స్పష్టంగా అర్జీదా రులకు తెలియజేయా లన్నారు.ఆర్జీల పరిష్కా రంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలన్నారు జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా సుపరి పాలనే లక్ష్యంగా ప్రజా సమస్యల పరిష్కారం ద్వారా పౌరులకి మెరు గైన సేవలు అందించా లన్నారు. పి జి ఆర్ఎస్ విభాగంలో రిసెప్షన్, ఇన్ఫర్మేషన్ కౌంటర్, రిజిస్టేషన్ కౌంటర్లతోపాటు ప్రత్యేకంగా విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధుల సమస్యలను పరిష్కరించేందుకు వారి వద్దకే స్వయంగా వెళ్లి మర్యాదపూర్వకంగా సమస్యను అడిగి తెలు సుకొని పరిష్కారానికై తగు చర్యలు గైకొంటు న్నట్లు తెలిపారు ఈ యొక్క వేదిక ద్వారా ప్రభుత్వ సేవలను స్థానికంగా పౌరులకు చేరువ చేయాలన్నారు. ముఖ్యమంత్రి వర్యుల పర్యటనలో ఇచ్చిన హామీల పురోగతిపై వారం వారం నివేదిక సమర్పిం చాలని ఆమె ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ ఓ ఎం దుర్గారావు దొర, డిసి హెచ్ఎస్ కార్తీక్ జిల్లా వ్యవసాయాధికారి బోసు బాబు జిఎం డిఐసి పీ కే పీ ప్రసాద్, ఉద్యాన అధికారి బి వి రమణ అసిస్టెంట్ లేబర్ కమి షనర్ టి నాగలక్ష్మి ఎల్ డి ఎం కేశవ వర్మ, జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ సలీం భాష జిల్లా సహకార అధికారి ఎస్ మురళీకృష్ణ, ట్రాన్స్కో ఎస్సీ ఎస్ రాజబాబు ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఇ సి హెచ్ ఎన్ వి కృష్ణారెడ్డి, డి ఐ పి ఆర్ ఓ కె లక్ష్మీనా రాయణ వివిధ శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వై.ఎస్.ఆర్.సి.పీ పోరుబాట పోస్టర్ ను ఆవిష్కరించిన మాజీ శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి





**కొత్తపేట,పెన్ పవర్, డిసెంబర్23:**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట లో మాజీ అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ (అముడా చైర్మన్)గొల్లపల్లి డేవిడ్ రాజు ఇంటి వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కొత్తపేట మాజీ శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి " వైఎస్ఆర్సీపీ పోరుబాట" పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 6 నెలల ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారంలో భాగంగా కరెంట్ బిల్లులు పెంచం అని చెప్పి, ఇప్పుడు యూజర్ చార్జెస్ పేరిట బిల్లును పెంచటం సరికాదు అన్నారు. అబద్ధపు వాగ్దానాలు చేసి ప్రజలతో ఓట్లు వెయ్యించుకుని ఇప్పుడు ప్రజలనుహింసిస్తున్నాడని ,దాని పేరే బాదుడే బాదుడు అని అన్నారు. ఈసందర్భంగా 27వ తేదీన కరెంట్ బిల్లుల మీద జరగబోయే కార్యక్రమానికి నాయకులు కార్యకర్తలు అందరూ రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు, చిర్ల అభిమానులు పాల్గొన్నారు .

# పట్టణ మహిళల పేదరిక నిర్మూలన లక్ష్యంగా మెప్మా పని చేస్తుంది.

**ఏలేశ్వరం, పెన్ పవర్, డిసెంబర్ 23:** పట్టణ మహిళ లో పేదరిక నిర్మూలన లక్ష్యంగా మెప్మా పనిచేస్తుందని టి ఎం సి సాయికుమార్ పేర్కొన్నారు. స్థానిక మెయిన్ రోడ్ లో మెప్మా ఆధ్వర్యంలో అర్బన్ మార్కెట్ సోమవారం ఏర్పాటు చేశారు. మహిళా సంఘ సభ్యులు తయారుచేసిన వస్తువులు, మార్కెటింగ్ తదితర అంశాలపై పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ శిక్షణ ఇచ్చి, ప్రయోగాత్మకంగా మెప్మా బజార్లను ఏర్పాటు చేసి, మహిళా స్వయం సాధికారిత మెప్మా అడుగులు వేయిస్తుంది. దీనిలో భాగంగా ఏలేశ్వరం పట్టణంలో పలు డ్వాక్రా సంఘాలు తయారు చేసిన వస్తువులను మెప్మా బజార్లో ప్రదర్శించి, అమ్మకాలు జరిపారు. మహిళా సంఘ సభ్యులు తయారుచేసిన ఫ్లవర్ డెకరేషన్, తినుబండారాలు, వన్ గ్రామ్ జ్యువెలరీ మహిళలకు సంబంధించిన రోల్డ్ గోల్డ్ ఐటమ్స్ రెడీమేడ్ డ్రెస్సులు ప్రదర్శన, అమ్మకము నిర్వహించడం జరిగినది. ఈ మెప్మా అర్బన్ మార్కెట్ నందు మహిళలు పాల్గొని కొనుగోలు జరిపారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ ఆర్థికంగా మహిళలు ఎదగాలని మహిళా సాధికారత సాధించాలని, మహిళా సంఘ



సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఈ మార్కెట్ ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, సంఘ సభ్యులు, ఆర్పీలు, కొనుగోలుదారులు పాల్గొన్నారు.

# సామాజిక సేవలు కూడా పాఠ్యాంశంలో భాగమే:మాజీ జడ్పీటీసీ గంగుమళ్ళ




**అమలాపురం రూరల్, పెన్ పవర్, డిసెంబర్,23:**గత కొద్ది రోజుల క్రితం చింతనలంక గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు అమలాపురం పట్టణానికి చెందిన శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ కె.వి.ఆర్.ఎన్ నరసింహారావు సమకూర్చిన నూతన వస్త్రాలను పంపిణీ చేసి తాత్కాలిక వసతులకు కొంత పైకం మాజీ జడ్పీటీసీ సభ్యురాలు శ్రీమతి గంగుమళ్ళ కాశీ అన్నపూర్ణ చేతుల మీదుగా అందించారు. అన్నపూర్ణ మాట్లాడుతూ సమాజం పట్ల బాధ్యత కలిగి ఉండాలన్నది పాఠ్యాంశంలో భాగంగా శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల యాజమాన్యం సేవల ద్వారా నిరూపిస్తున్నారని గత కొన్నేళ్లుగా ఈ మండలంలో వరద,కరోనా బాధితులకు ఆహార పంపిణీ చేసిన విషయాన్ని గుర్తుచేసారు. విద్యార్థుల విషయాని గమనించి ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సంస్థలే కాకుండా వ్యక్తులు కూడా సమాజంలో పట్ల ప్రమాద బాధితుల పట్ల ప్రతి ఒక్కరు బాధ్యతగా అండగా నిలవాలని అభిలాషించారు.ఈ కార్యక్రమంలో సేవా రత్న కరాటం ప్రవీణ్, ప్రిన్సిపల్ కె.మనోహర్,యాలంగి వరప్రసాద్ చోడే జాన్ పాల్,సూరజ్,కె.శ్రావణ్ దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## అర్జీదారులు సంతృప్తి చెందేలా అధికారులు పరిష్కరించాలి



పెద్దాపురం ఆర్డీవో కట్రెడ్డి శ్రీరమణి

**పెద్దాపురం, పెన్ పవర్, డిసెంబర్ 23 :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన అర్జీలను నాణ్యతతో అర్జీదారుల సంతృప్తే లక్ష్యంగా పరిష్కరించాలని పెద్దాపురం ఆర్డీవో కట్రెడ్డి శ్రీరమణి అధికారులను ఆదేశించారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆమె ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు అందించి వాటిపై త్వరితగతిన సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కార మార్గాలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ప్రతీ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార నిమిత్తం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి గడువు లోపు పరిష్కరించాలన్నారు. పరిష్కరించిన అర్జీల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. గడువు దాటిన అర్జీలు లేకుండా అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. అర్జీలు ఒకే అంశంపై పదేపదే పునరావృతం కాకుండా కూడా జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయ ఏవో కె.వి.మాధవరావు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మరిడమ్మ సన్నిధిలో న్యాయాధికారులు పూజలు




**పెద్దాపురం, పెన్ పవర్, డిసెంబర్ 23:** పెద్దాపురం పట్టణంలో కొలువైన మరిడమ్మ అమ్మవారిని పలువురు న్యాయాధికారులు సోమవారం దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన విశాఖపట్నం జిల్లా జడ్జి ఎస్. కవిత, సీనియర్ సివిల్ జడ్జి ఎం. ప్రదీప్ కుమార్, కాకినాడ జూనియర్ సివిల్ జడ్జి లీలా శ్యామ్ లకు వేద పండితులు మంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యాల నడుమ ఆలయ సాంప్రదాయాల ప్రకారం వారికి ఘన స్వాగతం పలికారు. అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం దేవస్థానం అర్చకులు వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ కె. విజయలక్ష్మి, సిబ్బంది రమణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అధికారులు విధిగా హాజరు కావాలి ఎంపీడీవో



**అల్లవరం,పెన్ పవర్,డిసెంబరు 23:**స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నూతన మార్గదర్శకల పై పి జి ఆర్ జి ఎస్ మండల్ నోడల్ అధికారి ఎంపీడీవో బి. కృష్ణమోహన్ మండల స్థాయి అధికారులకు పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పించారు ఎంపీడీవో కార్యాలయంలో పి జి ఆర్ ఎస్ కు ప్రత్యేక హెల్ప్ డెస్క్ సిబ్బందితో ఏర్పాటు చేశారు .ప్రతి సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమం కు విధిగా అన్ని శాఖల అధికారులు హాజరై అర్జీ దారుల సమస్యల పరిష్కారం మార్గాలు పై దృష్టి సారించాలన్నారు జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు హాజరు ఉదయం 11 గంటలకు కలెక్టర్ కార్యాలయం పంపవలసి ఉంటుందన్నారు.గ్రామాల్లో విస్తృత ప్రచారం ద్వారా ప్రజల్లో చిన్న సమస్యలకు జిల్లా కేంద్రం వరకు వెళ్లకుండా స్థానికంగా అర్జీలు ఇచ్చి పరిష్కారం పొందవచ్చు అని తెలిపారు నమస్కారం పొందవచ్చునె అని పంచాయతీ కార్యదర్శిలను అవగాహన కల్పించాలని పంచాయతీ కార్యదర్శిలకు ఆదేశించారు. మిస్సింగ్ సిటిజన్స్ ను హౌస్ హోల్డ్ మ్యాప్ చేయాలని ఎం ఎస్ ఎం ఈ సర్వే పూర్తి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి కృష్ణమోహన్ ఏయ్ ఏ ఈ ఫకీర్ ఈవో నాగేంద్ర మండల అధికారులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## బెస్ట్ కరాటే కోచ్ శిడగం శ్రీనివాస్ కు సన్మానం.




**ఏలేశ్వరం, పెన్ పవర్, డిసెంబర్ 23:** బెస్ట్ కరాటే కోచ్ గా సన్మానం అందుకున్న శిడగం శ్రీనివాస్ (కరాటే శ్రీను) ను పలువురు ఆయన స్వగృహంలో సోమవారం అభినందించారు.బెస్ట్ కరాటే కొచ్ గా శ్రీను మాస్టర్ పలు అవార్డులను సొంతం చేసుకున్నారు. ఇటీవల విక్టర్ షాటకాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో 3వ ఇన్విటేషనల్ నేషనల్ ఓపెన్ చాంపియన్షిప్ పోటీలు స్థానిక ద్రోణ బాడ్మింటన్ అకాడమి ఇన్డోర్ స్టేడియం జిల్లా కేంద్రం కాకినాడ లో నిర్వహించిన పోటీల్లో ఏలేశ్వరం విద్యార్థులు రజిత పథకాలను సాధించారు. పోటీలల్లో దేశవ్యాప్తంగా పలు రాష్ట్రల నుండి పోటీల్లో పాల్గొనేందుకు క్రీడాకారులు హాజరయ్యారు.ఈ పోటీలను విక్టర్ షాటాఖాన్ కరాటే వ్యవస్థాపక చైర్మన్ ఆర్. మల్లిఖార్జున గౌడ్, ఆర్గనైజర్ డి. శంఖర్ రావు, జనరల్ సెక్రటరీ ఎం వి. ఎస్ మూర్తి ల పర్యవేక్షణలో చిన్నారులు ఉత్సాహంగా పోటిల్లో పాల్గొన్నారు. లయన్స్ క్లబ్ సహకారం 800/1100 మంది క్రీడాకారులు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రల నుండి భారీ ఎత్తున పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పలువురు సినియర్ కరాటే మాష్టర్లను సాదరంగా సత్కరించారు. ఏలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామానికి చెందిన సామన మణికంఠ జూనియర్స్ విభాగంలో రజిత బహుమతి పొందారు. అలాగే ఏలేశ్వరానికి చెందిన పెండ రామారావు సీనియర్స్ విభాగంలో రజిత పథకం సాధించారు. వీరికి శిక్షణను ఇచ్చిన ఏలేశ్వరం డ్రాగన్ ఇన్సిట్యూట్ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్ మాస్టర్ శ్రీనివాసుకు బెస్ట్ కోచ్ అవార్డు తో ఘనంగా సత్కరించారు. రజిత పథకాలను సాధించిన ఇరువురిని ఏలేశ్వరం నగర్ పంచాయతీ చైర్పర్సన్ అలమండ సత్యవతి




చలమయ్యతోపాటు వేల్పుల సూరిబాబు, సీనియర్ న్యూస్ రిపోర్టర్ శిడగం మాధవ, ఎస్ మల్లికార్జున రావు, కుంపట్ల ప్రసాద్, డ్రాగన్ ఇన్సిట్యూట్ విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు కరాటే మాస్టర్ శ్రీనివాస్ ను అభినందించారు.

## జగ్గంపేట అన్న కాంటీన్ లో అన్నదానం



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 23:** స్థానిక కాకినాడ రోడ్ లో గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద ప్రతీ సోమవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నిర్వహిస్తున్న ఉచిత అన్నా క్యాంటీన్ లో అన్నదానం చేశారు. జగ్గంపేట మండలం జె.కొత్తూరు గ్రామానికి చెందిన స్వర్గీయ గంటా అప్పారావు మంగయ్యమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు గంటా పకీర్ రాజ్యలక్ష్మి దంపతులు, పోసిన అప్పన్న దొర కుమారి దంపతులు, గంట గంగారావు సత్యవేణి దంపతులు, పి.బంగారయ్య బేబీ దంపతులు, సిహెచ్ సత్యనారాయణ సుశీల దంపతులు, ఎల్.రామకృష్ణ ఇందిరా దేవి దంపతులు, ఎ.పాపారావు సుబ్బలక్ష్మి దంపతుల ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ ను కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా తెలుగు యువత ఉపాధ్యక్షులు బద్ది సురేష్ మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాలుగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో జగ్గంపేట ఎన్టీఆర్ విగ్రహ వద్ద ప్రతి సోమవారం అన్న క్యాంటీన్ ఏర్పాటుచేసి పేదలకు ఉచితంగా అన్నదానం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, జీను మణిబాబు, వేములకొండ జోగారావు, అడపా తాతాజీ, నకిరెడ్డి శివ, అడపా గంగాధర్, అడపా అబ్బాయి, నకిరెడ్డి జియన్న, అలుగోలు సురేష్, లావేటి ఆనంద్, దేగల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంపేటలో జాతీయ వినియోగదారుల దినోత్సవం



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 23**: జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని వాణిజ్య విభాగం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ డి.చెన్నారావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి స్థానిక లాయర్ పి.సీతా రామస్వామి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు, వినియోగదారుల హక్కులను, వాటి విశిష్టత తెలియ చేశారు. సీతా రామస్వామి విద్యార్థులను ఉద్దేసించి ప్రసంగిస్తూ వినియోగదారులకు నిత్య జీవితంలో ఎదురయ్యేటటువంటి పలు సమస్యలు వాటిని జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో మరియు జాతీయ స్థాయిలో ఎలా పరిష్కరించు కోవాలి మరియు సంబందిత సమస్యకై భాదితునికి అందేటటువంటి పరిహారాలను సవివరంగా వివరించారు. ఇటువంటి విషయంలో భవిష్యత్తులో మీకు ఏదైనా సమస్య ఎదురైతే ఉచితంగా మీకు న్యాయసహాయాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ సి.హెచ్. బాలరాజు, అకడెమిక్ కో-ఆర్డినేటర్ పి.విశ్వశ్వర్, కామర్స్ అధ్యాపకులు పి.పద్మ శేఖర్, కె.వెంకట రావు, వి. దేవి ప్రసన్న ఇతర అధ్యాపక మరియు అధ్యపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# గౌడ పేదలకు ఆర్థిక సహాయం

ఆంధ్రప్రదేశ్ గౌడ సేవా సమితి





**టి నర్సాపురం,పెన్ పవర్,డిసెంబర్ 23:** టీ నర్సాపురం లో నిరుపేద గౌడులు అయినటువంటి తాతా నాగేశ్వరరావుకు మరియు నూతిచిన దుర్గారావుకు ఆంధ్రప్రదేశ్ గౌడ సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం ఆర్థిక సహకారం అందించారు.
డిసెంబర్ నెల సేవ సమితి కార్యక్రమం లో భాగముగా చైర్మన్ బొమ్మగాని బాలకృష్ణ అధ్యక్షతన టీ నర్సాపురం పంచాయతీకి చెందిన మెట్టగూడెం, ముత్యాలమ్మ పేటల గౌడ కుటుంబాలు అయినటువంటి నూతి చిన్న దుర్గారావు, తాతా నాగేశ్వరావులకు చేయూతను ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగముగా వైద్య ఖర్చుల నిమిత్తం ఇరువురికి కూడా చెరొక పదిహేను వేలు రూపాయలను (15000రూ) చైర్మన్ బొమ్మగాని బాలకృష్ణ మరియు కమిటీ సభ్యులు, టౌన్ ప్రెసిడెంట్ మరీదు నాగేశ్వరావు , ఇతర గౌడ పెద్దల చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బొమ్మగానిబాలకృష్ణ , బైగాని రంగారావు , మాట్లాడుతూ సేవ సమితి యొక్క ముఖ్య ఉద్దేశాలు తెలియజేస్తూ, పేద గౌడలకు ఆంధ్రప్రదేశ్ గౌడ సేవ సమితి ఎప్పుడు అండగా ఉంటుంది అని, విరాళాలు ఇచ్చే వారు ఇంకా ముందుకు రావాలని తెలియజేశారు, అలాగే టి.నరసాపురం టౌన్ ప్రెసిడెంట్ మరీదు నాగేశ్వరావు మాట్లాడుతూ సేవ సమితి రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో కార్యక్రమాలు చేస్తున్నారని, ఈ నెల టి.నరసాపురం లో కార్యక్రమం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ గౌడ సేవ సమితి కి మేము ఎప్పుడు ఎన్నుదన్నుగా ఉంటామని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బైగాని రంగారావు ,పరసా నాగ శ్రీను, నూతి రవీంద్ర గౌడ్ , వీరంకి అయ్యప్పస్వామి గౌడ్ , మోదుగుమూడి వెంకట్ ,పల్లగాని రాంబాబు ,నూతి దుర్గారావు వీరంగిపెద్దసత్యనారాయణ ,శ్యామకుమారి,సత్యనారాయణ ,కాగితాల రాంబాబు,ఈడ నాగరాజు ,తాత సాయి ,కాగితాల నారాయణ చింతలపాటి మధు ,
పల్లగాని పోతురాజు , తదితరులు పాల్గొన్నారు.

# సత్యప్రమాణానికి నేటితో నాలుగేళ్ళు పూర్తి....





- న్యాయం నిలిచి వెలుగుతోంది.
- అన్యాయం ఆరిపోయింది...
- నిజం వైపు నిలిచిన బిక్కవోలు లక్ష్మీగణపతి... ఎమ్మెల్యే నల్లమిల్లి...

**అనపర్తి,పెన్ పవర్,డిసెంబర్ 23.**
నాలుగేళ్ళ క్రితం అనపర్తి నియోజకవర్గం "సత్యప్రమాణం" టాపిక్ తో రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. నాడు మీడియా మొత్తం ఇదే అంశాన్ని హైలైట్ చేసింది. నాడు సత్యప్రమాణం చేసిన నల్లమిల్లి రామకృష్ణారెడ్డి నిజాయితీకి దైవం అండగా ఉందని ఎన్నికలలో ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపించి నిరూపించారు. అసత్యాలను సత్యాలుగా మార్చి ప్రజలను తప్పు దోవ పట్టించేందుకు సత్య ప్రమాణం చేసిన ఆనాటి అధికార పార్టీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి దురదృష్టమో, సత్యప్రమాణ పర్యవసానమో తెలియదు కానీ పరాజయాన్ని మూటగట్టుకుని ఇంటి బాట పట్టాల్సి వచ్చింది. ఎమ్మెల్యేగా గెలుపొందిన తరువాత మొదటిగా వచ్చిన డిసెంబర్ 24వ తేదీ సోమవారం నల్లమిల్లి రామకృష్ణారెడ్డి బిక్కవోలు లక్ష్మీ గణపతి ఆలయానికి సతీసమేతుడై విచ్చేసి లక్ష్మీగణపతి స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ
సత్యమేవ జయతే.. ఎప్పటికైనా సత్యమే జయిస్తుంది గాంధీ మహాత్ముడు చెప్పినవిషయం.
2020 వ సంవత్సరం, డిసెంబరు 23 వ తేదీ.. ఇదే లక్ష్మీగణపతి ఆలయం ఒక అత్యద్భుతమైన రాజకీయ ఆవిష్కరణకి వేదికైందని
ఆనాడు ఎమ్మెల్యేగా ఉన్న డా. సత్తి సూర్యనారాయణరెడ్డి, భార్య ఆదిలక్ష్మి, వారి సామంతరాజుల అవినీతి ఆ యేడాదిన్నర కాలంలో పెచ్చుమీరిపోయిన నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ పోరాటం చేస్తున్న విధానాన్ని తట్టుకోలేక అసహనంతో వారు నన్ను సతీసమేతంగా సత్యప్రమాణానికి ఆహ్వానించడం, నేను దానికి అంగీకరించి సత్యప్రమాణానికి రావడం ఈ సంఘటన నియోజకవర్గ ప్రజలకే కాకుండా ప్రపంచ వ్యాప్త తెలుగు వారందరికీ తెలిసేలా చేసింది. ఆరోజున నేను సత్యప్రమాణానికి ఇష్టపడను అనుకొని నాటి ఎమ్మెల్యే నాకు సవాల్ విసరడం, నేను రావడానికి అంగీకరించడంతో వారు పోలీసులను పురమాయించి నాపై, మా నాయకులపై దాష్టీకం జరిపించి మమ్మల్ని హౌస్ అరెస్టులు చేయించడం జరిరింది. మరలా మాట మార్చి వారు మధ్యాహ్నం 2.30 కి ప్రమాణం చేస్తారు మీరు 4.30 కి చేయండి అంటూ పోలీసులతో రాయబారం చేయించడం దానికి నేను అంగీకరించకపోవడం జరిగింది. చివరకు మీడియా జోక్యంతో ఇద్దరినీ 2.30 గంటలకే చేయించే ఏర్పాట్లు జరిగాయి. ఆంక్షల నడుమ, విపరీతమైన పోలీసు బందోబస్తు మధ్య, రోప్ పార్టీల సహకారంతో ఇక్కడకి తీసుకువస్తే ఇక్కడ సూర్యనారాయణరెడ్డి ఆదిలక్ష్మి ప్రవర్తించిన తీరు ఎంత దుర్మార్గంగా ఉందో ప్రపంచం అంతా చూసారన్నారు. ఏ ఆలయంలోనూ లేని విధంగా ఇక్కడ సాక్షాత్తు మూలవిరాట్ ని స్పృశించే అవకాశం ఉంది. ఆ మూలవిరాట్ సన్నిధిలో ఉన్నామనే స్పృహ లేకుండా నాడు ఆదిలక్ష్మి ప్రవర్తించిన తీరు దారుణమన్నారు. స్వామి వారి సన్నిధిలో ఉండి కూడా నన్ను పరుష పదజాలంతో దూషించగా సూర్యనారాయణరెడ్డి అసహనంతో సాక్షాత్తూ ఆ స్వామి వారి పైనే చెయ్యి చరచి ఆగ్రహ వేషాలు వ్యక్తం చేయటం మనం చూసామన్నారు. ఈ చర్యతో ఆ లక్ష్మీగణపతి స్వామి వారి నుదిటిపై నున్న వెండి బొట్టు రాలి క్రింద పడిపోవడం మనం గమనించామన్నారు. ఇంతటి అసహనానికి గురై వారు మమ్మల్ని పరుషపదజాలంతో దూషించినా, అనేక రకాల ఇబ్బందులు పెడుతున్నా మేము సంయమనంతో వ్యవహరించి వారు అడిగిన విధంగా ఆ స్వామి వారి తొండంపై నేను నా భార్య చేతులు ఉంచి ప్రమాణం చేస్తే ఆదెమ్మ దంపతులు మాత్రం పూలదండలపై చేతులు వేసి ప్రమాణం చేశామనిపించారు.
పటిష్ట పోలీసు బందోబస్తు మధ్య ఈ కార్యక్రమం జరిగితే సూర్యనారాయణరెడ్డి బయటకు వచ్చి మాజీ ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి భార్య మహాలక్ష్మి ప్రమాణం చేయలేదు అని చెప్పడం జరిగింది. అయితే ఆయన మాటలు అబద్ధం అని నిరూపించేలా మా సుబ్బారెడ్డి సత్యప్రమాణం సంఘటన వీడియో తీయడం, ఆ వీడియోని మీడియాకి అందించడం ఆరోజు 5 గంటల పాటు టీవి ఛానెల్స్ లో డిబేట్ జరగడం ఆ డిబేట్ లో సూర్యనారాయణరెడ్డి సభ్యత, సంస్కారం లేకుండా ప్రవర్తించడం ప్రపంచంలో ఉన్న తెలుగువారందరూ చూసారు.



అయినప్పటికీ కూడా వారి వాదననే బలపరుచుకుంటూ అసత్యాన్ని సత్యంగా నమ్మించే ప్రయత్నాన్ని చేసారు. కానీ చివరకు సత్యమే గెలిచింది అనేది వాస్తవం. భగవంతుడు ఎవరినీ శిక్షించడు, ఎవరికీ వరాలనివ్వడు. ఎవరి అర్హతను బట్టి, ప్రవర్తనను బట్టి అవకాశాలు ఇస్తాడు. ఆ అవకాశాలను ఉపయోగించుకునే సామర్థ్యాన్ని కల్పిస్తాడు. గణపతి అంటే ప్రకృతి ఆరాధనకు చిహ్నం. జగన్మోహనరెడ్డికి ఉన్నట్లు క్విడ్ ప్రోకో లు ఆయనకు ఉండవు. సూర్యనారాయణరెడ్డి దంపతులకు భగవంతుని దగ్గర కూడా క్విడ్ ప్రోకోనే. ప్రతీచోటా భగవంతుడా నీకు ఏం కావాలి మాకు ఏమి ఇస్తావు అనే ఆలోచనే వారిది.
నాకు ఎమ్మెల్యే టికెట్ డోలాయమానంలో ఉన్న తరుణంలో సూర్యనారాయణరెడ్డి లక్ష్మీ గణపతి దగ్గర వచ్చి భగవంతుని మీద అసత్య ప్రమాణం చేసినందునే టికెట్ రాలేదంటూ మాట్లాడటం జరిగింది. కానీ నాకు టికెట్ దక్కనీయకూడదంటూ వారు చేసిన ప్రయత్నం కారణంగా వారికి రాజకీయంగాను నష్టం జరిగింది, ఆర్థికంగాను నష్టం జరిగింది. నాకు టికెట్ రాకుండా చేసేందుకు వారు అనేక కోట్ల రూపాయిలు ఖర్చు చేయడం జరిగింది. అదంతా బూడిదలో పోసిన పన్నీరు అయిందన్నారు. ఈరోజు సత్యం గెలిచింది, న్యాయం నిలిచింది అనే విషయం మాత్రమే నేను చెపుతున్నా తప్పించి నేను వక్రభాష్యాలు చెప్పడం లేదు. లక్ష్మీగణపతి ఆశీస్సులతో, కార్యకర్తల శ్రమతో, ప్రజల అండదండలతో నేను శాసనసభలో అడుగుపెట్టడం జరిగింది. కార్యకర్తల ఆకాంక్షలకు అనుగుణంగా నడుస్తూ ప్రజల సంక్షేమం కోసం నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఈ రామకృష్ణారెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం ఎన్ డి ఏ నాయకులు, కార్యకర్తలు, తెలుగు మహిళలు పాల్గొన్నారు.

## బ్లడ్ బ్యాంక్ భవన నిర్మాణానికి ఆర్డీవో సహకారం కోరిన రెడ్ క్రాస్ సొసైటీ



**కొత్తపేట, పెన్ పవర్ డిసెంబర్23:**కొత్తపేటలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్మించనున్న బ్లడ్ బ్యాంక్ స్టోరేజ్ భవన నిర్మాణానికి సహకారం అందించవలసినదిగా కొత్తపేట ఆర్డిఓ పి.శ్రీకర్ ను జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ నారాయణరావు కోరారు. కొత్తపేట ఆర్డిఓ కార్యాలయంలో సభ్యులతో ఆర్డీవోను కలిసిన చైర్మన్ నారాయణరావు దాతల సహకారంతో బ్లడ్ బ్యాంక్ స్టోరేజీ భవన నిర్మాణం తలపెట్టగా ప్రభుత్వ నిధులు మంజూరు చేయడం జరిగిందని ఆర్డీవోకు వివరించారు. తమరు సహకరిస్తే త్వరలోనే భవన నిర్మాణ పనులు చేపడుతామని ఆర్డీవోకు విన్నవించారు.
ఆర్డిఓ సమ్మతిని తెలియజేస్తూ తన పూర్తి సహకారాలు అందిస్తానని ఆర్డిఓ పి శ్రీఖర్ తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ కొత్తపేట, రామచంద్రపురం డివిజన్ ఇంచార్జ్ సత్తిరాజు ,ఆదిత్య కిరణ్ సభ్యులు గుబ్బల మూర్తి, తమ్మన సాయిప్రసాద్, గమిడి శ్రీను, భీమీశ్వరరావు మట్టా భాలు తదితరలు పాల్గొన్నారు.

## శృంగారవల్లభస్వామి హుండీల ఆదాయం రూ. 28.43 లక్షలు





**పెద్దాపురం, పెన్ పవర్, డిసెంబర్ 23** : మండల పరిధిలోని తిరుపతి గ్రామంలో కొలువై తొలి తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన శ్రీదేవీ, భూదేవీ సమేత శృంగార వల్లభ స్వామి వారి ఆలయ హూండీల ద్వారా మొత్తం రూ. 28,43,967 ఆదాయం సమకూరినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. దేవాదాయ, రెవెన్యూ, పోలీస్ శాఖల సమక్షంలో సోమవారం ఆలయ హుండీలను లెక్కించగా 93 రోజుల కాలానికిగాను హుండీల ద్వారా రూ.21,69,272, అన్నదాన హుండీల ద్వారా రూ. 6,74,695 ఆదాయం సమకూరిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ కాకినాడ డివిజనల్ ఇనస్పెక్టర్ వి. ఫణీంద్ర కుమార్, గ్రూప్ టెంపుల్స్ కార్యనిర్వహణాధికారి పి.ఆర్.కె.ఎస్. సాయి ప్రసాద్, గ్రామ సర్పంచ్ మొయిళ్ళ కృష్ణమూర్తి, దేవస్థానం అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణాచార్యులు, కాంద్రకోట చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ సిబ్బంది సూర్య ప్రకాష్, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపార దుకాణాల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. ఎస్ ఐ. అవినాష్



**కాట్రేనికోన పెన్ పవర్ డిసెంబర్ 23:**మండలంలోని ప్రధాన వ్యాపార దుకాణాలు మరియు ఇతర వ్యాపార నిర్వాహకులు తప్పనిసరిగా సిసి కెమెరాలు ఎర్పాటు చేసుకొవాలనీ,కాట్రేనికొన ఎస్ఐ వి.అవినాష్ తెలిపారు. సోమవారం పోలీస్ స్టేషన్ లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వ్యాపారస్తులకు పలు రకాల సూచనలు సలహాలు ఎస్ ఐ తెలియచేశారు.ఈసందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ
దొంగతనాలు అరికట్టడానికి దుకాణాల వద్ద సీసీ కెమెరాలు ఉపయోగపడతాయి అన్నారు.అంబేద్కర్ కొనసిమ జిల్లా,ఎస్పీ ఆదేశాల మేరకు,అమలాపురం డి.ఎస్.పి, ముమ్మిడివరం సర్కిల్ ఇన్స్పెక్టర్ సూచనలతో పోలిస్ సిబ్బందితో కలిసి వర్తకులకు సీసీ కెమెరాల ఏర్పాటుపై అవగాహన సమావేశం కల్పించారు.ప్రతి దుకాణం దగ్గర విధిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోంటే దొంగతనాలు,వివిధ నేరాలు అరికట్టవచ్చని తెలియజేశారు. ఒక వేళ అనుమానిత వ్యక్తులు సంచరించిన వారిని సిసి కేమేరాలు ద్వారా చాకచక్యంగా గుర్తించి పట్టుకొవచ్చాన్నారు.దొంగతనాలు మండల పట్లప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ ఐ కోరారు.
వ్యపారస్తులు ఎస్ఐ అవినాష్ తెలిపినట్టు సిసి కేమేరాల ఎర్పాటుపై సానుకులంగా స్పందించి,తమకు తప్పకుండా సహకరించడం జరుగుతుంధని కాట్రేనికోన ఎస్ఐ కు వ్యాపారస్తులు తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యాపార విభాగ ట్రేడర్స్ వర్తక సంఘ అధ్యక్షులు,వర్తక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## సహజసిద్ధ పంటలు తినండి. ఆరోగ్యంగా ఉండండి.





**.కాట్రేనికోన పెన్ పవర్ డిసెంబర్ 23:**ప్రకృతిలో సహజసిద్ధంగా రసాయన ఎరువులు వాడకుండా పంటలు పండిచుకోవడం వలన ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని రైతు సాధికారసంస్థ సభ్యులు తెలియచేశారు.ప్రతి సోమవారం ఎంపిడిఓ కార్యాలయం ఎదుట రైతుసాధికారిక సంస్థ ఆధ్వర్యంలో ఇటువంటి రసాయనాలు వాడకుండా రైతులు పండించిన ప్రకృతి పంటలను రైతు సాధికారిక సంస్థ సభ్యులు ప్రదర్శిస్తూ,రైతులు అవగాహన కల్పిస్తున్నారు.సభ్యులు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో చిన్న, సన్నకారు రైతులకు ప్రకృతి వ్యవసాయంపట్ల అవగాహన కల్పిస్తున్నామని అన్నారు.రైతులు రసాయనిక ఎరువులు తగ్గించి సేంద్రియ ఎరువులు వినియోగిస్తూ పంటలు పండించినట్లయితే,అధిక దిగుబడులు రావడామే కాకుండా మంచి పోషక విలువలతో పంటలు పండుతాయని తెలిపారు.ప్రకృతి వ్యవసాయంలో పంటలు చీడపీడలు భారినపడినప్పుడు ఎటువంటి రసాయనాలు వాడకుండా బీజామృతం, వేపనూనె,పంచమృతం వంటి రైతుల సహజసిద్ధ సేంద్రియ ఎరువులు వాడటం వలన రుచికరమైన పంటలు పండుతాయాని ఆ దిశగా రైతులు ఆలోచన చేయాలనీ సూచించారు. ప్రకృతివ్యవసాయంలో పండిన పంటలు నేరుగా రైతులే కానీ ,మా సంస్థద్వారా గాని ఎంపిడిఓ కార్యాలయం ఎదుట విక్రయాలు జరుపుకోవచ్చని తెలిపారు. ప్రకృతిలో సహజసిద్ధంగా పండిన పంటలు తినడంవలన ప్రజలు ఎటువంటి అనారోగ్యాలు బారిన పడకుండా ఆరోగ్యాంగా ఉంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో కాట్రేనికోనమండల రైతు సాధికారక పర్యవేక్షణ అధికారి ఏ నాగార్జున, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## నాటు సారా బట్టీల పై దాడులు నిర్వహించిన ఎక్సైజ్ శాఖ.





**800లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం,**
**40 లీటర్ల నాటు సార స్వాధీనం.రెండు కేసులు నమోదు.**
**రంపచోడవరం ఎక్సైజ్ సీఐ శ్రీధర్.**

**దేవీపట్నం,పెన్ పవర్,డిసెంబర్ 24:** సారా బట్టీలు పై దాడులు నిర్వహించి,సారాను స్వాధీన పర్చుకోవడంతో పాటు రెండు కేసులు నమోదు చేసినట్లు రంపచోడవరం ఎక్సైజ్ సీఐ శ్రీధర్ తెలిపారు.సోమవారం దేవీపట్నం మండలం చినభీంపల్లి గ్రామ సమీపంలో సారా బట్టీల పై దాడులు నిర్వహించినట్లు తెలిపారు.నాటుసారా తయారీకి సిద్ధంగా ఉన్న 800 లీటర్ల పులిసిన బెల్లపు వూటను ధ్వంసం చేసినట్లు తెలిపారు.అలాగే ఎస్ రామన్నపాలెం గ్రామ సమీపంలో దాడులు నిర్వహించి 1000 లీటర్ల బెల్లపు వూట ను ధ్వంసం చేసినట్లు తెలిపారు.ఈ దాడుల్లో 40 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకుని రెండు కేసులు నమోదు చేయడం జరిగిందని చెప్పారు.అదే విధంగా నాటు సారా తయారీ అమ్మకాలు,అక్రమ మద్యం దుకాణాలు సంబంధిత సమాచారం ఉంటే రంపచోడవరం ఎక్సైజ్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.సమాచారం ఇచ్చిన వారి వివరములు గోప్యంగా ఉంచబడతాయని రంపచోడవరం ఎక్సైజ్ సీఐ ఎన్ శ్రీధర్ తెలిపారు.

# ఉపాధ్యాయ ఉద్యమ పితామహుడు చెన్నుపాటి ఆశయాలను కొనసాగిస్తాం

**యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర రావు**

**గంగవరం, పెన్ పవర్, డిసెంబర్ 23:** ఉపాధ్యాయ ఉద్యమ పితామహుడు చెన్నూపాటి లక్ష్మయ్య జీవితం నేటి ఉపాధ్యాయులందరికి ఆదర్శనీయమని, ఆయన సూచించిన మార్గంలో నడవడమే ఆయనకు మనం ఇచ్చే ఘనమైన నివాళి అని యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం సాయంత్రం స్థానిక ఎంపీపీ పాఠశాల లో చెన్నుపాటి వర్ధంతి కార్యక్రమం మండల యుటిఎఫ్ మహిళా అధ్యక్షురాలు రుక్మిణి దేవి అధ్యక్షతన నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పించారు. ఉపాధ్యాయ లోకానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం మని, అరకొర జీతాలతో బ్రతకలేని బడి పంతుల స్థాయి నుండి ఈరోజు సమాజములో గౌరవ ప్రదమైన స్థాయిలో ఉండడానికి, పెన్షన్ సాధన కు, పి ఆర్ సి సాధన కు, ముఖ్యం గా ఉద్యోగులు, ఉపాధ్యాయులు సంఘం పెట్టుకునే హక్కు సాధించిన మహనీయుడు చెన్నూపాటి అని అయన అన్నారు. ఈ కార్యక్రమం లో మహిళా అధ్యక్షురాలు రుక్మిణి, మహిళ కమిటీ కన్వీనర్ ఎస్ ఆర్ విజయలక్ష్మి, కుసుమ,ు లావణ్య, వై లక్ష్మి, గంతా లలిత, ఎస్ గంగా భవాని తదితరులు పాల్గొన్నారు.



# బ్యాంకుల్లో భద్రత ఏర్పాట్లను పరిశీలించిన సీఐ



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 23:** జగ్గంపేటలోని వివిధ బ్యాంకులను సోమవారం జగ్గంపేట శ్రీనివాస్ సిబ్బందితో సందర్శించారు. ఈ సందర్భంగా సీఐ జగ్గంపేటలోని యూనియన్ బ్యాంక్, రామవరం వద్ద ఉన్న యాక్సిస్ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జగ్గంపేట, బ్యాంక్ ఆఫ్ బరోడా జగంపేట, హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ జగ్గంపేట, సీబీఎస్ బ్యాంకు, కెనరా బ్యాంక్, జడ్.రాగంపేట యూనియన్ బ్యాంక్ తదితర బ్రాంచ్ లవద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.

ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ల ను, సిబ్బందిని , సెక్యూరిటీ సిబ్బందితో బ్యాంకు యొక్క భద్రతా విధానాలను అడిగి తెలుసుకున్నారు. బ్యాంకులలో ఉన్న సీసీ కెమెరా మోనిటరింగ్ సిస్టంను పర్యవేక్షించి రోడ్డు భాగం కూడా కవర్ అయ్యేలా కెమెరాను సరి చేయాలని, సెక్యూరిటీ అలరామ్స్ పనిచేస్తున్నాయో లేదో చూశారు. సెక్యూరిటి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఏటీఎంల భద్రతపై చర్చించారు.

# రోడ్డు మరమ్మత్తు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే సత్యానందరావు



● సంక్రాంతికి గుతుకుల్లేని రోడ్డు నిర్మిస్తాం

**రావులపాలెం పెన్ పవర్ డిసెంబర్ 23:**నేషనల్ హైవే నుండి ముమ్మిడివరప్పాడు మీదుగా వెళ్లే రోడ్డు మరమ్మత్తులను సోమ వారం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు,రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్రాంతి పండగ నాటికి గుంతలు లేని రోడ్లు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే బండారు అన్నారు. నియోజకవర్గంలో చేపట్టిన రోడ్డు మరమత్తుల పనులన్నీ పూర్తి చేసి సౌకర్యవంతమైన ప్రయాణాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.


# రాష్ట్రస్థాయి పోటీలలో విద్యార్థుల ప్రతిభ



**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 23:**మండలంలోని చెముడులంక శ్రీ తిర్నాతి సూర్యనారాయణ మూర్తి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి ఆటల పోటీలలో అత్యంత ప్రతిభ కనపరిచినట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ దండే సత్తిబాబు తెలిపారు. వివరాలు ప్రకారం ఇటీవల కడపలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి తంగ్ తా మార్షల్ ఆర్ట్స్ పోటీలలో ఎస్వీఎస్ఎస్ పవన్ కుమార్, టీడీఎస్ మణికంఠ, ఎస్ జాన్ రూపేష్,ఏఎంఎస్ఆర్ఎస్ దుర్గబాబు అత్యంత ప్రతిభ కనబరిచి జనవరి నెలలో ఢిల్లీలో జరగబోయే జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. ఈ మేరకు గ్రామ నాయకులు మాజీ సర్పంచ్ నాగిరెడ్డి వెంకటరత్నం, స్కూల్ కమిటీ చైర్మన్ నాగిరెడ్డి రాము, నాగిరెడ్డి సత్యానందం, ప్రధానోపాధ్యాయులు శివరాంకుమార్, డి సత్తిరాజు కలిసి ఫిజికల్ డైరెక్టర్ దండే సత్తిబాబును ఘనంగా సత్కరించి విద్యార్థులను అభినందించారు.

# శ్రీ వకుళ మాత అన్నప్రసాద భవన నిర్మాణానికి 4,00,000 రూ విరాళం





**ఆత్రేయపురం పెన్ పవర్ డిసెంబర్ 23**

కోనసీమ తిరుమల వాడపల్లి క్షేత్రంగా ప్రసిద్ధిగాంచిన ఆలయానికి తెలుగు రాష్ట్రాల నుండి భక్తులు వేలాదిగా తరలివస్తున్నారు. సోమవారం ఆలయ సన్నిధిలో స్వామి వారి మేలుకొలుపు సేవ అలంకరణోత్సవం ఐశ్వర్య లక్ష్మి హోమం సుప్రభాత సేవ అర్చక స్వాములు అత్యంత వైభవ అర్చకులు నిర్వహించారు. స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులు ఆ చందన వెంకటేశ్వర స్వామి దర్శించుకుని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ సన్నిధిలో నూతనంగా నిర్మించేశ్రీ వకుళ మాత అన్నప్రసాదభవన నిర్మాణానికి విశాఖపట్నం నికి చెందిన నున్నా కృష్ణ హనుమంతరావు శిరీష దంపతులు వారి కుటుంబ సభ్యులు 4,00,000 రూ, విరాళంగా అందించారు. వీరిని ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనం అందించగా ఆలయ ఉప కమిషనర్ ఎం ఎస్ చక్రధరరావు స్వామి వారి చిత్రపటాన్ని అందజేస్తారు.

# అగ్ని ప్రమాద కుటుంబాలకు ఆర్థిక సాయం అందించిన శ్రీ వెంకటేశ్వర కాలేజ్







**అమలాపురం టౌన్, పెన్ పవర్, డిసెంబర్ 23:** అయినవిల్లి మండలం చింతన లంక గ్రామంలో పూర్తిగా అగ్నికి ఆహుతై నిరాశ్రయులుగా అయిన ఆరు కుటుంబాలకు శ్రీ వెంకటేశ్వర కాలేజ్ అండగా నిలిచింది అగ్ని ప్రమాదంలో కేవలం కట్టుబట్టలతో బయటకు వచ్చి ప్రాణాలు కాపాడుకున్న ఆరు నిరుపేద కుటుంబాలను శ్రీ వెంకటేశ్వర కాలేజ్ మేనేజ్మెంట్ ప్రిన్సిపాల్ యాజమాన్యం సందర్శించి వారి కష్టాలను సూచి చలించిపోయి కుటుంబాలకు మేము సైతం అంటూ 6000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని నూతన వస్త్రాలను చీరలు దుప్పట్లు ఆహార పదార్థాలు అందజేశారు ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కే ఎన్ ఆర్ ఎన్ నరసింహారావు, ప్రిన్సిపల్ కె ఎస్ వి మనోహర్, సేవరత్న డొక్కా సీతమ్మ అవార్డు గ్రహీత కరాటం ప్రవీణ్, వై ప్రసాద్, సిహెచ్ జాన్ పాల్, కె ఎస్ దిలీప్, డాక్టర్ కె విజిత, సూరజ్ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు కార్యక్రమంలో స్థానిక అయినవిల్లి మాజీ జడ్పిటిసి గంగుముళ్ళ కాశీ అన్నపూర్ణ శ్రీనివాస్ 6000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేసి బాధితు కుటుంబాలకు అండగా నిలిచారు.

## జనసేన ఇన్చార్జి తుమ్మలపల్లిని కలిసిన పుష్కర ప్రాజెక్టు కమిటీ చైర్మన్



**జగ్గంపేట(కిర్లంపూడి), పెన్ పవర్, డిసెంబర్ 23:** జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ను పుష్కర ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన అడబాల భాస్కరరావు సోమవారం కలిశారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ కు పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం పుష్కర ప్రాజెక్టు చైర్మన్ భాస్కరరావును రమేష్ సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# రైతులకు పనిముట్లు పంపిణీ



**జగ్గంపేట(కిర్లంపూడి), పెన్ పవర్, డిసెంబర్ 23 :** జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా కిర్లంపూడి మండలం రామచంద్రపురం గ్రామంలో పరిసర గ్రామ రైతులకు వ్యవసాయ పనిముట్లను జగ్గంపేట జనసేన ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ ఈ దేశానికి రైతే రాజు, రైతు లేకపోతే ఒక ముద్ద అన్నం కూడా తినలేమన్నారు. రైతు కష్టనష్టాలకు ఓర్చి పంటలు పండిస్తున్నారని, రైతును ప్రజలందరూ కూడా గౌరప్రదంగా చూడాలని అన్నారు. ఈ రైతు దినోత్సవం నాడు రైతులకు పనిముట్లు ఇవ్వడం ఆనందకరంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# రిలే నిరాహార దీక్షలు చేసినా స్పందించని అధికారులు





**వై రామవరం,పెన్ పవర్, డిసెంబర్ 23:** మండల కేంద్రమైన వైరామవరంలో గత వారం రోజులుగా మౌలిక సదుపాయాలపై ఆదివాసి చైతన్య వేదిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేసిన సంబంధిత అధికారులు స్పందించిన దాఖలాలు లేవని, ఏ ఎస్ ఆర్ జిల్లా అధ్యక్షుడు వెదుళ్ల లచ్చిరెడ్డి ఆరోపించారు.

రంపచోడవరం డివిజన్ పరిధిలో వివిధ మండలాల్లో మారుమూల ప్రాంతాలలో సరైన రహదారులు లేవని, త్రాగునీరు సమస్య ఉందని, వ్యవసాయానికి నీరు సరఫరా చేసే వసతులు లేవని, గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మౌలిక సదుపాయాలు అయినా డైనింగ్ హాల్, ప్రహరీ గోడలు, బాత్రూములు సరైన స్థాయిలో లేకపోవడంతో గిరిజన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని లచ్చిరెడ్డి ఆరోపించారు. రంపచోడవరం ఐటీడీఏ ఉన్న అక్కడ పని చేస్తున్న అధికారులు నిర్లక్ష్యం కారణంగా ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధికి నోచుకోవడం లేదని ఆరోపించారు. స్వాతంత్రయం వచ్చి 77 సంవత్సరాలైనా నేటికీ అధికారులు గానీ, రాజకీయ నాయకులు గాని ఏజెన్సీ అభివృద్ధిపై శ్రద్ధ చూపించలేదని ఆరోపించారు. ఏ ఎస్ ఆర్ జిల్లాలో పర్యటిస్తున్న ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందించి రంపచోడవరం నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపించాలని సంఘం సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## గంగవరం ఎస్సై గా వెంకటేష్ బాధ్యతలు స్వీకరణ



**గంగవరం, పెన్ పవర్, డిసెంబర్ 23:** గంగవరం నూతన ఎస్సైగా బి.వెంకటేష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకటేశ్ మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాల్లో పర్యటించి అసాంఘీక కార్యక్రమాలు జరగకుండా, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. గిరిజన గ్రామాల్లో ప్రజలు జూద క్రీడలకు దూరంగా ఉండాలన్నారు. గ్రామాల్లో కోడి పందాలు నిర్వహించినా, నాటుసారా విక్రయాలు, నాటు సారా తయారీ సాగించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. తొలిత గంగవరం, పాత గంగవరం గ్రామాల్లో ఎస్సై పర్యటించారు. ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసి డి. భూషణం రంపచోడవరం స్టేషన్ కు అడిషనల్ ఎస్సైగా బదిలీ అయ్యారు. బాధ్యతలు స్వీకరించిన ఎస్సై వెంకటేష్ ను సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు.

# కుయ్యేరులో క్రిస్మస్ వేడుకలు



**కాజులూరు,పెన్‌పవర్,డిసెంబర్23:**మండల పరిధిలోని కుయ్యేరు గ్రామంలో సీయోను చర్చి పాస్టర్ ఎ.నతనీల్ రాజు ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి.క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని గ్రామస్తులకు బట్టలు,దుప్పట్లు పంపిణీ చేశారు.అంతకు ముందు చర్చి ప్రాంగణంలో కేక్ కట్‌చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతే దేశానికి వెన్నెముక.



**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 23:**రైతే దేశానికి వెన్నెముక లాంటి వారిని సర్పంచ్ గుణ్ణం రాంబాబు అన్నారు. ఆయన ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని గుమ్మిలేరు గ్రామంలో జాతీయ రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా గ్రామంలో ఉన్న పలువురు రైతులను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఉత్పత్తిదారులుగా ఏర్పడి ప్రభుత్వ సహాయ సహకారాలతో ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. అలాగే ప్రకృతి వ్యవసాయ ప్రాధాన్యతను వివరించి, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.ఈ కార్యక్రమంలో ఇరుపునేడి పట్టాభి, రెడ్డి నారాయణరావు,యార్లగడ్డ వీర్రాజు,రెడ్డి పట్టాభిరామయ్య, గెడ్డం వాసు, రైతులు పాల్గొన్నారు.

# విశ్రాంత హిందీపండిట్ ప్రభావృతి మృతి

**కరప, పెన్ పవర్, డిసెంబర్ 23:**గ్రామానికి చెందిన విశ్రాంత హిందీపండిట్ చాగంటి ప్రభావతి(78) సోమవారం గుండెపోటుతో మరణించారు. ఆమె కాకినాడలోని అన్నవరం సత్యవతీదేవి మహిళా కళాశాలలో హిందీపండిట్ గా పనిచేశారు. రిటైర్డు అయినతర్వాత స్వగ్రామమైన కరపలోని సొంతింటిలోనే కుమారులతో ఉంటున్నారు. ప్రభావతికి ఇద్దరు కుమారులు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఒకకుమారుడు చాగంటి సూరిబాబు వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో అన్నవరం సత్యనారాయణస్వామి ఆలయ పాలకమండలి సభ్యుడుగా పనిచేశారు. వైఎస్సార్సీపీ కాకినాడజిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబు, గ్రామసర్పంచ్ సాదే ఆశాజ్యోతి,జిల్లా వీర్వోల సంఘం మాజీఅధ్యక్షుడు చాగంటి వెంకట్రావు తదితర గ్రామస్తులు సంతాపం వ్యక్తంచేశారు..



# విద్యార్థులకు ఆధునిక వేమన శతకం, శిష్య శతకం అందజేత.





**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 23:**ప్రముఖ ప్రచురణ కర్త తురగా కృష్ణ కుమార్ సోమవారం మండలంలోని చింతలూరు ప్రాథమిక పాఠశాల, ఆలమూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో తమ సంస్థ ద్వారా ముద్రించిన ఆధునిక వేమన శతకం, కడిమిళ్ళ వరప్రసాద్ రచించిన శిష్య శతకం పుస్తకాలను విద్యార్థులకు ఉచితంగా అందజేశారు. విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందడానికి శతక సాహిత్యం ఎంతగానో తోడ్పడుతుందని తురగా కృష్ణకుమార్ అన్నారు. నేటి విద్యార్థులు మాతృభాషకు దూరం అవ్వడం వల్ల నైతిక విలువలతో కూడిన విద్య అందడం గగనమవుతుందన్నారు. పుస్తకాలను ప్రచురించడంతోపాటు పుస్తక విజ్ఞానం విద్యార్థులందరికీ చేరాలనే సదాశయంతో ప్రాథమిక పాఠశాల, హైస్కూల్ విద్యార్థులకు అందించడం తురగా కృష్ణకుమార్ గొప్పదనానికి నిదర్శనమని ఎంఈఓ1 భమిడిపాటి అప్పాజీ అన్నారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాధ్యతారహిత్యాన్ని సహించేది లేదు అధికారులను హెచ్చరించిన కలెక్టర్





**పి గన్నవరం,/అమలాపురం,పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, డిసెంబర్ 23:**
, సోమవారం స్థానిక మండల పరిధిలోని నరేం ద్రపురం గ్రామంలోని రెవె న్యూ సదస్సులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ రెవెన్యూ వివా దాలు పరిష్కరించడంలో బాధ్యతారాహిత్యాన్ని ఎట్టి పరిస్థితులలోను సహించేది లేదని అధి కారులను హెచ్చరించా రు. అధికారులు సిబ్బం ది ఆలోచన ధోరణిలను మార్చుకొని అంకితభావాన్ని ఆచరణలో పెట్టడం ద్వారా సదస్సుల లక్ష్యా న్ని నెరవేర్చాలని స్పష్టం చేశారు రెవెన్యూ సదస్సు ల లక్ష్యాన్ని అర్థం చేసు కుని నిర్లక్ష్యానికి తావు లేకుండా రెవిన్యూ సిబ్బంది అంకితభావంతో పనిచే యాలన్నారు. తహశీల్దార్లు, ఆర్డీవోలు వీలున్నంతవరకు భూ తగాదాలు అక్కడికక్కడే పరిష్కారించాలని, పరిష్కారం కాని వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి నిర్దేశిత ప్రొసీజర్ ప్రకారం పరిష్కారాని కి చర్యలు చేపట్టాల న్నారు. సమస్యలు పరిష్కారంలో తప్పిపుచ్చుకొనే ధోరణి ప్రదర్శిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని తెలిపారు. నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం తహశీల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ విఆర్ఓ మండల సర్వేయర్, రిజిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ ప్రతినిధితో పాటు అవసరం మేరకు అటవీ, దేవాదాయశాఖ అధికారులు సదస్సులకు హాజరై అందిన సమస్యలను సాధ్యమైనంత వరకు ఆదేరోజు పరిష్కరింరేం దుకు కృషి చేయాలన్నా రు. రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలకు చెక్ పెడుతూ శాశ్వత పరిష్కారం అందించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమన్నారు. గ్రామసభ వద్ద ఏర్పాటు చేసిన ఆర్టీల నమోదు కౌంటర్, రెవెన్యూ రికార్డుల కౌంటర్, రెవెన్యూ శాశ్వత రికార్డుల కౌంటర్లను కలెక్టర్ పరిశీలించారు. గ్రామ సభలో భూ సమస్యలపై వచ్చిన అర్జీలను స్వీకరించారు పిజిఆర్ఎస్ కార్యక్రమం లో ప్రజల నుంచి వస్తున్న విన తుల్లో ఎక్కువ భాగం భూ సమస్య లేనని కావున ప్రతి ఒక్కరూ తమ భూముల రికా ర్డులను ఒకసారి పరిశీలించు కోవాల్సిన అవసరం ఉంద న్నారు. ప్రజలు ఎదుర్కొం టున్న భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరిం చడానికి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులకు శ్రీకారం చుట్టిం దన్నారు దీర్ఘకాలంగా అపరి ష్కృతంగా ఉన్న భూసమ స్యలు, వివాదాల పరిష్కార మే అజెండాగా రెవెన్యూ సద స్సులు నిర్వహించాలన్నారు రెవెన్యూ సదస్సులలో పూర్తిస్థాయిలో భాగస్వా మ్యులు కావాలన్నారు గ్రామాలలోని భూవివాదాల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తు న్నామన్నారు. సదస్సుల్లో ప్రజలు, ప్రభుత్వ అధికారులు పూర్తిస్థాయిలో భాగస్వాము లైతేనే సమస్యలకు నిజమైన పరిష్కారం లభిస్తుంద న్నారు. కోర్టు కేసుల వివాదాలు మినహా మిగిలిన భూ వివాదా లకు అక్కడికక్కడే పరిష్కారం చూపాలని తెలిపారు. అధికారులు, గ్రామ పెద్దల సమ క్షంలో సరిహద్దు విస్తీర్ణం తగాదాలను సెటిల్ చేసే ప్రయత్నం చేయాలన్నారు. భూ కబ్జాలు, దురా క్రమణలు రుజువైతే అక్కడిక్కడే విముక్తి కల్పించాలన్నారు, ఇంటిపట్టాలపై కూడా విచారణ ఉంటుందన్నా రు. గ్రామం వారీగా ఇంటి పట్టాల లబ్దిదారుల జాబితాను బయటపెట్టి అసలైనవారు ఎవరో, అనర్హులు ఎవరో అక్కడిక క్కడే ధ్రువీకరిం చాలన్నా రు. ఈ కార్యక్ర మంలో ఆర్డీవో పి శ్రీకర్ తాసిల్దార్ పి శ్రీ పల్లవి స్థానిక ప్రజాప్ర తినిధులు తదితరులు పాల్గొన్నారు

# డి.సి చైర్మన్ మెర్ల గోపాల స్వామిని సత్కరించిన చొప్పెల్ల ఇటుక బట్టి యూనియన్ సభ్యులు.



**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 23:**ఇటీవల ఆలమూరు నీటి సంఘం (డి.సి)చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన తెలుగుదేశం పార్టీ ఆలమూరు మండల అధ్యక్షుడు మెర్ల గోపాలస్వామిని సోమవారం చొప్పెల్ల ఇటుకు బట్టి యూనియన్ ప్రెసిడెంట్ తోరాటి రాంబాబు, యూనియన్ వైస్ ప్రెసిడెంట్ సఖుమల్ల ఆది పట్టాభిరామన్న ఆధ్వర్యంలో యూనియన్ కార్యవర్గ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గోపాలస్వామి మాట్లాడుతూ అన్నదాతలకు శివారు భూమి వరకు సాగునీటిని అందించేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు. ప్రస్తుతం ఇటుక బట్టి పరిశ్రమ పూర్తిగా నష్టాల ఊబిలో కూరుకుపోయిందన్నారు. దిక్కుతోచని స్థితిలో బట్టి యాజమాన్యం ఉందన్నారు.బట్టి యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలను శాసనసభ్యులు బండారు సత్యానందరావు దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో చొప్పెల్ల ఇటుక బట్టి యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి



**కరప, పెన్ పవర్, డిసెంబర్ 23:** భూసమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలని మండల సర్వేయర్ ఎస్.రూపావతి కోరారు. మండలం యండమూరులో సోమవారం జరిగిన రెవెన్యూ సదస్సులో ఆమె మాట్లాడారు. రైతులు తమ భూములకు సంబంధించి ఎటువంటి సమస్య ఉన్నా దరఖాస్తు చేసుకుంటే సర్వేచేసి, పరిష్కరిస్తామన్నారు. సబ్డివిజన్, భూవిస్తీర్ణం తక్కువ, ఎక్కువ ఉన్నా, పాస్ పుస్తకాల్లో పేర్లు తప్పుగా నమోదైనా, మ్యూటేషన్ కోసం దరఖాస్తు చేసుకుంటే, పరిశీలించి, సవరణలకు చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామసర్పంచ్ మారెళ్ల శివ, మాజీసర్పంచ్ పలివెల జానకిరామయ్య, రీసర్వే డిప్యూటీ తహసీల్దార్ డి.దుర్గాప్రసాద్, వీఆర్వో పి.ఏసేబు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్.



**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 23:**మండల కేంద్రమైన ఆలమూరులో గంజాయి రవాణాతో పాటు విక్రయిస్తున్న ఓవ్యక్తిని పోలీసులు అరెస్ట్‌చేశారు. ఎస్సై అశోక్ తెలిపిన వివరాలు ప్రకారం అదే గ్రామానికి చెందిన బాడితిపోయిన గణేష్ (25) అనే యువకుడు గంజాయి తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో అతడిని యానం వెళ్లే గోదావరి ఏటిగుట్టు వద్ద ఆలమూరు సమీపంలో సోమవారం అదుపులోకి తీసుకున్నామన్నారు. అతడి వద్ద నుంచి 470 గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. ఈ కేసు విషయంలో పోలీస్ సిబ్బందిని ఉన్నత స్థాయి అధికారులు అభినందించారు. ఈ దాడిలో తాసిల్దార్ కేజే ప్రకాష్ బాబు, వీఆర్వో భారతి, వీఆర్ఏ నాగేశ్వరరావు, కానిస్టేబుల్ ప్రభాకర్,రవి,సురేంద్ర,పాల్గొన్నారు.

# హెల్త్ అసిస్టెంట్లను విధుల్లోకి తీసుకోవాలి.





**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 23:**గ్రామీణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో యేళ్ళ తరబడి పని చేయించుకుని అర్ధాంతరంగా తొలగించబడిన హెల్త్ అసిస్టెంట్లు ను తిరిగి ప్రభుత్వం విధుల్లోకి తీసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది డిమాండు చేశారు. మండలంలోని పెదపళ్ల,చొప్పెల్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆవరణలో తమ ఉద్యోగాలు మళ్ళీ ఇప్పించాలని కోరుతూ హెల్త్ అసిస్టెంట్లు సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు. హెల్త్ అసిస్టెంట్లకు సంఘీభావంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న అధికారులు, ఎంఎల్ హెచ్ పీలు, ఏఎన్ఎంలు ర్యాలీలో పాల్గొన్నారు. హెల్త్ అసిస్టెంట్లు శాంతియుత పోరాటానికి తమ మద్దతు ఉంటుందంటూ భరోసాను ఇచ్చారు. అనంతరం తమ న్యాయమైన డిమాండ్లను వినతిపత్రం రూపంలో వైద్యాధికారి డి.సాయికిషోర్ కు అందజేసారు. గత 22 యేళ్లుగా పెద ప్రజలకు వైద్య ఆరోగ్య సేవలను అందించిన హెల్త్ అసిస్టెంట్లను రాత్రికి రాత్రి ఒక కలం పోటుతో తొలగించడం ప్రభుత్వానికి తగదంటూ హెల్త్ అసిస్టెంట్లు ఆవేదన వ్యక్తం చేశారు.

# నేడు పంచాయితీ కేంద్రాల్లో "పిసా" దినోత్సవ వేడుకలు జరపండి -ఎంపీడీవో రామకృష్ణ

**గంగవరం,పెన్ పవర్, డిసెంబర్ 23:** రాజ్యాంగంలోని విభాగం -5 లోని నిబంధనలను అనుసరించి భారత ప్రభుత్వం రూపొందించిన "షెడ్యూల్ ప్రాంతాలకు పంచాయితీ రాజ్ విస్తరణ పిసా చట్టం 1996 డిసెంబర్ 24 న అమల్లోకి వచ్చిన నేపథ్యంలో మంగళవారం (నేడు) ప్రతి గ్రామ పంచాయతీ కేంద్రాల్లో విధిగా సచివాలయ సిబ్బంది పిసా దినోత్సవ వేడుకలు నిర్వహించాలని ఎంపీడీవో రామకృష్ణ సూచించారు . జిల్లా పంచాయతీ రాజ్, గ్రామీణాభివృదివిస్తరణ, గిరిజన సంక్షేమ, న్యాయ శాఖ తదితర అన్ని శాఖల సిబ్బంది 24 తేదీ మంగళవారం విధిగా తమ తమ కార్యాలయల్లో పిసా దినోత్సవాన్ని నిర్వహించి పీసా చట్టం యొక్క ఆవశ్యకతను వివరించాలన్నారు

# కేంద్ర హోం మంత్రి అమిత్ షా ను బర్తరఫ్ చేయాలి

### జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సి విభాగ అధ్యక్షులు మొయ్యేటి సూర్యప్రకాష్

**కాకినాడ. పెన్ పవర్ డిసెంబర్ 23 :**కేంద్ర హోం మంత్రి అమిత్ షా పై అట్రాసిటి నమోదు చేసి పదవి నుండి బర్తరఫ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ కాకినాడ జిల్లా ఎస్సీ విభాగం చైర్మన్ మొయ్యేటి సూర్య ప్రకాష్ డిమాండ్ చేశారు.సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాదేపల్లి సత్యానందం ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సూర్య ప్రకాష్ మాట్లాడుతూ రాజ్య సభ సమావేశంలో నూటముప్పై కోట్ల మంది భారతీయులు దైవంగా భావించే భారత రత్న బాబా సాహెబ్ అంబేద్కర్ ను కించ పరిచేవిధంగా వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా ను తక్షణమే పదవి నుండి తప్పించాలని డిమాండ్ చేశారు. జరిగిన దురదృష్ట ఘటన పై కాంగ్రెస్ పార్టీ కేంద్ర కమిటీ నాయకులు రాహుల్ గాంధీ, మల్లిఖార్జునఖర్గే స్పదించి మత తత్వ బాజపా నియంత ధోరణిని ఖండించడం జరిగిందన్నారు. తక్షణమే అమిత్ షా బహిరంగ క్షమాపణ చెప్పి అంబేద్కర్ ముందుమోకరిల్లాలని హెచ్చరించారు. అంబేద్కర్ రచించిన




రాజ్యాంగం పై ప్రమాణం చేసి పదవి పొందిన కేంద్ర మంత్రి అమిత్ షా అదే అంబేద్కర్ను అవమానించడం దేశ ద్రోహం కన్నా పెద్ద నేరం అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఎస్సీ డిపార్ట్ మెంట్ ప్రధాన కార్యదర్శి కొండా శ్రీను,సిటీ కార్యాలయం ట్రెజరర్ పిట్టా అర్జున్,చీకట్ల అనిల్ రాజేంద్ర తదితరులు ఉన్నారు.

# నిత్యావసర కిరాణా సరుకులు అధిక రేట్లు



**వి.ఆర్.పురం పెన్.పవర్.డిసెంబర్. 23:**మండలంలోని వి.ఆర్.పురం,రేఖపలి,తదితర గ్రామాల్లో కిరాణా షాపుల యాజమాన్యం నిత్యావసర కిరాణా సరుకులు అధిక రేట్లు అమ్మడంతో మద్యతరగతి ప్రజలు నిత్యవసర సరుకులు కొనలేని,తినలేని ,స్థితిలో ఉన్నామని, గిరిజనులు, అమాయకత్వం ఆసరాగా తీసుకొని,సోమవారం వారపు సంతలో కూడా కిరాణా సరుకులు అమ్మే యాజమాన్యం ఇష్టం వచ్చిన,రేట్లకు కిరాణా సరుకులు అమ్ముతున్నారని,ఎవరూ పట్టించు కోవడం లేదని, అడిగే నాధుడు లేదు,అంటూ గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు.నిత్యవసర సరుకులు అమ్మే యాజమాన్యం కిరాణాషాపుల వద్ద రేట్లు పట్టిక ఉండాలని,ప్రజలు కోరుతున్నారు.ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టాలని,మండల ప్రజలు కోరుతున్నారు.

# పీజీఆర్ఎస్ కు 434 అర్జీలు



**కాకినాడ.పెన్ పవర్ డిసెంబర్ 23** :రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారం మొత్తం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమంలలో (పీజీఆర్ఎస్) అందిన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి నిర్ణీత గడువులోగా పరిష్కారించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు.సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, డీఆర్వో జె.వెంకటరావు, జేడీప్ సీఈవో వీవీవీఎస్.లక్ష్మణ రావు, సీపీవో పీ.త్రినాథ్ తదితర అధికారులు హాజరై ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. రెవిన్యూ, పింఛన్ల, బియ్యం కార్డు మంజూరు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, టిడ్కో గృహాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, ఆక్రమణలు తొలిగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం, సదరం సర్టిఫికేట్ మంజూరు వంటి అంశాలకు చెందిన మొత్తం-434 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పీజిఆర్ఎస్ కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి పెట్టినందున అధికారులు వివిధ సమస్యలపై అందిన వినతులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. వివిధ శాఖల్లో నమోదైన అర్జీలను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలన చేసి లబ్ధిదారుడు సంతృప్తి చెందే విధంగా పరిష్కారం ఇవ్వాలన్నారు.శాఖల వారీగా పరిష్కరించిన అర్జీల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక



### ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

**కాకినాడ.పెన్ పవర్ డిసెంబర్ 23 :**కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో,జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమమునకు 57 మంది ఫిర్యాదుదారులు హాజరై తమ సమస్యలను జిల్లా ఎస్పీ కి స్వయంగా తెలియచేసుకున్నారు. ప్రజల నుండి జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, సంబంధిత పోలీస్ అధికారులతో నేరుగా మాట్లాడి, సకాలంలో సమస్యలు పరిష్కరించవలసిందిగా ఆదేశాలు, సూచనలు ఇచ్చారు.జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లలోను, సర్కిల్ కార్యాలయాలలోను, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చునని, ఆ ఫిర్యాదులను ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణించి, సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీగారు తెలిపారు.

# ఎన్టీఆర్ మెమోరియల్ స్టేట్ టైక్వాండో ఛాంపియన్షిప్ -2025



### పోస్టర్ ఆవిష్కరణ చేసిన వనమాడి కొండబాబు

**కాకినాడ.పెన్ పవర్ డిసెంబర్ 23 :** కాకినాడ జేఎన్టీయూ ఇండోర్ స్టేడియం నందు 31 జనవరి నుండి 2 ఫిబ్రవరి వరకు తూర్పుగోదావరి జిల్లా యూత్ టైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ మెమోరియల్ ఏపీ స్టేట్ టైక్వాండో ఛాంపియన్షిప్ - 2025 నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.కొండబాబు స్వగృహం నందు సోమవారం ఎన్. టి.ఆర్. మెమోరియల్ స్టేట్ టైక్వాండో ఛాంపియన్ షిప్ -2025 పోస్టర్ ను శాసనసభ్యులకు వనమాడి కొండబాబు గారు చేతుల మీదుగా ఆవిష్కరింప చేశారు.ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ దడాల సతీష్, ఏపీ యూత్ టైక్వాండో ఆర్గనైజింగ్ సెక్రెటరీ చింతా సతీష్, ఎం.ఎస్.ఎన్.డిగ్రీ కాలేజ్ ఫిజికల్ డైరెక్టర్ వెంకటేష్, ఐడల్ కాలేజ్ శ్రీను, ఆదిత్య కాలేజ్ సత్యవతి, కోచ్ లు లోకేష్, పరమేశ్వరి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి

**కమిషనర్ భావన**

**కాకినాడ.పెన్ పవర్ డిసెంబర్ 23 :**డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థకు వచ్చే సమస్యల అర్జీల పరిష్కారానికి సత్వరం చొరవ చూపాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన, ఐఏఎస్ నగరపాలక అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయంలో ఉదయం 9.30 నుంచి 10.30 గంటల వరకు నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి కమిషనర్ భావన హాజరయ్యారు. ఈ సందర్భంగా సుమారు 11 మంది డయల్ యువర్ కమిషనర్ నంబర్కు ఫోన్ చేసి తమ సమస్యలను అధికారులకు వివరించారు. అనంతరం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో కమిషనర్ భావన నేరుగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వారి సమస్యలను స్వయంగా విని.. పరిష్కరించాలని




సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, శానిటేషన్ ఇలా 13 సమస్యలపై అర్జీలు అందాయి. వాటిపై కమిషనర్ భావన సానుకూలంగా స్పందించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడానికి అధికారులు కృషి చేయాలని సూచించారు. పరిష్కరించిన అర్జీల వివరాలు ఆన్లైన్లో పొందుపరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ కె.టి.సుధాకర్, నగరపాలక సంస్థ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ కె.మనోహర్, ఎస్ఈ కామేశ్వరరావు, మేనేజర్ సత్యనారాయణ, ఏడీహెచ్ సిరిల్, టీపీఆర్వో శైలజ, ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# హస్తకళల ప్రదర్శన, అమ్మకం ప్రారంభం.



**కాకినాడ.పెన్ పవర్ డిసెంబర్ 23 :** కాకినాడ నాగమల్లితోట జంక్షన్ జేఎన్టీయూ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలము నందు క్రిస్టమస్, సంక్రాంతి సందర్భం గా 50,000 వెరైటిస్ హ్యాండ్లూమ్ హ్యాండిక్రాఫ్ట్స్ 2024" పేరుతో నిర్వహించబడుతుంది. ఈ హస్తకళల ప్రదర్శన, అమ్మకాలు కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు సోమవారం ప్రారంభించినారు.ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ హస్తకళలు, చేనేత వస్తువులు ఉత్పత్తి ధరలకు విక్రయిస్తుండడంతో వినియోగదారులకు సరసమైన ధరలకు లభించే అవకాశం ఉన్నదన్నారు.వృత్తి కళాకారులకు ముఖ్యంగా చేనేత హస్తకళ ఉత్పత్తిదారులను ప్రోత్సహించాల్సిన అవసరం ప్రతి ఒక్కరికి ఉన్నదన్నారు. క్రాఫ్ట్ బజార్ హ్యాండ్లూమ్ హ్యాండిక్రాఫ్ట్స్- 2024" పేరుతో దేశంలోని వివిధ ప్రాంతాల్లో లభ్యమయ్యే వస్తువులను ఒకచోటకు తెచ్చి ప్రదర్శిస్తుండడం, విక్రయిస్తుండడం కాకినాడ, కాకినాడ టౌన్ చుట్టుప్రక్కల ప్రజలు ఈ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.క్రాఫ్ట్ బజార్ అధ్యక్షులు ధనుంజయ రాజు మాట్లాడుతూ, ఈ ప్రదర్శనలో హైదరాబాదు మంచి ముత్యాలు, కళంకారీ, పెయింట్స్, మార్బుల్ బొమ్మలు, సారంగపూర్ ఉడ్ కార్వింగ్, బ్లాక్ మెటల్, అగరబత్తులు, ఏటికొప్పాక బొమ్మలు, బిట్స్ జ్యుయలరీ, కార్పెట్స్, రాజస్థాన్ బెడీట్స్, బెంగాల్ కాటన్ శారీస్, కాటన్ డ్రెస్ మెటీరియల్స్, మైసూర్ రోజ్డ్, టెరాకోట్, డోర్ కర్టెన్స్, దివాన్ సెట్స్, టాప్స్, కళంకారీ డ్రెస్ మెటీరియల్స్, నైటీస్, బ్యాగులు, పటియాలా సూట్స్, ఒరిస్సా ఆప్లిక్ వర్క్స్, స్టోన్ ఫోటోస్, మధుబాని పెయింటింగ్స్, బాంబూ వర్క్స్, వైట్ మెటల్, మెడిటేష్ ఫోటోస్, ఇంకా ఎన్నెన్నో రకరకాల వస్తువులు ఈ ప్రదర్శనలో చోటుచేసుకున్నట్లు తెలిపారు.ఈ ప్రదర్శన ప్రతిరోజు ఉదయం 10.00 గంటల నుండి రాత్రి 10.00 గంటల వరకు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ ప్రదర్శనను తిలకించి చేతివృత్తి కళాకారులను ప్రోత్సహించాలని కోరారు.

# పాము కాటుకు రెండు ఆవులు మృతి





**గోపాలపురం, పెన్ పవర్, డిసెంబర్ 23:**మండలంలోని పెద్దాపురం గ్రామంలో పాము కాటుకు లక్ష రూపాయలు విలువచేసే రెండు ఆవులు మృతి చెందినట్లు రైతు కొర్లపాటి అన్నవరం సోమవారం విలేకరులకు తెలిపారు. ఆయన చెప్పిన వివరాల ప్రకారం పాడి ఆవు మరొక ఆవుతో కలిసి పొలంలో మేత మేస్తుండగా పాము రెండు అవులను కాటు వేసింది అన్నారు. విషయం తెలుసుకున్న తాను వాటిని ప్రాణాపాయ స్థితి నుండి కాపాడే కార్యక్రమంలో భాగంగా పాము కాటు మందు కోసం ప్రయత్నించారన్నారు. గోపాలపురం, అన్నదేవరపేట, కొయ్యలగూడెం ఆసుపత్రిలలో పాము కాటు మందు లేదని ఆయా ఆస్పత్రిలో వైద్యులు సమాధానం చెప్పారు అని అన్నారు. పాము మనుషులను కరిస్తే ఇచ్చే మందులు ఇవ్వండి తర్వాత ఆ మందుని నేను కొనుగోలు చేసి మీకు ఇస్తాను అని చెప్పగా చివరికి వైద్యులు మందు ఇచ్చారన్నారు. అది తీసుకుని పశువుల వద్దకు వెళ్లేసరికి విషం ఆవుల శరీరంలోనికి మొత్తం ప్రాకడంతో అవి మృత్యువాత పడ్డాయి అన్నారు. కాబట్టి సంబంధిత అధికారులు ఈ సంఘటనను దృష్టిలో ఉంచుకొని పాముకాటు మందు అందుబాటులో ఉంచి పశువుల ప్రాణాలు కాపాడాలని కోరారు.

# కంబాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీస్ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు....




**దేవీపట్నం,పెన్ పవర్,డిసెంబర్23:**మండలంలో దేవీపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రధాన రహదారి మలుపుల వద్ద పోలీస్ హెచ్చరిక బోర్డులు దేవీపట్నం ఎస్సై షరీఫ్ ఏర్పాటు చేశారు.ఎస్సై మాట్లాడుతూ ప్రధాన రహదారి మలుపుల వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతూ ఉండడంతో ప్రమాదాలు అరికట్టాలని ఉద్దేశంతో గోకవరం గ్రామానికి చెందిన విశ్వ హిందు ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండలంలో ఉన్న ప్రధాన రహదారిలో ప్రతి మలుపు వద్ద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని హెచ్చరిక బోర్డులు దేవీపట్నం స్టేషన్ కి అందించారని అన్నారు. గోకవరం నుండి ఇందుకూరుపేట వెళ్లే ప్రధాన రహదారి మలుపుల వద్ద ఏర్పాటు చేశామని ఎస్సై తెలిపారు.

## మంత్రికి ఘన స్వాగతం పలికిన జిల్లా రవాణా అధికారులు

**కాకినాడ, పెన్ పవర్ డిసెంబరు 23 :**ఉత్తరాంధ్ర జిల్లాల పర్యటన అనంతరం తిరుగు ప్రయాణంలో భాగంగా కొత్తపేట వెళ్తున్న క్రమంలో కాకినాడ జిల్లా చేరుకున్న రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని తుని చెక్ పోస్ట్ వద్ద కలిసి డిటీసీ, ఆర్టీవో, ఏంవిఐ రవాణా అధికారులు ఘన స్వాగతం పలికారు.

# వృద్ధులకు రగ్గులు పంపిణీ

**స్వచ్ఛ సేవ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు అభిషేక్ బాబు**




**టీ నర్సాపురం, పెన్ పవర్, డిసెంబర్ 23:** మాజీ సర్పంచ్ పెండ్యాల మల్లిబాబు తనయుడు అభిషేక్ బాబు స్వచ్ఛ సేవ చారిటబుల్ ట్రస్ట్ ద్వారాబొర్రంపాలెం గ్రామ పంచాయతీలోని అన్ని కులాల నిరాదరణ కలిగిన వృద్దులకు చలి తీవ్రత నుండి వారిని కాపాడుటకు 650 రగ్గలను అభిషేక్ బాబు యూత్ ద్వారా సోమవారం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ద్వారా ఇప్పటికే ఎన్నో సేవా కార్యక్రమాలు జరిగాయని మునుముందు ప్రజలకు అనేక రకాల సేవలను అందిస్తామని తెలిపారు. బొర్రంపాలెం తన స్వగ్రామం కవటంచే వృత్తి రీత్యా వ్యాపారాలు నిమిత్తం హైదరాబాద్ లో ఉన్నాను స్వంత గ్రామం పై మక్కువతగ్గదని,ఇక్కడి ప్రజలు తన కుటుంబంలా భావిస్తానని,ఎవరికి ఏ ఆపద వచ్చిన ముందు ఉంటానని తెలిపారు.స్వచ్ఛ సేవ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సేవలు జిల్లా వ్యాప్తంగా జరుగుతున్నాయని ఆయన అన్నారు.తదనంతరం రగ్గలు తీసుకున్న వృద్ధులు ఆనందంతో నిండిన కళ్ళతో ,నిండు మనస్సుతో అభిషేక్ బాబు కుటుంబం అష్టైశ్వర్యాలు,ఆయురారోగ్యాలతోకలకాలంసుఖంగా,వారికుటుంబం వర్థిల్లాలని వారు దీవించారు.

## రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ కు ఘన స్వాగతం

**అడుగడుగున జననీరాజనం**





**కాకినాడ.పెన్ పవర్ డిసెంబర్ 23 :**రాజ్యసభ సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేసి ఆదివారం తన స్వస్థలమైన కాకినాడకు వచ్చిన రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబుకు కాకినాడ జిల్లా వ్యాప్తంగా ఘన స్వాగతం లభించింది.మధురపూడి విమానాశ్రయం నుండి కాకినాడ చేరుకునే మార్గంలో జగ్గంపేట ప్రత్తిపాడు పెద్దాపురం పిఠాపురం కాకినాడ రూరల్ అర్బన్ నియోజకవర్గాల నుండి భారీ సంఖ్యలో జన సందోహం ర్యాలీగా చేరుకుని ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు. క్రేన్ల సహాయంతో భారీ గజమాలలు వేయడం ద్వారా తమ అభిమాన నాయకుడిని ప్రత్యేక రీతిలో సత్కరించారు.గతంలో సానా సతీష్ తన ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి అన్ని నియోజకవర్గాల్లోనూ సహాయ సహకారాలు అందించి ఆదుకోవడం వల్ల,ఆయనకు ఉన్న పరిచయాల ద్వారా సుపరిచితుడు కావడం తో భారీ సంఖ్యలో జనం తరలివచ్చి ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ ర్యాలీలో భాగంగా కాకినాడ రూరల్ అచ్చంపేట జంక్షన్ నుండి రూరల్ ఎమ్మెల్యే నానాజీ అదేవిధంగా సర్పవరం జంక్షన్ నుండి మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లి సత్యనారాయణ తో పాటు కాపు సద్భావన సంఘం రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి ఏసుదాసు ఘనంగా ఆహ్వానం పలికారు. దారి పొడవునా పూల వర్షం కురిపిస్తూ భారీ బాణాసంచా కాలుస్తూ ప్రధాన కుడళ్ళలో సంబరాలు జరుపుకున్నారు ర్యాలీ భానుగుడి చేరుకునేసరికి స్థానిక ఎమ్మెల్యే వనమాడి కొండబాబు సాన సతీష్ బాబుకు స్వాగతం పలికారు భానుగుడి సెంటర్లో జరిపిన బాణాసంచా కాల్పులు ప్రజలను ఎంతో ఆకట్టుకున్నాయి సాన సతీష్ బాబుకు రాజ్యసభ సభ్యత్వం దొరకడంతో ఇటు తెలుగుదేశం అటు జనసేన బిజెపి కార్యకర్తలు ఉత్సాహంగా రాయిలో పాల్గొని సంబరాలు జరుపుకున్నారు అడుగడుగునా కాకినాడ ప్రజలు ఆయనకు పూలమాలలు వేసి హారతిలిచ్చి సానా సతీష్ బాబు పై వారి అభిమానాన్ని చాటుకున్నారు.

# ఏసుక్రీస్తు ప్రేమ, దయ, శాంత గుణాలకు మార్గ దర్శకుడు

- కలెక్టర్ షాన్ మోహన్
- జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్




**కాకినాడ.పెన్ పవర్ డిసెంబర్ 23 :**ఏసుక్రీస్తు చూపిన ప్రేమ, అనురాగాలు, ప్రజల మనుగడ, జీవన శైలిని మార్చాయని, ప్రజల కొరకు ఆయన ప్రాణత్యాగం చేయడంతో ప్రపంచ దేశాలన్నీ ఆయనను అనుకరిస్తున్నాయని ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ప్రేమ, దయ, శాతం గుణాలు అలవర్చుకోవాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అన్నారు. సోమవారం సాయంత్రం మైనార్టీ సంక్షేమ శాఖ, ఏపీ స్టేట్ క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో కాకినాడ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ సమావేశ మందిరంలో నిర్వహించిన క్రిస్మస్ ఐటి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందన్నారు.
జిల్లాలోని ప్రజలంతా సుఖ సంతోషాలతో అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు అన్నారు.
రాష్ట్ర ప్రభుత్వం క్రిస్టియన్లకు అందించే అన్ని కార్యక్రమాలు వారికి చేరవేసేందుకు ముందుంటానని ఆయన హామీ ఇచ్చారు. వారికి ఎటువంటి సమస్య ఉన్న పరిష్కారం చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అన్నారు .ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాకినాడ పట్టణ నియోజకవర్గ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) మాట్లాడుతూ క్రీస్తు జన్మదిన సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో, రాష్ట్రంలో అందరూ బాగుండాలని ఆయన ఆకాంక్షిచారు. కూటమి ప్రభుత్వం మీ అందరికీ అవసరమైనటువంటి పనులు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. సరైన ప్రభుత్వం సరైన పాలకులు ఉన్నప్పుడే ప్రజలకు న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ ప్రభుత్వాన్ని 2047 వరకు కొనసాగించాలని ఆయన అన్నారు. అప్పుడే స్వర్ణాంధ్ర ప్రదేశ్ సాధించుకో గలుగుతామని ఆయన అన్నారు. గతంలో నేను ఎమ్మెల్యేగా ఉండగా క్రిస్టియన్లకు అనేక కార్యక్రమాలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. సాంబమూర్తి నగర్ లో కమ్యూనిటీ హాల్ కు స్థలం కేటాయించి, నిధులు కూడా మంజూరు చేసామని ఆయన తెలిపారు. అదేవిధంగా స్మశాన వాటికలో కుళాయి కనెక్షన్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆ పక్కనే ప్రార్ధన చేసుకోవడానికి ఒక షెడ్డు కూడా నిర్మించడం జరిగిందని, అన్ని చర్చిలలో తాగు నీరు సదుపాయం కల్పించాలని ప్రభుత్వంతో మాట్లాడి తాగు నీరు కనెక్షన్లను ఇప్పించడం జరిగిందని ఆయన అన్నారు.పాస్టర్ లకు మ్యారేజ్ లైసెన్స్ గతంలో మూడు సంవత్సరాలు మాత్రమే ఉండేదని దానిని గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి తో మాట్లాడి దాన్ని 10 సంవత్సరాల వరకు మ్యారేజ్ రెన్యువల్ కు అవకాశం కల్పించారని ఆయన తెలిపారు. పాస్టర్ల సమస్యలు ఏమైనా ఉన్నట్లయితే వాటిని తన దృష్టికి తీసుకు వచ్చినట్లయితే పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ క్రిస్మస్ సందర్భంగా కాకినాడ ప్రజలందరికీ మంచి జరగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన పిఠాపురం జన సేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ఏసు చూపిన మార్గం,విలువలు జీవితానికి మార్గదర్శకాలని ఆయన అన్నారు. తనను తాను తగ్గించుకున్నట్లయితే హెచ్చించబడతాడని చాలాసార్లు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారు తెలిపారని ఆయన అన్నారు. ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలందరకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి సునీల్ కుమార్, పాస్టర్ మోస అబ్రహం , రెవ. కె సైమాన్ పాల్ సింహాద్రి, రెవ. జోసఫ్ బెన్నీ, రెవ. సామ్యూల్ సాగర్, రెవ. వి.సుందర్, బిషప్ పి.రత్న బాబు, రెవ.డాక్టర్ పి ఎన్ హెన్రీ, రెవ డి. చార్లెస్ , బిషప్ పి.ఇశాక్, వై.పాపారావు, పరిమి హైజాక్ , చార్లెస్ మోజేస్ కుమార్, వనమాడి సుందర్ తదితరులు పాల్గొన్నారు.
అనంతరం క్రిస్మస్ సందర్భంగా కేక్ కట్ చేసి క్యాండిల్స్ వెలిగించారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీ ఛాంపియన్ షిప్ పోటీలు.



**13 జిల్లాల నుండి 26 జట్ల క్రీడాకారులు**

**రావులపాలెం,పెన్ పవర్, డిసెంబర్ 23:**ఆంధ్రా కబడ్డీ అసోషియేషన్ సి ఆర్ సి సంయుక్త ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం సి ఆర్ సి ఆవరణలో 50వ రాష్ట్రస్థాయి బాలుర, బాలికల కబడ్డీ ఛాంపియన్ షిప్ పోటీలు ఆదివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర రవాణా,క్రీడాశాఖాల మంత్రి ఎం.రాంప్రసాద్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు. ముందుగా టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం, రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు గొలుగూరి వెంకటరెడ్డి, కార్యదర్శి యలమంచిలి శ్రీకాంత్,కొత్తపేట నియోజకవర్గ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు,ప్రముఖ వ్యాపారవేత్త, డా.చల్లా ప్రభాకర్ రావు,సి ఆర్ సి అధ్యక్షుడు తాడి నాగమోహన్ రెడ్డి, కార్యదర్శి కర్రి అశోక్ రెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడాపోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం క్రీడాకారుల అభ్యున్నతికి ఎంతగానో కృషిచేస్తుందన్నారు.ఉమ్మడి 13 జిల్లాల నుంచి 26 జట్ల క్రీడాకారులు పాల్గొన్నారు.13 బాలురు విభాగం కాగా, 13 బాలికల విభాగం.ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ డైరక్టర్ వీర రాఘవరెడ్డి, చిన్నం తేజారెడ్డి,నందం వీరవెంకట సత్యనారాయణ, గుత్తుల పట్టాభిరామారావు, కంఠంశెట్టి శ్రీనివాస్, సత్తి రామకృష్ణారెడ్డి, సూర్య తదితరలు పాల్గొన్నారు.

# పారదర్శకంగా పెసా కమిటీ ఎన్నికలు నిర్వహణ

- మూడవ తేది నుండి ఏడవ తేది వరుకు పాదదర్శంగాఎన్నికలు.
- అధికారులకు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అభిషేక్ ఆదేశం.

**పాడేరు,పెన్ పవర్ డిసెంబర్ 23.**ఐటీడీఏ పరిధిలోని 239 పంచాయతీలు మైదాన ప్రాంతమైన నాతవరం మండలం లో ఐదు పంచాయతీలు మొత్తం కలిపి 244 పంచాయతీలలోని
1026.పెసా గ్రామాలలో ఉపాధ్యక్ష మరియు కార్యదర్శి పదవులకు 2025.జనవరి మూడవ తేదీ నుండి ఏడవ తేదీ వరకూ పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి శ్రీ వి అభిషేక్ తెలిపారు.సదరు ఎన్నికల నిర్వహణ నిమిత్తం మండల పరిషత్ అభివృద్ధి అధికారులు,తహశీల్దార్లు, ఈ.ఓ.ఆర్డీ లు మరియు మండల ప్రత్యేక అధికారులకు శిక్షణా కార్యక్రమాన్ని ఐటిడిఎ సమావేశ మందిరంలో నిర్వహించారు.పార్టీ రహితంగా జరుగుతున్న సదరు ఎన్నికలలో పీసా గ్రామాలకు చెందిన గిరిజనులు ఎవరైనా పోటీ చేయవచ్చుని, ప్రత్యేక గ్రామసభ సమావేశంలో చేతులెత్తే విధానం ద్వారా ఎన్నికలు నిర్వహిస్తారని,గెలచిన అభ్యర్థులకు ఐదు సంవత్సరాల పదవీ కాలం ఉంటుందని ప్రాజెక్టు అధికారి తెలిపారు తహశీల్దార్లు తక్షణమే ఓటర్ల జాబితాలు రూపొందించాలని ఆదేశించారు. శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించడానికి స్థానిక స్టేషన్ హౌస్ అధికారులను సమన్వయం చేసుకోవాలని సూచించారు.అనంతరం డివిజనల్ పంచాయతీ అధికారి శ్రీ పి.యస్.కుమార్ మాట్లాడుతూ యం.పీ.డి.ఓ లు వారి మండల పరిధిలో వున్న అన్ని పీసా గ్రామాలకు ఎన్నికల అధికారులను , సహాయ సిబ్బందిని తక్షణమే నియమించాలని, ఆయా గ్రామాల లోని ప్రభుత్వ భవనాలలో మాత్రమే ఎన్నికలకు నిర్వహణకు అవసరమైన గ్రామసభలు నిర్వహించాలని సదరు ఎన్నికల నిర్వహణకు ముందుగా అన్ని గ్రామాలలో అవగాహనా సదస్సులు నిర్వహించాలని కోరారు.ఎన్నికల నిర్వహణ,ఫలితాలతో విభేదించిన వారు 60 రోజులు లోగా గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులు వద్ద అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు.
అనంతరం డి.ఎల్.పి.ఓ కుమార్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మండల అధికారులకు శిక్షణ ఇచ్చారు. ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారులు ప్రభాకర రావు,వేంకటేశ్వర రావు, గిరిజన సంక్షేమ శాఖ డి.డి రజినీ పాల్గొన్నారు.
ఆర్.ఓ.ఎఫ్.ఆర్ డిప్యూటీ తహశీల్దార్ ఈశ్వరరావు మండల అధికారులకు ఎన్నికల నిర్వహణకు అవసరమైన మెటీరియల్ అందచేసారు.

**పీసా కమిటీ ఎన్నికల షెడ్యూలు**
1)ఐటీడీఏ స్థాయి శిక్షణ : 23.12.2024
2) ప్రిసైడింగ్ అధికారుల నియామకం
24.12.2024 నుండి 26.12.2024
3)మండల స్థాయిలో ప్రిసైడింగ్ అధికారులకు,ఇతర సిబ్బందికి శిక్షణ:
తే 27.12.2024 నుండి 29.12.2024 వరకూ
4)ఎన్నికల నిర్వహణకు గ్రామసభ తేదీల ఖరారు
తే 30.12.2024 ది
5)ఎన్నిక తేదీ/ గ్రామ సభ తేదీ,గ్రామసభ నిర్వహణ ప్రదేశములపై పీసా గ్రామములలో అవగాహనా సదస్సులు
తే 31.12.2024 ది నుండి 02.01.2%శీ%25 ది వరకూ.
6)పీసా గ్రామములలో ఎన్నికల నిర్వహణ
తే 03.01.2025 ది నుండి 07.01.2025 ది వరకూ
7)గెలిచిన అభ్యర్ధుల జాబితాలను ప్రోజెక్ట్ అధికారి కి సమర్పించుట
08.01.2025 ది.

# గిరిజన చట్టాలను... తూట్లు పొడుస్తున్న గిరిజనేతరులు...!



- ఆదివాసి జేఏసీ మండల నాయకులు అధికారులకు వినతి

**కొయ్యూరు,ఫెన్ పవర్ డిసెంబర్ 23:**
గిరిజనచట్టాలను తూట్లు పొడిస్తే సహించేది లేదని జేఏసీ మండల నాయకులు హెచ్చరించారు. మండలంలోని ఎం.మాకవరం పంచాయతీ పిట్టచలం గ్రామంలో ఆకేటి వీరరాఘవ, సాయి అనే గిరిజనేతరులు, గిరిజన చట్టాలను ఉల్లంఘించి, అక్రమంగా చేపడుతున్న పక్కా ఇల్లు నిర్మాణాన్ని వెంటనే నిలిపివేసి, వారిపై ఎల్టీ ఆర్ కేసు నమోదు చేసి, ఆ నిర్మాణాన్ని వెంటనే కూల్చివేయాలని ఆదివాసీ ప్రజా చైతన్య సంఘం అధ్యక్షులు, ఆదివాసీ జేఏసీ జిల్లా కమిటీ సభ్యులు పాడి లోవరాజు, జేఏసీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు శ్యామల వరలక్ష్మి డిమాండ్ చేశారు.
ఈమేరకు సోమవారం ఆదివాసీ జేఏసీ మండల కమిటీ సభ్యులు సాసం వాణి ప్రకాష్, కోడా రమణ, లోతా పద్మ శ్రీనివాస్ తో కలిసి ఎం.మాకవరం పంచాయతీ గ్రామ సచివాలయంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో మండల రెవెన్యూ అధికారులు, స్థానిక సర్పంచ్ కోడా చింతల్లి రాజబాబు, ఎంపీటీసీ సభ్యురాలు పొడుగు రత్నంకు వినతిపత్రం అందజేశారు.
ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ... తూర్పు గోదావరి జిల్లా మైదాన ప్రాంతం నుంచి ఆకేటి వీరరాఘవ, సాయి తదితర వారి కుటుంబీకులు గిరిజన ప్రాంతమైన పిట్టచలం గ్రామంలోకి అక్రమంగా చొరబడి, తమ ఆర్థిక, అంగ, రాజకీయ బలాన్ని ఉపయోగించి, గ్రామంలో తిష్టవేశారని అన్నారు. అంతేకాకుండా ఇక్కడ నివసిస్తున్న అమాయక ఆదివాసీ ప్రజలను మాయమాటలతో లోబర్చుకుని గ్రామంలోని గ్రామ కంఠం భూమిలో 9 పిల్లర్లతో అంతస్తుల పక్కా భవన నిర్మాణం చేపడుతున్నారని ఆరోపించారు. 5వ షెడ్యూల్ ప్రాంతంలో 1/70 చట్టాన్ని ఉల్లంఘించి వారు చేపడుతున్న అక్రమ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా వారిపై ఎల్టీ ఆర్ కేసు నమోదు చేసి, వారు చేపట్టిన అక్రమ నిర్మాణాన్ని కూల్చి వేయాలని డిమాండ్ చేశారు.

## డీలర్ల ఎంపికకు పరీక్ష నిర్వహణ



**కురుపాం /పార్వతీపురం, పెన్ పవర్, డిసెంబరు 23 :** పార్వతిపురం డివిజన్లో చౌకదారుల దుకాణాల డీలర్ల ఎంపికకు రాత పరీక్ష సోమవారం నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ పరీక్షలను నిర్వహించారు. పార్వతీపురం సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ పరిశీలించారు. డివిజన్లో 36 చౌకదారుల దుకాణ డీలర్ల పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేశారు ఈ నోటిఫికేషన్ ఆధారంగా 285 దరఖాస్తులు అందాయి. వాటిలో 63 తిరస్కరణకు గురి కాగా, 222 అంగీకరించారు. రాత పరీక్షలకు 202 మంది హాజరు కాగా, 20 మంది గైర్హాజరు అయ్యారు.

## సబ్ జైల్ ఆకస్మిక తనిఖీ



**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, డిశంబర్ 23 :** పార్వతీపురం పట్టణంలోని సబ్ జైల్ ను విజయనగరం జిల్లా ప్రధాన న్యాయ మూర్తి బి. సాయి కల్యాణ చక్రవర్తి సోమవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. సబ్ జైల్ చుట్టుపక్కల పరిసరాలు,శానిటేషన్ ను పరిశీలించారు.రికార్డ్ లను, ఖైదీల హాజరు పట్టికను పరిశీలించి సబ్ జైల్ అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఖైదీలతో మాట్లాడారు. వారికి అందించే ఆహారం నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. ప్రధాన సమస్యలు ఏమైనా ఉంటే తెలియజేయాలని ఖైదీలను కోరారు. న్యాయవాదిని నియమించుకోలేని వారికి న్యాయ సహాయం అందిస్తామని తెలిపారు. ఖైదీలలో సత్ ప్రవర్తనతోనే మార్పు సాధ్యమవుతుందని జడ్జి అన్నారు.

ఈ కార్యక్రమంలో పార్వతీపురం రెండవ అదనపు జడ్జి ఎస్.దామోదరరావు, లోక్ అదాలత్ సభ్యులు టి. జోగారావు, మాజీ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి. వెంకటరావు, సబ్ జైల్ సూపరింటెండెంట్ మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలి



**కురుపాం/పార్వతీపురం ,పెన్ పవర్, డిసెంబరు-23,**రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి సమస్యలు పరిష్కారం చేయాలని గిరిజన గురుకుల అవుట్సోర్సింగ్ ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు నిమ్మక దివాకర్ డిమాండ్ చేశారు.

ఈమేరకు సోమవారం పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట "అర్ధ నగ్న ప్రదర్శన"

నిర్వహించారు.ఈ సందర్భంగా దివాకర్ మాట్లాడుతూ

గిరిజన గురుకుల అవుట్సోర్సింగ్ ఉపాధ్యాయుల పట్ల నిర్లక్ష్యం గా వ్యవహరించడం భావ్యం కాదని ఆవేదన వ్యక్తంచేశారు.

34 రోజులుగా న్యాయమైన డిమాండ్ల కోసం శాంతియుత పోరాటం చేస్తున్న పట్టించు కోవడం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు.

ఎన్నికల ముందు హామీలు ఇచ్చి అమలు చేయక పోవడం కూటమి ప్రభుత్వానికి మంచిది కాదని అన్నారు.

ప్రభుత్వం దిగివచ్చి డిమాండ్లను నెరవేర్చాలని లేదంటే పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

అవసరమైతే గిరిజన మంత్రి ఇంటి ముందు ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో

నాయకులు వెంకట్, రాజేష్,రమణ, కామేశ్, లక్ష్మణ్, మోహన్, తిరుపతి, ఉమా, అప్పారావు, జ్యోతి, హేమా,దీపా, లక్ష్మీ, త్రివేణి, సింహాచలం.

గిరిజన సంక్షేమం సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి యమ్మల మన్మధ రావు,ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బి.రవి కుమార్,ఏ ఐ వై ఎస్ జిల్లా కార్యదర్శి బీ.టీ.నాయుడు , ప్రజా నాట్య మండలి నేత కోరాడ ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మంచి వాతావరణంలో సమస్యలు పరిష్కారం కావాలి





- పీజీఆర్ఎస్ కు 149 వినతులు
- జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

**కురుపాం /పార్వతీపురం, పెన్ పవర్, డిసెంబర్ 23 :** ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చిన సమస్యలు మంచి వాతావరణంలో పరిష్కారం కావాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అధికారులకు హితవు పలికారు. సమస్యలపై వాస్తవ పరిస్థితులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యమైన పరిష్కారం చూపాలని ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పీజీఆర్ఎస్ ) కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఇందులో వివిధ ప్రాంతాలకు చెందిన 149 మంది అర్జీదారులు తమ వినతులను కలెక్టర్ కు అందించి సమస్యలను వివరించారు.

ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని చెప్పారు. రాష్ట్ర స్థాయిలో దీన్ని ఎప్పటి కప్పుడు పర్యవేక్షించడం జరుగు తున్నందున అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని సూచించారు. పరిష్కారం అయిన సమస్యలతో అర్జీదారులు సంతృప్తి చెందాలని, ఎట్టి పరిస్థితిల్లో అర్జీలు పునఃప్రారంభం కారాదని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. కాగా వచ్చిన కొన్ని అర్జీలలో వివరాలు ఇలా ఉన్నాయి.

కొమరాడ మండలం కురుంపేట గ్రామానికి రోడ్డు సౌకర్యం లేనందున ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, వర్షాకాలంలో పాఠశాలకు వెళ్లే విద్యార్థులు,వృద్ధులు,గర్భిణీలు ఆసుపత్రికి వెళ్లడానికి వీలుగా రోడ్డు సౌకర్యం కల్పించాలని పి.సింహాచలం దరఖాస్తు అందజేశారు.

కొమరాడ మండలం మార్కండపుట్టి గ్రామ పంచాయతీకి రెగ్యులర్ సెక్రటరీ లేక అభివృద్ధిలో చాలా వెనుకంజలో ఉందని, కావున తమ గ్రామానికి రెగ్యులర్ పంచాయతీ సెక్రెటరీని నియమించాలని గ్రామ సర్పంచ్ జె.ఇందిరమ్మ, గ్రామస్తులు అర్జీ అందజేశారు.

సీతానగరం మండలం అనంతరాయుడు పేట గ్రామంలోని ఎస్సి వీధిలో 20కుటుంబాలు నివసిస్తున్నాయని, రహదారి సౌకర్యం లేదని, మురుగు కాలువలు,సిసి రోడ్ నిర్మాణ పనులు ప్రారంభం చేయాలని ఆర్.సింహాచలం వినతి పత్రాన్ని అందించారు.

పార్వతీపురం మండలం నర్సిపురం గ్రామ రెవెన్యూలోని భూముల రిజిస్ట్రేషన్ బహిరంగ మార్కెట్ విలువ కంటే రెండు రెట్లు అధికంగా పెంచుతున్నారని, తద్వారా రిజిస్ట్రేషన్ కు అధిక మొత్తంలో స్టాంపు డ్యూటీ చెల్లించ వలసి వస్తుందని, రైతులకు ఇది తలకు మించిన భారంగా మారుతున్నందున మార్కెట్ ధర పెంచకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

పార్వతీపురం పట్టణానికి చెందిన సిహెచ్. శంకర్రావు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్నికల కోసం ఏర్పాటుచేసిన భోజనం, టీ, స్నాక్స్ సప్లైబిల్లులు ప్రభుత్వం మంజూరు చేయనందున, వెంటనే మంజూరుచేయాలని కోరుతూ వినతి పత్రం అందించారు.

గరుగుబిల్లి మండలం ఉల్లిభద్ర గ్రామానికి చెందిన ఎం.పున్నాలమ్మ ఖాతా నెం.591 సుంకి గ్రామ రెవెన్యూ దాఖలలో ఉన్న భూమిని జిరాయితీ భూమిగా మార్చాలని దరఖాస్తు అందజేశారు.

మక్కువ మండలం దుగ్గేరు గ్రామానికి చెందిన ఎం.లక్ష్మణ సర్వే నెం.29-57-7, 29-28-1పి 15 సంబంధించిన భూమిని వేరే వారు ఆక్రమించుకున్నారని, ప్రభుత్వం వారు సర్వే చేసి తన భూమిని అప్పగించాలని కోరారు.

మక్కువ మండలం కాశీపట్నం గ్రామానికి చెందిన పి. మరియమ్మ 1970 సం. నుంచి సాగు చేసుకున్న భూమికి పాస్ పుస్తకం మంజూరుచేయాలని వినతి పత్రం అందజేశారు.

ఈ కార్యక్రమంలో పార్వతీపురం సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తావ, కెఆర్ఆర్సీ ప్రత్యేక ఉప కలెక్టర్ పి.ధర్మచంద్రా రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత,డ్వామా,డీఆర్డీఏ పీడీలు కె.రామచంద్రరావు,వై.సత్యం నాయుడు, జిల్లా విద్యా శాఖాధికారి ఎన్.తిరుపతి నాయుడు, జిల్లా పశు వైద్య శాఖాధికారి డా.ఎస్.మన్మధ రావు, జిల్లా వ్యవసాయ శాఖాధికారి కె.రాబర్ట్ పాల్,ఎల్డీఎం జెఎల్ఎన్.మూర్తి, జిల్లా మత్స్య శాఖాధికారి వి.తిరుపతయ్య, జిల్లా ప్రణాళిక అధికారి పి.వీర్రాజు, ఆర్.డబ్ల్యూ.ఎస్ ఈఈ ఓ.ప్రభాకరరావు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కె.సాయికృష్ణ చైతన్య, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. ఎం.వినోద్ కుమార్, జిల్లా ప్రోగ్రాం అధికారి డా.టి.జగన్మోహన్ రావు, ఇతర అధికారులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

## జంఝావతిని జాతీయ ప్రాజెక్టుగా గుర్తించాలి..






- కూటమి ప్రభుత్వం జంఝావతి కన్నీరు తుడవాలి
- ఒడిశాతో వివాదం సత్వరమే పరిష్కరించాలి..
- పార్వతీపురం మన్యం జిల్లా ఎమ్మెల్యేలు, మంత్రి స్పందించాలి
- జంఝావతి సాధన సమితిని ఏర్పాటు చేసి కార్యాచరణ రూపకల్పన
- ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి దృష్టికి రైతుల దరఖాస్తులు
- జంఝావతి కన్నీటి యాత్రను ప్రారంభించిన ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి
- ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మరిశర్ల మాలతీ కృష్ణమూర్తి నాయుడు

**కురుపాం / పార్వతీపురం : పెన్ పవర్, డిసెంబర్ -23**

జంఝావతిని జాతీయ ప్రాజెక్టుగా గుర్తించాలని ఉత్తరాంధ్ర చెరువులు పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మరిశర్ల మాలతీ కృష్ణమూర్తి నాయుడు కోరారు. సోమవారం పార్వతీపురం మండలంలోని వెంకంపేట గ్రామ సమీపంలో జంఝావతి కన్నీటియాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు వంగల దాలినాయుడు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆ సమితి రాష్ట్ర అధ్యక్షులు జాగారపు ఈశ్వర ప్రసాద్, ప్రధాన కార్యదర్శి గవిరెడ్డి రఘు సత్య సింహ చక్రవర్తి, బిజెపి నాయకులు మరిశర్ల రామారావు, ప్రత్యేక సలహాదారు వర్రి శివకృష్ణ, విజయనగరం జిల్లా అధ్యక్షులు ఐ.గోపాలరావు, విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు దేవపల్లి సత్యారావు పట్నాయక్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు భారతానంద స్వామి, రాష్ట్ర కార్యదర్శులు సవరపు రామారావు, ఈర్ల సంజీవ నాయుడు, భాస్కర్ విద్యాసంస్థల యజమాని చుక్క భాస్కరరావు, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కొల్లి సాంబమూర్తి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన్, వినియోగదారుల సంఘం, జిల్లా కార్యదర్శి మాన్యం రామకృష్ణ తదితరులు మాట్లాడుతూ ఐదు దశాబ్దాలుగా జంఝావతి ప్రాజెక్టు పై పాలకులు అధికారులు సీత కన్ను వేశారన్నారు. దీంతో ప్రాజెక్టు ఎక్కడ వేసిన గొంగళి అన్న చందంగా ఉందన్నారు. దీంతో రైతులు పంటలు పండక వలసి పోయే పరిస్థితి వచ్చింది అన్నారు. ఒడిస్సా వివాదం నెపంతో ఇన్నాళ్లు కాలయాపన చేశారన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అన్నిచోట్ల ఉండటంతో జిల్లా ఎమ్మెల్యేలు మంత్రి స్పందించి జంఝావతి కన్నీటిని తొడవాలని కోరారు. ప్రస్తుత ప్రభుత్వం తలచుకుంటే ఒడిస్సా తో వివాదం పెద్ద లెక్క కాదన్నారు. అలాగే జంఝావతిని సాధించేందుకుగాను ఓ సాధన కమిటీని నియమించాలన్నారు. దానిద్వారా బాధిత గ్రామాల్లో పర్యటించి రైతులతో ముఖ్యమంత్రికి, ప్రధానమంత్రికి దరఖాస్తులు తీసుకొని వాటిని సమర్పించాలన్నారు. జంఝావతి సమస్యను ప్రత్యేకంగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలతో పాటు ఒడిస్సా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లేలా ప్రణాళికలు రచించాలన్నారు. ప్రభుత్వాలు రైతుకు ఏమీ ఇవ్వక్కర్లేదని, కేవలం సాగునీరు అందిస్తే రైతే ప్రభుత్వానికి ఆదాయం, ఆహారం ఇస్తారన్నారు. జంఝావతి ప్రాజెక్టు పూర్తి కాకపోవడంతో పొలాలు బీడువారి ఉత్తరాంధ్ర వెనుకబడుతోందన్నారు. రాజకీయాలతో సంబంధం లేకుండా జంఝావతిని సాధించేందుకు అన్ని పార్టీల వారు కలిసి రావాలన్నారు. త్వరలో అన్ని వర్గాలు తో కలిపి జంజావతి సాధన సమితి ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి చినబొండపల్లి సర్పంచ్ గండి శంకరరావు, వెంకంపేట సర్పంచ్ తీళ్ల కృష్ణారావు తదితరులు జంఝావతి కన్నీటి యాత్రకు తమ మద్దతు తెలిపి ముఖ్యమంత్రికి తమ దరఖాస్తులను అందజేశారు. అనంతరం జంఝావతి ప్రాజెక్టును సందర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు చెందిన పెద్దలు జామి భాస్కరరావు, మేడిశెట్టి ఈశ్వరరావు, సిహెచ్ వెంకట నాయుడు, టి. మాధవ నాయుడు, ఎం రామచంద్రరావు, బలగ శంకరరావు, ఎం సత్య నారాయణ, ఏ. తిరుపతిరావు, నల్ల నాగేశ్వరరావు, తూముల ప్రభాకర్ రావు, శ్రీహరి, ఎన్. లక్ష్మీ నాయుడు, డి.సురేష్ కుమార్, నల్ల బలరామ నాయుడు, కౌన్సిలర్ నేతాజీ తదితరులు పాల్గొన్నారు.



## మారుమూల గిరిజన ప్రాంతాల్లో
## కంటి వైద్య శిబిరం.....



**కురుపాం/ గుమ్మలక్ష్మీపురం, పెన్ పవర్, డిసెంబర్ -23**

యస్ సొసైటీ సహకారంతో పుష్పగిరి కంటి ఆసుపత్రి విజయనగరం ఆధ్వర్యంలో సోమవారం గుమ్మలక్ష్మి పురం మండలం నెల్లి కిక్కవ పంచాయితీ వాడ పుట్టి , దుడ్డు కల్లు పంచాయితీ కొత్తవలస గ్రామాల్లో నిర్వ హించిన ఉచిత నేత్ర వైద్య శిబిరంలో మొత్తం184 మందికి కంటి తనిఖీలు నిర్వహించగా ఇందులో 43 మందిని శస్త్ర చికిత్స నిమిత్తం విజయనగరం తీసుకుని వెళ్ళటం జరిగిందనీ ,వీరికి శస్త్ర చికిత్స పూర్తి చేసి తగిన మందులు కళ్లద్దాలు ఉచితంగా ఇచ్చి మూడు రోజుల తర్వాత తిరిగి స్వస్థలాలకు తెచ్చి దిగబెట్టటం జరుగుతుందని పుష్ప గిరి సి.ఎస్. ఆర్ మేనేజర్ రమాదేవి అన్నారు , తరువాత కూడా వారానికి, నెలకి మళ్ళీ ఫాలో అప్ ట్రీట్మెంట్ నిర్వహిస్తామని అన్నారు .ఇక్కడ కంటి వైద్య శిబిరం ఏర్పాటుకు సహ కరించిన యస్ సొసైటీ వారికి స్థానిక నెల్లి కిక్కవ పంచాయితీ సర్పంచ్ సోములు, స్థానిక యువజన సంఘం సభ్యులు పువ్వుల హరీష్,జయరాజ్, రవి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.రాబోవు రోజులలో మారుమూల గిరిజన గ్రామాల్లో మరిన్ని శిబిరాలు నిర్వహిస్తా%శీ% చెప్పారు.ఈ కార్యక్రమంలో యస్ సొసైటీ కార్యదర్శి షేక్ గౌస్ మాట్లాడుతూ ఇంత వరకు వాడపుట్టి లాంటి మారుమూల గ్రామాల్లోకి వైద్యులు వచ్చి సేవలు అందిం చటం అభినందనీయం అని అన్నారు .ఈ కార్యక్రమంలో ఉమర్,మౌనిక మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల్లో నిర్వహించే భూ సమస్యలను సద్వినియోగపర్చకొండి.

**డిప్యూటీ తహసీల్దార్ అప్పన్న.**



**కొయ్యూరు,పెన్ పవర్ డిసెంబర్ 23:**

దశాబ్దాలుగా గ్రామాల్లో పేరుకుపోయిన భూ సమస్యల పరిష్కారమై ప్రభుత్వం కల్పించే అవకాశాన్ని సద్వినియోగ పర్చుకోవాలని డిప్యూటి తహసీల్దార్ పి . అప్పన్న అన్నారు. మండలంలోని ఎం. మాకవరం లో సోమవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సు స్థానిక సర్పంచ్ కోడా చింతల్లి, ఎంపీటీసీ పొడుగు రత్నం అధ్యక్షతన డిప్యూటీ తహసీల్దార్ అప్పన్న, టీడీపీ నాయకులు నిర్వహించారు. ఈ సదస్సు లో 167 వినతులు రాగా , వీటిలో మ్యూటెషన్ -82, వెబ్లెండ్ -6, అర్ ఎఫ్ ఓ అర్ -18, యాడింగ్ -4, సాధారణ సమస్యలు 3 తదితర దరఖాస్తులు సదస్సు లో వచ్చినట్టు డిప్యూటి తహసీల్దార్ అప్పన్న తెలిపారు. జిల్లా కలెక్టర్, మండల తహసీల్దార్ అదేశాలు మేరకు 45 రోజుల్లో పరిష్కారం చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ సదస్సు లో ఎం పిటిసి పొడుగు రత్నం, చింతలపూడి సర్పంచ్ సెగ్గే రమాదేవి, టీడీపీ నాయకులు ,వైసిపి నాయకులు రాజబాబు,అర్ ఐ బాలన్నదొర, సర్వర్ మూర్తి, వి ఆర్ ఓ సన్యాసమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# అధికారం వచ్చిన ఆరు నెలల్లోనే అభివృద్ధి..!

- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, ఎం వి వి ప్రసాద్.

**కొయ్యూరు, పెన్ పవర్ డిసెంబర్ 23 :** అధికారం వచ్చిన ఆరు నెలల్లోనే పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, జిసిసి మాజీ చైర్మన్ ఎం వివి ప్రసాద్ అభిప్రాయపడ్డారు. సోమవారంమండలంలోని అంతడా పంచాయతి కొత్తపల్లిలో 22 లక్షల సిసి రోడ్, డ్రైనేజీ పనుల ప్రారంభోత్సవా కార్యక్రమంలో మాజీ జి సి సి చైర్మన్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎం వి వి ప్రసాద్ స్థానిక సర్పంచ్ సూర్ల చంద్రరావు, ఎంపిటిసి ఇరువాడ సత్యవతి తో కలిసి ఈ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎం వి వి ప్రసాద్ మాట్లాడుతు... తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే పాడేరు నియోజకవర్గంలో సంక్షేమ కార్యక్రమలతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమంలు చెపెట్టడం జరుగుతుంది అని ఇటీవంటి రాజకీయ బేషాజాలకు పోకుండా అభివృద్దే లక్ష్యంగా అన్ని పార్టీల ప్రజాప్రతినిధులను కలుపుకుంటూ ముందుకు వెళ్తున్నాం అని రాబోయే రోజుల్లో మరెన్నో అభివృద్ధి కార్యక్రమంలు చెప్పేడతం అని తెలిపారు. స్థానిక సర్పంచ్ సూర్ల చంద్రరావు మాట్లాడుతు... పంచాయతీ అభివృద్ధికి గత నాలుగు సంవత్సరంల నుండి కృషి చేసి దాదాపు గా చాలా కార్యక్రమంలు పనులు పూర్తి చేయడం జరిగింది అని కాకపోతే మా కొత్తపల్లి గ్రామంలో పంట కాలువ ఉరి మధ్యనుండి ఉండటం వలన చిన్నపాటి వర్షం వచ్చిన కొన్ని ఇల్లులోకి నీరు చేరడంతో ఇబ్బందులు పడుతున్నాం అని సర్పంచ్ తో పాటు స్థానిక ఎం పి టి సి సత్యవతి ప్రసాద్ దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ సమస్య పై ఎం వి వి ప్రసాద్ ఫోన్ లో జలవనరల అధికారి రామకృష్ణతో ఫోన్లో మాట్లాడి త్వరగతిన పంట కాలువ నిర్మించడానికి చర్యలు తీసుకురావాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలుతో



పాటు తెలుగుదేశం పార్టీ మండల నాయకులు కాకూరు చంద్రరావు, బంగారంపేట రాజు మరియు స్థానిక నాయకులు పాల్గున్నారు.

# వైసీపీకి దూరంగా కాపులు



**ఏలూరు, డిసెంబర్ 23, పెన్ పవర్:**వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు అధికారం దూరమయిన ఆరు నెలల్లోనే షాక్ ల మీద షాక్ లు తగులుతున్నాయి. ప్రధానంగా ఒక సామాజికవర్గం ఆయనకు దూరంగా వెళ్లిపోతుంది. తాజాగా ఈరోజు మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్ పార్టీకి, ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. మరో కీలక నేత గ్రంథి శ్రీనివాస్ కూడా రాజీనామాకు రెడీ అయిపోయారు. అసలు వైసీపీలో ఏం జరుగు?తుంది. ఎక్కడ లోపం ఉంది? ప్రధానంగా కాపు సామాజికవర్గం నేతలు ఫ్యాన్ పార్టీకి దూరమవుతున్నట్లే కనిపిస్తుంది. ఇక రాష్ట్రంలో భవిష్యత్ లేదని భావించిన కాపు సామాజికవర్గం నేతలు తమకు అధికారంలో ఉన్నప్పుడు మంత్రి పదవులు కట్టబెట్టినా పార్టీకి రాజీనామా చేసి వెళ్లిపోతున్నారు. వారు రాజీనామా చేయడానికి గల కారణాలు కొత్తవి కాకపోయినప్పటికీ ఒకే సామాజికవర్గం దూరం కావడం జగన్ ఆలోచించాల్సిన విషయమే. ఇప్పటి వరకూ అనేక మంది నేతలు పార్టీకి రాజీనామా చేసి వెళ్లిపోయారు. వారిలో కాపు సామాజిక వర్గం నేతలే ఎక్కువగా ఉండటం ఇప్పుడు రాజకీయంగా చర్చనీయాంశమైంది. తొలుత పొన్నూరు మాజీ ఎమ్మెల్యే కిలారు రోశయ్య పార్టీకిరాజీనామా చేశారు. తర్వాత అత్యంత నమ్మకమైన నేతగా ఉన్న జగ్గయ్యపేట మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను కూడా పార్టీని వదిలి పెట్టి వెళ్లిపోయారు. ఈ ఇద్దరు నేరుగా జనసేనలో చేరారు. తర్వాత ఏలూరు నియోజకవర్గానికిచెందిన మాజీ మంత్రి ఆళ్ల నాని కూడా పార్టీకి ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. తాజాగా అవంతి శ్రీనివాస్ కూడా రాజీనామా చేశారు. భీమవరం మాజీ ఎమ్మెల్యే గ్రంథి శ్రీనివాస్ కూడా రాజీనామా లేఖతో సిద్ధంగా ఉన్నారు. వీరంతా కాపు సామాజికవర్గం నేతలే. గత ఎన్నికల్లో వైసీపీ నుంచి గెలిచిన వారే. వీరిలో ఇద్దరికి మంత్రి పదవులు అప్పగించారు జగన్. ఆళ్ల నాని, అవంతి శ్రీనివాస్ లకు మంత్రి పదవులు తొలి విడతనే ఇచ్చారు. నిజానికి మరే పార్టీలో వీరికి మంత్రి పదవి దక్కుతుందన్న ఆశ కూడా లేని పరిస్థితుల్లో జగన్ కేబినెట్ లో చోటు కల్పించారు. కొన్నేళ్ల నుంచిరాజకీయాల్లో ఉన్నా లబించని మంత్రి పదవిని దక్కినా కనీసం ఆ ఆలోచన లేకుండా నేతలు పార్టీని వీడి వెళ్లి పోవడం ఒకరకంగా చర్చనీయాంశమైంది. ఎందుకంటే మంత్రి పదవి ఇప్పుడు వేరే పార్టీలో చేరినా రాదని తెలిసినా రాజీనామాలు చేశారంటే బలమైన కారణాలు ఉంటాయని వేరే చెప్పాల్సిన పనిలేదు.ఆంధ్రప్రదేశ్ లో కాపు సామాజికవర్గం ఓటర్లు ఎక్కువ. జనసేన, టీడీపీ, బీజేపీ కలిసి పోటీ చేస్తే వైసీపీ నుంచి గెలవడం తమకు కష్టమని వారు భావిస్తున్నారు. తాము ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గాల్లోనూ కాపు సామాజికవర్గం ఓటర్లు ఎక్కువగా ఉండటంతో వైసీపీలో ఉంటే రాజకీయ భవిష్యత్ లేదని భావించారు. మరోసారి ఇక్కడి నుంచి గెలవలేమని కూడా వారు బలంగా నమ్ముతున్నారు.

అందుకే తమకు మంత్రి పదవి ఇచ్చినా తమ రాజకీయాలు సుదీర్ఘకాలం కొనసాగాలంటే వైసీపీకి దూరంగా ఉంటేనే మంచిదన్న అభిప్రాయానికి వారు వచ్చినట్లు కనపడుతుంది. జనసేన + టీడీపీ ఓటు బ్యాంకుతో తమకు టిక్కెట్ దొరికితే మంచిభవిష్యత్ ఉంటుందని భావిస్తున్నారు.మరో వైపు వచ్చే ఎన్నికల నాటికి నియోజకవర్గాల సంఖ్య కూడా పెరుగుతుండటంతో కాపు సామాజికవర్గం నేతలు ఎక్కువగా కూటమి పార్టీ వైపు చూస్తున్నారు. అటు టీడీపీ కానీ, ఇటు జనసేనలో కానీ కొత్త నియోజకవర్గాల్లోనైనా తమ అదృష్టాన్ని పరీక్షించుకోదలచుకుంటున్నారు. అందుకేజగన్ కు ఝలక్ఇచ్చిమధ్యలోనే వదిలేసి వెళ్లిపోతున్నారుజగన్ వైఖరితో విసుగెత్తిన నేతలు పార్టీని వదిలివెళ్లిపోతున్నారన్న వాదనలు కూడా బలంగా వినిపిస్తున్నాయి. ఓటమి పాలయినా నేతలతో కలవకుండా ఉండటం, ఏకపక్షనిర్ణయాలను తీసుకోవడం నచ్చక జెండాను పక్కన పడేసి వెళుతున్నారని చెబుతున్నారు. ఏ పార్టీ అధినేత అయినా స్థానికనాయకత్వం

అభిప్రాయాలను తెలుసుకోవాలి. అంతే తప్పతన అభిప్రా?యాలను బలవంతంగా రుద్దితే ఇదే పరిస్థితి ఎదురవుతుంది. దీంతో పాటు ఐదేళ్ల కాలంలో జగన్ పర్యటనలు,జగన్ పిలుపు నిచ్చే కార్యక్రమాలకు చేతి చమురు వదిలించుకోవడం

మినహా ప్రయోజనం ఉండదని భావించిన నేతలు ఫ్యాన్ పార్టీకి గుడ్ బై చెబుతున్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఎలాగున్నా,కనీసం లేనప్పుడైనానేల మీదకు చూస్తే, నేతలకు అందుబాటులోకి వస్తే ఒకింత నేతలకు ఇబ్బంది ఉండదు. కానీ తీరుమారకుంటే వీరే కాదు రానున్నకాలంలో మరింత మంది కూడా వైసీపీకి బై బైచెప్పే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ప్రధానంగా కాపు సామాజికవర్గం నేతలు జగన్ పార్టీకి దూరమవుతారని జరుగుతున్న పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి

# సజ్జల సైడ్ అయిపోయారా



**విజయవాడ, డిసెంబర్ 13, పెన్ పవర్:** వైసీపీలో కీలక నేత సజ్జల రామకృష్ణారెడ్డి పార్టీ వ్యవహారాల నుంచి కొంత పక్కకు తప్పుకున్నట్లే కనిపిస్తుంది. అధికారంలో ఉన్నప్పుడు అంతా తానే అయి వ్యవహరించిన సజ్జల రామకృష్ణారెడ్డి విపక్షంలోకి వచ్చిన తర్వాత మాత్రం ఒకింత బ్యాక్ బెంచ్ కే పరిమితమయినట్లే కనపడుతుంది. అంతకు ముందు ఐదేళ్లపాటు అంశం ఏదైనా మీడియాకు చెప్పడానికి సజ్జల రామకృష్ణారెడ్డి ముందుకు వచ్చే వారు. సమావేశాల్లో కూడా ఆయన పాల్గొనే వారు. జగన్ ఆదేశాలను అమలు చేసేందుకే తాను ఉన్నట్లు సజ్జల వ్యవహరించేవారు. అన్ని శాఖలు ఆయన గుప్పిట్లోనే ఉండేవి. మంత్రులు అనేక మంది ఉన్నప్పటికీ సకల శాఖ మంత్రిగా ఆయన చెలామణి అయ్యేవారు. హోంశాఖ నుంచి అన్ని శాఖలలో ఆయన చెప్పినట్లు జరగాల్సిందే. పోలీసుల బదిలీ నుంచి ఇతర ఉన్నతాధికారుల ట్రాన్స్ ఫర్ వరకూ ఆయన ఆదేశాలకు అనుగుణంగా చేయాల్సిందేవైసీపీ ఓటమి పాలు కాగానే? అందుకే సజ్జల రామకృష్ణారెడ్డిపై నాటి ప్రతిపక్ష తెలుగుదేశం, జనసేన అధినేతలు నేరుగా విమర్శలు చేసేవారు. తాము అధికారంలోకి వస్తే అప్పుడు చెబుతామని వార్నింగ్ లు కూడా ఇచ్చారు. అయితే వైసీపీ అధికారం కోల్పోయిన తర్వాత సజ్జల సైలెంట్ అయ్యారు. జగన్ కూడా ఆయనకు పెద్దగా ప్రయారిటీ ఇస్తున్నట్లు కనిపించడం లేదు. సమావేశాలకు కూడా ఆయన దూరంగానే ఉంటున్నారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయానికి కూడా ఆయన అరుదుగా వస్తున్నారు. అదే సమయంలో ముఖ్య నేతల సమావేశాలకు కూడా సజ్జల కనిపించకపోవడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. సజ్జల కావాలనే దూరంగా ఉంటున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఆయన కేసులకు భయపడి ఫోకస్ కాకూడదన్న భావనతోనే దూరంగా ఉంటున్నారని చెబుతున్నారు. నిజానికి ఆయనకు జగన్ వద్ద ప్రయారిటీ ఏమీ తగ్గలేదని, కానీ కేసుల విషయంలో కొంత తగ్గుతున్నారని అంటున్నారు. అందుకే సజ్జల కనిపించడం లేదంటున్నారు. అప్పుడప్పుడు వచ్చి అలా తాను ఉన్నానంటూ కనిపించి వెళుతున్నారు. మీడియా ముందుకు వచ్చినా పెద్దగా మాట్లాడటం లేదు. ఇప్పుడు వైసీపీలో రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి కీలకంగా మారారు. అన్ని సమావేశాల్లో ఆయనే కనిపిస్తున్నారు. జగన్ ఎప్పుడు కష్టాల్లో ఉన్నా రాజకీయంగా అండగా ఉండేది విజయసాయిరెడ్డి. అందుకే జగన్ మరోసారి విజయసాయిరెడ్డికి ఉత్తరాంధ్ర ఇన్ ఛార్జి బాధ్యతలను అప్పగించారు. పార్టీ తీసుకునే కీలక నిర్ణయాల్లో విజయసాయిరెడ్డి భాగస్వామ్యులవుతున్నారు. మీడియా ముందుకు కూడా ఆయనే వస్తున్నారు. అధికార పార్టీపై విమర్శలు చేయాలన్నా విజయసాయిరెడ్డికే బాధ్యతలను జగన్ అప్పగించినట్లు చూసే వారికి ఎవరికైనా తెలుస్తుంది. దీంతో పాటు శాసనమండలిలో నేతగా ఉన్న బొత్స సత్యనారాయణకు కూడా జగన్ ప్రయారిటీ ఇస్తున్నట్లే కనపడుతుంది. అంబటిరాంబా?బు, పేర్ని నాని వంటి వారే తరచూ కనిపిస్తున్నారు. తప్పించి సజ్జల మాత్రం మీడియాముందుకు రావడం లేదు. ఇందుకు ప్రధాన కారణం జగన్ ఆదేశాలేనని అంటున్నారు. ఆయన వెనక ఉండి పార్టీ నిర్ణయాల్లో భాగస్వామి అయితే అవ్వవచ్చు కానినేరుగా మాత్రం కనిపించకుండా సజ్జల రామకృష్ణారెడ్డి జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇప్పటికే సజ్జల రామకృష్ణారెడ్డి కుమారుడు సజ్జల భార్గవ్ పై కేసులు నమోదయ్యాయి. సజ్జలపై కేసులు నమోదయినా ఆయన న్యాయస్థానాలను ఆశ్రయించి కొంత వెసులుబాటును తెప్పించుకున్నారు. తాను తన కుటుంబం అధికార పార్టీ నేతలకు టార్గెట్ కాకూడదన్న కారణంతోనే సజ్జల సైలెంట్ గా ఉంటున్నారనది వైసీపీ వర్గాల నుంచి వినిపిస్తున్న టాక్. జగన్ పై ఎన్ని ఆరోపణలు చేసినా, కాకినాడ పోర్టు వ్యవహారమైనా, ఇంకొకటైనా దానిని ఖండించేందుకు మాత్రం సజ్జల రామకృష్ణారెడ్డి ముందుకు రావడం లేదన్నదిపార్టీ నేతలే చెబుతున్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఒంటిచేత్తో పార్టీని, నేతలను ఒక ఆటాడించిన సజ్జల ఇప్పుడు మాత్రం నేతలు చెప్పినట్లు తలాడించాల్సి రావడం విధిలిఖితమే. అదే రాజకీయాలంటే. అందుకే అధికారంలో ఉన్నప్పుడు కానీ, లేనప్పుడు కానీఒకే విధంగా వ్యవహరిస్తే ఇప్పుడు ఈరకమైన సమస్యలు వచ్చేవి కావన్నది అందరూ చెప్పే వాస్తవం. మరి సజ్జల కావాలనిసైడ్ అయిపోయారా? సైడ్ చేశారా? అన్నది మాత్రం తెలియాల్సి ఉంది.

# 15 సీట్లు...30 మంది ఆశావహులు

**గుంటూరు, డిసెంబర్ 13, పెన్ పవర్:** టీడీపీలో ఎమ్మెల్సీ ఆశావహులు జోష్ ఊపందుకుంది. వైసీపీలో ఇమడలేమంటూ ఇప్పటికే నలుగురు ఎమ్మెల్సీలు రాజీనామా చేశారు. మరో 8మంది ఎమ్మెల్సీలు అసంతృప్తితో రగిలిపోతున్నారు. వీళ్లు ఏ క్షణమైనా వైసీపీకి గుడ్‌బై చెప్పొచ్చు. ఈ జంపింగ్‌లు ఇప్పుడు టీడీపీ తమ్ముళ్లకు వరాలుగా కనిపిస్తున్నాయి. ఖాళీ అవుతున్న ఎమ్మెల్సీ సీట్లలో సెటిల్ అవ్వాలని ఆశగా ఎదురుచూస్తున్నారు.మరోవైపు మార్చిలో ఐదుగురు ఎమ్మెల్సీల పదవీ కాలం ముగియనుంది. మొత్తంగా 15 ఎమ్మెల్సీ స్థానాల్లో ఖాళీలు ఏర్పడే అవకాశం కనిపిస్తోంది. జనసేన నుంచి పవన్ కళ్యాణ్ సోదరుడు నాగబాబును మంత్రివర్గంలోకి తీసుకోవాలని నిర్ణయించడంతో ఆ పార్టీ నుంచి నాగబాబు ఎమ్మెల్సీ బెర్తు ఖరారైపోయినట్టే.. ఇక తెలుగుదేశం నుంచి తమ అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి ఆశావహులు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. అధినేత చంద్రబాబు కొందరు ముఖ్యనేతల్ని విడివిడిగా పిలిచి మాట్లాడుతుండటంతో.. ఎవరికి మండలిలో బెర్త్ కన్‌ఫామ్ అవుతుందనేది సస్పెన్స్‌గా మారింది.వైసీపీలో ఉండలేమంటూ పార్టీకి, ఎమ్మెల్సీ పదవులకు కర్రి పద్మశ్రీ, పోతుల సునీత, బల్లి కళ్యాణ చక్రవర్తి, జయమంగళ వెంకటరమణ రాజీనామా చేశారు. వీరిలో ముగ్గురు రాజీనామాలు చేసి దాదాపు 3 నెలలవుతోంది. మండలి ఛైర్మన్ వీటిపై ఇంకా నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. తమ రాజీనామాలు ఆమోదించాలంటూ ఛైర్మన్‌ను వ్యక్తిగతంగా కోరడంతో పాటు గత మండలి సమావేశాల్లో సైతం నిరసన తెలిపారు. వచ్చే సమావేశాల్లోపు రాజీనామాలపై ఛైర్మన్ నిర్ణయం తీసుకోకుంటే మరికొందరు వైసీపీ అసంతృప్త ఎమ్మెల్సీలు కలిసి మండలి ఛైర్మన్‌పై అవిశ్వాసం పెట్టే అవకాశమున్నట్లు ప్రచారం జరుగుతోంది.ప్రస్తుతం శాసనమండలిలో కూటమికి మెజార్టీ లేదు. వైసీపీ అసంతృప్తుల రాజీనామాలు, మార్చిలో ఏర్పడే ఖాళీలతో వైసీపీ బలాన్ని గణనీయంగా తగ్గించడం పక్కాగా కనిపిస్తోంది. ఇప్పటికే పట్టభద్రుల ఎమ్మెల్సీ 2 స్థానాలకు ఎన్నికల ప్రక్రియ ప్రారంభం అవ్వడంతో టీడీపీ ఇద్దరు అభ్యర్థుల్ని ప్రకటించింది. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలకు పేరాబత్తుల రాజశేఖర్.. ఉమ్మడి కృష్ణ, గుంటూరు జిల్లాల అభ్యర్థిగా మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఓటర్ నమోదు ప్రక్రియను పూర్తి చేసే పనిలో బిజీగా ఉన్నారు.మిగిలిన ఖాళీల విషయానికొస్తే.. 2024 ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా అర్హత ఉన్నా.. పొత్తుల సద్దుబాట్లతో సీట్లు కోల్పోయిన వారికి ఈసారి ప్రయారిటీ ఇవ్వనున్నారు. నామినేటెడ్ పదవులు, టీటీడీ పాలక మండలిలో చోటు దక్కని వారి జాబితాను కూడా పరిశీలిస్తున్నారు. పిఠాపురం టీడీపీ నేత వర్మ, మాజీ మంత్రులు జవహర్, దేవినేని ఉమ, వంగవీటి రాధ, రెడ్డి సుబ్రహ్మణ్యం, గన్ని వీరాంజనేయులు, తిప్పేస్వామి, నల్లపాటి రాము, ప్రభాకర్ చౌదరి, కొమ్మాలపాటి శ్రీధర్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి.గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నారా లోకేశ్ వెంట ఉండి గట్టిగా పోరాడిన మంతెన సత్యనారాయణ రాజు, బీదా రవిచంద్ర యాదవ్, టీడీ జనార్థన్, బుద్ధా వెంకన్న, అంగర రామ్మోహన్ పేర్లు కూడా వినిపిస్తున్నాయి. మూడు రాజధానుల బిల్లు శాసనమండలిలో ఆమోదం పొందకుండా క్లిష్ట సమయంలో వీరు గట్టిగా నిలబడ్డారు. దీంతో వీరి పేర్లను ఎమ్మెల్సీల ఖాళీల భర్తీకి పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉంది.ఎమ్మెల్సీలుగా తమకు ఛాన్స్ ఇవ్వాలంటూ మరికొంతమంది ఆశావహులు ప్రయత్నాలు చేస్తున్నారు. మంగళగిరి నియోజకవర్గంలో కీలకంగా ఉన్న సీనియర్ నేత పోతినేని శ్రీనివాసరావు, పీతల సుజాత ఎమ్మెల్సీ రేసులోకి వచ్చారు. యువగళం పాదయాత్రలో క్రియాశీలకంగా పనిచేసిన మద్దిపట్ల సూర్యప్రకాశ్ సైతం ఈసారి అవకాశం దక్కుతుందనే ఆశతో ఉన్నారు. కలిశెట్టి అప్పలనాయుడు, కంచర్ల శ్రీకాంత్, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, మద్దిపట్ల సూర్యప్రకాశ్ పార్టీ కోసం కలిసి పని చేసిన జాబితాలో ఉన్నారు. వీళ్లే కాకుండా తమ అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి తిరుపతి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, చంగల్ రాయుడు, గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్, నాగుల్ మీరా, మోపిదేవి వెంకట రమణరావు, విష్ణువర్ధన్ రెడ్డి, మాంద్ర శివానందరెడ్డి, కలమట వెంకటరమణ ఇలా చెప్పుకుంటూ పోతే చాంతాడంతా లిస్ట్ ఉంది. ఐతే హైకమాండ్ షార్ట్ లిస్ట్‌లో ఎవరి పేర్లు ఫైనల్ అవుతాయన్నది ఆసక్తికరంగా మారింది..మెగా బ్రదర్ నాగబాబుకి మంత్రివర్గంలో స్థానం కల్పిస్తామంటూ ప్రకటించిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు వంగవీటి రాధాను పిలిపించి మాట్లాడడంతో ఆయనకు కూడా ఎమ్మెల్సీ బెర్త్ ఖరారు అయినట్లు గాసిప్ మొదలైంది. ఇదిలా ఉండగా.. మరికొందరు నేతలతోనూ అధినేత ఫేస్ టు ఫేస్ సమావేశాలు నిర్వహించనున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇన్నీ సమీకరణాలు మధ్య ఎవరెవరికి ఎమ్మెల్సీగా చాన్స్ వస్తుందో చూడాలి

# డిజిటల్ చానల్స్ జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు ఆగాలంటే డిజిటల్ జర్నలిస్టులు ఏకం కావాలి

**హైదరాబాద్ పెన్ పవర్:** డిజిటల్ చానల్స్ స్వసంత్ర గొంతు లపై దాడులు అక్రమ కేసులు పెరుగుతున్న సందర్భంగా ప్రభుత్వం నుండి అందవలసిన అక్రేడేషన్లు హెల్త్ కార్డులు ఇంటి స్థలాల లాంటి కనీస హక్కులను డిజిటల్ జర్నలిస్టులను దూరం పెడుతున్నారని ముఖ్య ఉద్దేశంతో హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సుందర్ భాను ల అధ్యక్షతన డిజిటల్ చానల్స్ జర్నలిస్ట్ మీట్ అనే కార్యక్రమం ఏర్పాటు చేసి రౌండ్ టేబుల్ కార్యక్రమాన్ని డిజిటల్ చానల్స్ సీఈవోలు జర్నలిస్టులు పాల్గొని మన సమస్యలపై హక్కుల కోసం గొంతు కలుపుదామని రౌండ్ టేబుల్ సమావేశంలో నిర్ణయించారు.

**డిజిటల్ జర్నలిస్టుల డిమాండ్లు**

డిస్టాల్ మీడియా జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని రక్షణ కల్పించాలని న్యూస్ అనాలసిస్ అందిస్తున్న డిజిటల్ చానల్స్ ఈ పేపర్స్ ను మీడియా గా గుర్తించాలని డిజిటల్ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు హెల్త్ కార్డులు ఇవ్వాలని డిజిటల్ మీడియా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వ డిపార్ట్మెంట్ల ప్రకటనలు డిజిటల్ మీడియాకు కూడా ఇవ్వాలని యూట్యూబ్ ఛానల్స్ అక్రిడేషన్ జీవోను సవరించాలని ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**డిజిటల్ చానల్స్ భవిష్యత్తు కార్యాచరణ పై చర్చ....**

డిజిటల్ జర్నలిస్టుల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని దాడులకు కేసులకు గురైన వారికి లీగల్ సర్వీలు అందించాలని దీనికోసం లీగల్ టీం ను ఏర్పాటు చేసుకోవాలని స్కిల్స్ టెక్నాలజీ వర్క్ షాపులు నిర్వహించుకోవాలని డిజిటల్ చానల్స్ కు వస్తున్న థర్డ్ పార్టీ క్లెయిమ్స్ మానిటైజేషన్ పై అవగాహన కల్పించాలని దానికోసం సహరించి కోవాలని చానల్స్ స్వతంత్రతను కాపాడుకోవాలని ఈ సమావేశంలో చర్చించుకోవడం జరిగింది అనంతరం డిజిటల్ చానల్స్ మరియు జర్నలిస్టుల నూతన కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలిండియా వెబ్ ఛానల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ .ఆన్లైన్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కే తిరుపతిరెడ్డి. వివిధ డిజిటల్ న్యూస్ ఛానల్ సీఈఓ లు జర్నలిస్టులు దాదాపు 50 డిజిటల్ చానల్స్ ప్రతినిధులు తదితరులు ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు.

# నారా దేవాన్ష్ చెస్‌లో ప్రపంచ రికార్డు



**హైదరాబాద్, డిసెంబర్ 23, పెన్ పవర్:** సీఎం చంద్రబాబు మనవడు, మంత్రి నారా లోకేశ్ తనయుడు దేవాన్ష్ చెస్‌లో ప్రపంచ రికార్డు నెలకొల్పారు. వేగంగా పావులు కదపడంలో అరుదైన రికార్డు సృష్టించారు. 'వేగవంతమైన చెక్‌మేట్ సాల్వర్ - 175 పజిల్స్' వరల్డ్ రికార్డు కైవసం చేసుకొని.. ప్రతిష్ఠాత్మకమైన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లండన్ నుంచి అధికారిక ధ్రువీకరణ పత్రాన్ని అందుకున్నారు. ఈ ఘనత పట్ల నారా కుటుంబం హర్షం వ్యక్తం చేసింది. వ్యూహాత్మకమైన ఆటతీరు, థ్రిల్లింగ్ ప్రదర్శనతో దేవాన్ష్ 'చెక్‌మేట్ మారథాన్' పేరుతో ప్రపంచ రికార్డును నెలకొల్పారు. ఈ రికార్డ్‌లో క్రమక్రమంగా సవాలు చేసే చెక్‌మేట్ పజిల్స్ క్రమాన్ని పరిష్కరించారు. ప్రసిద్ధ చెస్ సంకలనం నుంచి ఎంపిక చేసిన 5,334 సమస్యలు, కలయికల ద్వారా ఈ పోటీని రూపొందించారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం, కోచ్ మార్గదర్శకత్వంతో దేవాన్ష్ ఈ రికార్డును సాధించగలిగారు. ఇదిలా ఉండగా ఇటీవల దేవాన్ష్ మరో 2 ప్రపంచ రికార్డులను కూడా సాధించాడు. 7 డిస్క్ టవర్ ఆఫ్ హనోయిని కేవలం 1.43 నిమిషాల్లో పూర్తి చేశాడు. 9 చెస్ బోర్డ్‌లను కేవలం 5 నిమిషాల్లో అమర్చాడు, మొత్తం 32 ముక్కలను వేగవంతంగా సరైన స్థానాల్లో ఉంచాడు. దేవాన్ష్ ప్రపంచ రికార్డు ప్రయత్నాలను న్యాయనిర్ణేతలు, లండన్‌లోని వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. పట్టుదల, కృషి ద్వారా తమ కలలను సాధించవచ్చని దేవాన్ష్ నిరూపించాడు. ఇది భారతీయ పిల్లల అపారమైన ప్రతిభకు, వారిలో దాగి ఉన్న అత్యుత్తమ నైపుణ్యాలకు మచ్చుతునక. సరైన ఎక్స్‌పోజర్, మార్గదర్శకత్వంతో మన పిల్లలు ఉన్నతస్థానానికి చేరుతారనడానికి దేవాన్ష్ నిదర్శనమని పలువురు నిపుణులు కొనియాడారు. కుమారుడు ఈ ఘనత సాధించడం పట్ల మంత్రి లోకేశ్ సంతోషం వ్యక్తం చేశారు. దేవాన్ష్.. లేజర్ షార్ప్ ఫోకస్‌తో శిక్షణ పొందడం ప్రత్యక్షంగా చూశానని తెలిపారు. 'దేవాన్ష్ ఈ క్రీడను ఎంతో ఇష్టంగా స్వీకరించాడు. గ్లోబల్ అరేనాలో భారతీయ చెస్ క్రీడాకారుల అద్భుతమైన, చారిత్రాత్మక ప్రదర్శనల నుంచి ప్రేరణ పొందాడు. గత కొన్ని వారాలుగా ఈ ఈవెంట్ కోసం ప్రతి రోజూ 5 నుంచి 6 గంటలు శిక్షణ పొందాడు. దేవాన్ష్‌కు చెస్ పాఠాలు నేర్పిన రాయ్ చెస్ అకాడమీకి ధన్యవాదాలు' అని లోకేశ్ తెలిపారు. దేవాన్ష్‌పై కోచ్ కె.రాజశేఖర్ రెడ్డి ప్రశంసలు కురిపించారు. సృజనాత్మకంగా చెస్ నేర్చుకునే డైనమిక్ విద్యార్థి అని.. 175 సంక్లిష్టమైన పజిల్స్‌ను ఆసక్తిగా పరిష్కరించగలిగిన మానసిక చురుకుదనం అతని సొంతమన్నారు. దేవాన్ష్ చెస్ ప్రయాణంలో ఇదో మైలురాయి అని కొనియాడారు.

# ఉత్తరాఖండ్ లో విరిగిపడుతున్న కొండ చరియలు

**డెహ్రాడూన్, డిసెంబర్ 23, పెన్ పవర్:**ఉత్తరాఖండ్ ధార్చులలోని తవాఘాట్ సమీపంలోని హైవేపై ఉన్న పెద్ద కొండలో కొంత భాగం పగుళు వచ్చి రోడ్డుపై పడిపోయింది. కొండచరియలు విరిగిపడటంతో ఇరువైపులా వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. విరిగిపడుతున్న రాళ్ల భాగాలు, మట్టితో ఆ ప్రాంతమంతా భయంకర వాతావరణం నెలకొంది. ఈ రహదారి చైనా సరిహద్దును కలుపుతుంది. ఉవ్వెతున ఎగిసిపడుతున్నట్లుగా కొండలో ఒక వైపు భాగం నుంచి కొంత విరిగిపడడం మనం చూడొచ్చు. ఇలాంటి ఎత్తైన కొండలు ఉన్న ప్రాంతంలో తగిన జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి.లేదంటే ప్రాణాలకే ప్రమాదం ఏర్పడే అవకాశం ఉంటుంది. అయితే.. భారీ కొండచరియ విరిగిపడుతున్నప్పుడు కొందరు ఆ దృశ్యాలను తమ సెల్ ఫోన్లలో చిత్రీకరించారు. విషయం తెలుసుకున్న ఃఖీూ బృందం వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుంది. ధార్చుల గుంజి హైవే నుంచి ఃఖీూ బృందాలు చెత్తను తొలగించే పని నిమగ్నమై ఉన్నాయి.

# బుమ్రాకు భయపడేవాడిని కాదు.. ధీటుగా ఎదుర్కొంటా..: సామ్ కొంటాస్



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఎంత ప్రధాకరమైన బౌలరో అందరికి విదితమే. బుమ్రా సంధించే వేగాన్ని పక్కనపెడితే.. అతను యాక్షన్ ముందుగా బ్యాటర్లను భయపెడుతుంది. అలా ఉంటది బుమ్రా బంతిని సంధించే విధానం. బుమ్రాను ఎదుర్కోవడం కష్టమని.. బుమ్రా అత్యంత కఠిన బౌలర్ అని అగ్రశ్రేణి క్రికెటర్లు సైతం పొగడ్తలు కురిపిస్తున్న రోజులివి. ఇటువంటి కాలంలో ఓ 19 ఏళ్ళ కుర్ర బ్యాటర్ బుమ్రాపై పోటీకి సై అంటే సై అంటున్నాడు.

చివరి రెండు టెస్టులకు మెక్స్వీనే స్థానంలో జట్టులోకి వచ్చిన సామ్ కొంటాస్.. భారత పేసర్‌ను ఎదుర్కోవడానికి తన వద్ద ప్రత్యేక వ్యూహాలు ఉన్నట్లు వెల్లడించాడు. కానీ, అవేంటనేది బయటకు చెప్పనని మాట దాటేశాడు. బుమ్రాతో ఆసక్తికర సమరం కోసం తాను ఎదురుచూస్తున్నట్లు చెప్పుకొచ్చాడు.

"ప్రపంచంలోని అత్యంత విధ్వంసక ఫాస్ట్ బౌలర్ బుమ్రా అని నాకూ తెలుసు. కానీ, బుమ్రా కోసం నా దగ్గర ఒక ప్రణాళిక ఉంది. అదేంటి అనేది నేను బయట పెట్టను. బౌలర్లపై ఒత్తిడి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నాను.." అని కొంటాస్ టెస్ట్ అరంగేట్రానికి ముందు విలేకరులతో అన్నారు .

**ఎవరీ సామ్ కొంటాస్..?**

బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భాగంగా జరగనున్న తుది రెండు టెస్టులకు ఆస్ట్రేలియా ప్రకటించిన జట్టులో ఈ 19 ఏళ్ల యువ బ్యాటర్ చోటు దక్కించుకున్నాడు. తద్వారా సుమారు 70 ఏళ్ల తర్వాత టెస్టు క్రికెట్‌లో చోటు దక్కించుకున్న ఆస్ట్రేలియా ప్లేయర్‌గా కొంటాస్ రికార్డు సొంతం చేసుకున్నాడు. మెల్‌బోర్న్, సిడ్నీల్లో జరిగే టెస్టుల్లో అతను బరిలోకి అవకాశాలు ఉన్నాయి.

న్యూ సౌత్ వేల్స్ తరపున ఆడుతున్న కొంటాస్.. షెఫీల్డ్ షీల్డ్ సిరీస్ లో వరుస సెంచరీలు చేసి సెలెక్టర్ల దృష్టిని ఆకర్షించాడు. అనంతరం బోర్డర్-గవాస్కర్ ట్రోఫీకి ముందు ఇండియా-ఏతో జరిగిన మ్యాచ్ లో 73 పరుగులు చేసి ఔరా చేశాడు. ఆపై కాన్‌బెర్రాలో భారత్‌తో జరిగిన ప్రైమ్ మినిస్టర్స్ %శ×% పింక్-బాల్ మ్యాచ్‌లో సెంచరీ (107) చేసి టెస్ట్ జట్టులో చోటు దక్కించుకున్నాడు.

# ఛాంపియన్స్ ట్రోఫీ.. ఫిబ్రవరి 23న ఇండియా - పాకిస్థాన్ మ్యాచ్!

**హైదరాబాద్ పెన్ పవర్:** ఆదివారం (డిసెంబర్ 22) యూఏఈ క్రికెట్ బోర్డు అధికారి షేక్ నహ్యాన్ అల్ ముబారక్‌తో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) చీఫ్ మోహిసిన్ నఖ్వీ చర్చలు జరిపారు. దాంతో, భారత్ మ్యాచ్‌లు దుబాయ్ వేదికగా జరగనున్నాయనేది స్పష్టమైంది. ఒకవేళ టీమిండియా నాకౌట్ దశకు అర్హత సాధిస్తే.. యూఏఈలోనే సెమీఫైనల్, ఫైనల్ మ్యాచ్‌లు జరగనున్నాయి.

ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్, పాకిస్థాన్ మ్యాచ్ ఫిబ్రవరి 23న జరగనున్నట్లు క్రిక్ఇన్ఫో నివేదించింది. భారత్, పాకిస్థాన్‌తో పాటు బంగ్లాదేశ్, న్యూజిలాండ్ జట్లు ఒకే గ్రూప్‌లో ఉన్నట్లు పేర్కొంది. ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్‌తో, మార్చి 2న న్యూజిలాండ్‌తో టీమిండియా తలపడనుంది. ఈ మ్యాచ్‌లన్నీ దుబాయ్ వేదికగానే జరిగే అవకాశం ఉంది.

ఈ టోర్నీలో దాయాది జట్టు ఫిబ్రవరి 19న న్యూజిలాండ్ తో కరాచీ గడ్డపై తలపడనుంది. ఇదే టోర్నీ ప్రారంభ మ్యాచ్. మార్చి 4, మార్చి 5 తేదీల్లో సెమీఫైనల్స్ ఉంటాయి. మార్చి 9న ఫైనల్ జరగనుంది. త్వరలోనే ఐసీసీ అధికారికంగా టోర్నీ పూర్తి షెడ్యూల్ ప్రకటించనుంది.



**8 జట్లు.. 2 గ్రూప్‌లు**

మొత్తం 8 జట్లు ఛాంపియన్స్ ట్రోఫీలో తలపడనుండగా.. వీటిని రెండు గ్రూప్‌లు విడగొట్టారు. గ్రూప్ ఏలో భారత్, పాకిస్థాన్ న్యూజిలాండ్, బంగ్లాదేశ్.. గ్రూప్‌బీలో అఫ్గానిస్థాన్, దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ ఉన్నట్లు సమాచారం.

**ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ మ్యాచ్‌లు(అంచనా)**

ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్‌తో
మార్చి 2న న్యూజిలాండ్‌తో
ఫిబ్రవరి 23న పాకిస్థాన్‌తో

# సొంతగడ్డపై సఫారీల తడబాటు.. పాకిస్థాన్ సరికొత్త చరిత్ర



**హైదరాబాద్ పెన్ పవర్:** రెండో వన్డే మాదిరిగానే.. ఆఖరి గేమ్‌కు వరుణుడు అడ్డుపడ్డాడు. దాంతో, మ్యాచ్ ను 47 ఓవర్లకు కుదించారు. టాస్ ఓడి బ్యాటింగ్ కు దిగిన పాక్ ఆదిలోనే అబ్దుల్లా షఫీక్(0) వికెట్ కోల్పోయింది. ఆ సమయంలో మరో ఓపెనర్ సైమ్ అయూబ్(94 బంతుల్లో 101) అద్భుతమైన నాక్ ఆడాడు. రెండో వికెట్ కు బాబర్ అజామ్‌తో కలిసి 115 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఆ తర్వాత బాబర్ వెనుదిరిగినా.. కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్‌తో కలిసి 93 పరుగులు జోడించి జట్టుకు భారీ స్కోర్ అందించాడు. దాంతో, పాక్ నిర్ణీత 47 ఓవర్లలో 308 పరుగులు చేసింది.

**సఫారీలు మళ్లీ అదే తప్పు..**

లక్ష్య ఛేదనలో దక్షిణాఫ్రికా బ్యాటర్లు స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేకపోయారు. పదే పదే ఒకటే తప్పును పునరావృతం చేశారు. నిలకడలేమి ప్రధాన సమస్య అయితే.. స్పిన్నర్లను ఎదుర్కోవడానికి స్వ్కేర్ లెగ్ మీదుగా షాట్లు ఆడటం వారి కొంపముంచింది. వికెట్ కీపర్ బ్యాటర్ హెన్రిచ్ క్లాసెన్(81) ధనాధన్ బ్యాటింగ్‌తో కాసేపు అలరించినప్పటికీ.. కీలక సమయంలో ఔటవ్వడం జట్టును ఓటమి పాలు చేసింది. రాసీ వాన్ డెర్ డసెన్ (35), టోనీ డి జోర్జి(26) ఫర్వాలేదనిపించారు. ఈ విజయంతో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌ను పాకిస్థాన్ 3-0తో వైట్‌వాష్ చేసింది. అంతకుముందు 21 ఏళ్ల తర్వాత తొలిసారి ఆస్ట్రేలియా గడ్డపై వన్డే సిరీస్‌ను గెలుచుకుంది.

సురభి జ్యోతి ఈ డ్రెస్‌లో బోల్డ్ ఫ్యాషన్ స్టేట్‌మెంట్ ఇచ్చింది



# ఆ రెండు చిత్రాల్లో రష్మిక కూల్ గా!



నేషనల్ క్రష్ రష్మిక మందన్నా %-%పుష్ప%-% రిలీజ్ నుంచి బోల్డ్ బ్యూటీ గా ఫేమస్ అయిపోయింది. అటుపై రిలీజ్ అయిన %-%యానిమల్%-% లో గీతాంజలి పాత్రలో అంతకు మంచి బోల్డ్ యాంగిల్ ని హైలైట్ చేసింది. అనంతరం మళ్లీ %-%పుష్ప-2%-% కోసం రెట్టించి పనిచేసింది. ఇలా మూడేళ్లగా రష్మిక బోల్డ్ పాత్రలకే పరిమితమైంది. రొమాంటిక్ సన్నివేశాలు.. ఇంటిమేట్ సీన్స్ కోసం బాండ్ అయింది. మళ్లీ %-%సికిందర్%-% లో సల్మాన్ ఖాన్ తోనూ అలాంటి సన్నివేశాల్లో కనిపించనుందనే ప్రచారం జరుగుతోంది. అయితే ఈ సినిమా వచ్చే ఏడాది ఈద్ వరకూ రిలీజ్ కాదు. ఈ మధ్యలో రెండు సాఫ్ట్ రోల్స్ కనిపిస్తున్నాయి. ధనుష్ హీరోగా నటిస్తోన్న %-%కుబేర%-%లో నటిస్తోంది. అలాగే %-%గర్ల్ ఫ్రెండ్%-% అనే లేడీ ఓరియేంటెడ్ చిత్రం చేస్తోంది. ఈ రెండు సినిమాల్లో రష్మిక బోల్డ్ గా కనిపించే అవకాశం లేదు. కుబేర కు శేఖర్ కమ్ములా దర్శకత్వం వహిస్తున్నారు. ఆయన సినిమాల్లో హీరోయిన్లు గ్లామర్ గా కనిపించే అవకాశం ఏమాత్రం ఉండదు. %-%కుబేర%-% గ్యాంగ్ స్టర్ స్టోరీ అయినప్పటికీ హీరోయిన్ పాత్ర విషయంలో కమ్ములా అలాంటి ఛాన్స్ తీసుకోరు. హీరోయిన్ పాత్రని నటనతో హైలైట్ చేస్తారు తప్ప! అందాలు ఎరగా వేసి ఎన్ క్యాష్ చేసుకోవాలనుకోరు. ఇక %-%గర్ల ఫ్రెండ్%-% అన్నది డిఫరెంట్ మూవీ. రష్మిక పాత్రనే సినిమాలో హైలైట్ అవుతుంది. అందులో ఆమెనే హీరో-హీరోయిన్. కాబట్టి ఆ పాత్రని ఎంతో హుందాగా చూపించడానికే అవకాశం ఉంటుంది. రాహుల్ రవీంద్రన్ డైరెక్ట్ చేస్తోన్న చిత్రం. ఇప్పటి వరకూ ఆయన చిత్రాల్లో హీరోయిన్లు అంతా క్లీన్ గానే చూపించారు. ఈ నేపథ్యంలో రష్మికని తన పాత్రతో హైలైట్ చేస్తాడు తప్ప! రష్మికలో రొమాంటిక్ యాంగిల్ ని టచ్ చేసే అవకాశాలు చాలా తక్కువే. ఈ రెండు చిత్రాలు వచ్చే ఏడాది రిలీజ్ కానున్నాయి. %-%సికిందర్%-% తో పాటు రష్మిక బాలీవుడ్ లో %-%తమ్మా%-%లో కూడా నటిస్తోంది. ఈ సినిమా కూడా ఆన్ సెట్స్ లో ఉంది. ఈ రెండు కూడా 2025లోనే ప్రేక్షకుల ముందుకు రానున్నాయి.

## శ్రుతి హాసన్.. ఆ మూవీ నుంచి తప్పుకుందా?

ప్రగ్యా జైస్వాల్ ఈ డ్రెస్‌తో తన స్టైల్‌ని చూపించింది



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com